RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 04.07.2024 | సంపుటి : 10 సంచిక : 355 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

వందే భారత్‌లో

వర్షపు నీరు లీకేజీ

దిల్లీ(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సెమీహైస్పీడ్ వందే భారత్‌లోని సౌకర్యాలపై తరచూ ఫిర్యాదు వస్తున్నాయి. టిక్కెట్ ధర ఎక్కువైనా ప్రయాణంలో సౌకర్యాల దృష్ట్యా చాలామంది ఈ ప్రీమియం రైలునే ఎంచుకుంటున్నా.. కొన్ని సందర్భాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షం కారణంగా

మిగతా 2లో..

ఉద్యోగుల సాధారణ బదిలీలకు

సర్కారు గ్రీన్‌సిగ్నల్

నిషేధాన్ని ఎత్తేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్(జనంసాక్షి): ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థికశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 5 నుంచి 20 వరకు బదిలీల షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి ఒకే చోట నాలుగేళ్లుగా పని చేస్తోన్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయన్నట్టు వెల్లడించింది. రెండేళ్లు కూడా పూర్తి కాని ఉద్యోగులను బదిలీ చేయరాదని జీవోలో పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న ప్రభుత్వం.. వితంతువులు, స్పౌజ్, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యమివ్వనున్నారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. జులై 5 నుంచి 8 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. 9 నుంచి 12వ తేదీ వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరిస్తారు. జులై 13 నుంచి 18 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి.. 19, 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు పేర్కొన్నారు.

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకం

మరికొంత ఆలస్యం

- ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నిర్ణయం
- వారం రోజుల్లో మరోసారి చర్చించే అవకాశం
- ఈ విషయమై పార్టీ అధిష్టానంతో సీఎం రేవంత్ మంతనాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడి నియామకంతో పాటు మంత్రి వర్గ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరక పోవడంతో పిసిసి చీఫ్ ఎంపిక పక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం

పీసీసీ అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పీసీసీ పదవి కోసం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కార్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడి నియామకం తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి అయితే ఏకాభిప్రాయం తరవాతనే చర్చించాలన్న ఆలోచనతో వాయిదా వేసినట్లు సమాచారం.

నేడు దేశవ్యాప్తంగా

విద్యాసంస్థల బంద్

నీట్ ,నెట్ పరీక్షల లీకేజీపై నిరసన

న్యూఢిల్లీ(జనంసాక్షి): నీట్, నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ నేడు దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల

మిగతా 2లో..

అమెరికాలో

హరికేన్ బీభత్సం

తీవ్రమైన గాలులతో చాలా ప్రాంతాల్లో తీవ్ర నష్టం, ప్రాణనష్టం

2లో

సొంతగూటికి కేకే..

కండువా కప్పి ఆహ్వానించిన ఖర్గే

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి ఇదివరకే గుడ్‌బై చెప్పిన రాజ్యసభ ఎంపీ కే కేశవరావు బుధవారం హస్తం పార్టీలో చేరారు. ఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మల్లికార్జున ఖర్గే

మిగతా 2లో..

బాబా అనుచరుల వల్లే హథ్రస్ ఘటన

ప్రాథమిక దర్యాప్తులో ధృవీకరించిన పోలీసులు .. 121కి చేరుకున్న మృతుల సంఖ్య

హాథ్రస్(జనంసాక్షి): ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ తొక్కిసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోవడం యావత్ దేశాన్ని తీవ్ర గ్రాంతికి గురిచేసింది. ఈ ఘటన జరిగిన ఒక రోజు అనంతరం భోలే బాబా స్పందించాడు.తాను ఆ వేదిక నుంచి వెళ్లిపోయిన చాలా సమయం తర్వాతే ఆ తొక్కిసలాట చోటుచేసుకుందన్నాడు. అంతేకాకుండా ఈ దుర్ఘటన వెనక అసాంఘిక శక్తులు ఉన్నాయని ఆరోపిస్తూ ఓ ప్రకటన విడుదల చేశాడు."ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన

మిగతా 10లో..

మణిపూర్ అల్లర్ల బాధ్యులపై

కఠిన చర్యలు

నల్లధనం,అవినీతి,నేరాలపై ఉక్కుపాదం మోపుతాం ● కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛ

అవినీతిపరులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు ● మరింత కఠినంగా వ్యవహరిస్తాం

రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని మోడీ ● సభలో విపక్షాల నినాదాలు.. వాకౌట్

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు. తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ మద్యం కుంభకోణాన్ని ప్రస్తావించిన మోదీ.. ఆమ్ ఆద్మీ పార్టీతో సహా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'ఆప్ అవినీతికి

మిగతా 2లో..

కొత్త చట్టాల కింద

కౌషిక్ రెడ్డిపై కేసు

కలెక్టర్ విధులకు ఆటంకం కలిగించినందుకు నమోదు

కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ ఒకటో ఠాణాలో కేసు నమోదైంది. మంగళవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుతో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టం

మిగతా 2లో..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై కేసు

ఇరువురి మీద కేసులపై మండిపడ్డ కేటీఆర్

ప్రభుత్వ ఒత్తిడివల్లే నని ఆగ్రహం

వార్త10లో

విలీన మండలాల పాపం

బీజేపీ, బీఆర్ఎస్‌లదే

ఆ పార్టీలే వాటిని కుట్రపూరితంగా ఏపీలో కలిపాయి

విభజన చట్టంలో ఈ అంశమే లేదు ● ఈ మండలాల కోసం బీఆర్ఎస్ ఏనాడు పోరాడలేదు

ఈ విషయమై హరీశ్‌రావు దీక్ష చేయాలి ● రైతురుణమాఫీపై ప్రశ్నించే అధికారం బీఆర్ఎస్‌కు లేదు

అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలన్నారు. హరీశ్ రావు టైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడ లేదని అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను

మిగతా 2లో..

మిషన్ భగీరథపై సమగ్ర నివేదిక ఇవ్వండి

2లో

పథకంపై సచివాలయంలో అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష

బీహార్‌లో వరుసగా కూలుతున్న వంతెనలు

తాజాగా శివన్‌జిల్లాలో గండకీ నదిపై కూలిన మరో వంతెన

15 రోజుల్లో ఏడో ఘటన

పాట్నా (జనంసాక్షి): బీహార్‌లో వంతెనలు కూలిపోతున్న ఘటనలు కొనసాగుతున్నాయి. తాజాగా బుధవారం ఉదయం శివన్ జిల్లాలో గండకీ నదిపై ఒక వంతెనలో కొంత భాగం కూలిపోయింది. రాష్ట్రంలో గడచిన 15

మిగతా 2లో..

మానేరునదిపై

ఒక్కసారిగా కిందపడ్డ వంతెన పిల్లర్ల గడ్డర్లు

2లో

ఎంపీ ఎన్నికల్లో ఓడిపోవడం మంచిదయ్యింది

మా జిష్టిపోయింది

- భారాసను తిరిగి గెలిపించాలని కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు
- జిల్లాల నేతల సమావేశంలో కేసీఆర్

గజ్వేల్(జనంసాక్షి): భారాస విజయ ప్రస్థానంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే

మిగతా 2లో..

కేజ్రీవాల్, కవిత, సిసోడియాలకు జ్యూడిషియల్ కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ,జూలై3(జనంసాక్షి): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో జులై 25వ తేదీ వరకు కవిత, మనీష్ సిసోడియా కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది. ఈడీ కేసులో బుధవారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యూడిషిల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిత, మనీష్ సిసోడియాను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. తదుపరి విచారణ జూలై 25వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జ్యుడీషియల్ కస్టడీలో

మిగతా 2లో..

చేనేత రంగంలో మరణమృదంగం

సిరిసిల్ల నేత కార్మికుడిది ప్రభుత్వ హత్యే: కేటీఆర్

హైదరాబాద్,జూలై3(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్థాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగంలో మరణ మృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కారు పరిపాలనా వైఫల్యం వల్లనే సిరిసిల్లలో మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఉరి వేసుకుని పల్లె యాదగిరి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. ఆత్మహత్య

మిగతా 2లో..

మళ్లీ సీఎంగా హేమంత్ సోరెన్

జార్ఖండ్‌లో మారిన సమీకరణాలు ● చంపై సోరేన్ రాజీనామా

రాంచి(జనంసాక్షి): జార్ఖండ్ సీఎం చంపై సోరేన్ రాజీనామా చేశారు. బుధవారం రాజీనామా లేఖను గవర్నర్ కు సమర్పించారు. జార్ఖండ్ ముక్తి మోర్చా ప్రెసిడెంట్ హేమంత్ సోరేన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడంతో చంపై సోరేన్ రాజీనామా చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు జార్ఖండ్ సీఎం చంపై సోరెన్ రాజీనామా సమర్పించారు. బుధవారంమధ్యాహ్నం రాంచీలోని మాజీ సీఎం హేమంత్ సోరేన్ నివాసంలో ఇండియా బ్లాక్

మిగతా 2లో..

ప్రజారవాణా మెరుగుపరిచేందుకు

నూతన మార్గాలు

132 సీట్లతో కూడిన బస్సులు ప్రవేశపెట్టనున్నాం

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

వార్త2లో

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
04.07.2024

చేనేత రంగంలో మరణమృదంగం

చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకునేం దుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని, మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందని కొద్ది రోజుల క్రితం కేటీఆర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో అందిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి. కేవలం గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దు. గతంలో నేతన్నలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్ 24వ తేదీన సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

మళ్లీ సీఎంగా హేమంత్ సోరెన్

ఎమ్మెల్యేల అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జార్ఖండ్ సీఎం గా తిరిగి బాధ్యతలు చేపట్టేందుకు హేమంత్ సోరేన్ ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జార్ఖండ్ సీఎం పదవికి చంపై సోరేన్ రాజీనామా చేశారు. హేమంత్ సోరేన్ జార్ఖండ్ సీఎం గా మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో జార్ఖండ్ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. హేమంత్ సోరెన్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈడీ కేసులో ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న చంపై సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో ఇవాళ జార్ఖండ్ ముక్తి మోర్చా వర్గాలు మాట్లాడుతూ చంపై సోరెన్ స్థానంలో హేమంత్ సోరెన్ మళ్లీ సీఎంగా బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపాయి. సీఎం చంపై సోరెన్ నివాసంలో జరిగిన సమావేశంలో జేఎంఎం శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకోవాలని కూటమి నేతలు, ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు పేర్కొన్నాయి.

అమెరికాలో హరికేన్ భీభత్సం

బార్బిడోసియా(జనంసాక్షి): అమెరికాలో బెరిల్ హరికేన్ మంగళవారం భీభత్సం సృష్టిసంచింది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తీవ్రమైన గాలులతో వీయడంతో చాలా ప్రాంతాల్లో తీవ్ర నష్టం, ప్రాణ నష్టం జరిగింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఇంతటి భారీ బెరిల్ హరికేన్ ఇదేనని అక్కడి అధికారులు వెల్లడించారు. బార్బిడోసియాతో పాటు సైయింట్ లూసియా, గ్రెనడా వంటి ప్రాంతాలపై ఎక్కువగా బెరిల్ హరికేన్ పంజా విసరడంతో పూర్తిగా ఇళ్లు ధ్వసం అయ్యాయి. కరేబియన్ ద్వీపకల్పంలో ఒక్కటైన ఐలాండ్ అనే ప్రాంతంలో దాదాపు 3000 వేల గృహాలు ఉన్నాయి. బెరిల్ హరికేన్ భీభత్సం సృష్టించడంతో సుమారు ఆ ప్రాంతం అంతా కనుమరుగైందనే చెప్పాలి. తుఫాను ప్రభావంతో ఈ దీవిలో కనీసం 6మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ వృక్షాలు నేలకూరాయి.బార్బిడోస్ లోని బ్రిడ్జిటౌన్ లు అక్కడ ప్రాంతాలు జలమయమయ్యాయి. సెయింట్ విన్సెంట్ లోని భీకరమైన గాలులతో ఇళ్ల పైకప్పులు ఎగిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ ద్వీపాలలోని రెస్క్యూ సిబ్బంది గ్రెనడాలోని కారియాకౌ ద్వీపంలో సహాయక చర్యలు చేపడుతున్నారు. తుఫాను ప్రభావంతో జమైకాలోని కింగ్‌స్టన్‌కు తూర్పు-ఆగ్నేయంగా 480 కి.మీ. గంటకు 240 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, గంటకు 35 కి.మీ వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తుఫానులో చిక్కుకున్న అనేక ప్రాంతాలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.తుఫాను ప్రభావంతో తీవ్రమైన నష్టం జరిగింది. ఇది మళ్లీ పునర్‌నిర్మాణానికి ఎక్కువ డాలర్లు ఖర్చు అయ్యే అవకాసం ఉందని పూర్తిగా మళ్లీ యథావిదిస్థానానికి తీసుకురావాలంటే ఏడాది కాలం పడుతుందని అక్కడి ప్రభుత్వం అంచనా వేసింది. ఇదిలా ఉంటే.. అక్కడ భీకర బార్బడోస్ తుఫానులో చిక్కుకుపోయిన టీమ్ ఇండియాను తీసుకువచ్చేందుకు బీసీసీఐ స్పెషల్ ఫ్లయిట్ ను పంపించింది.

ప్రజారవాణా మెరుగుపరిచేందుకు నూతన మార్గాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశ వ్యాప్తంగా కాలుష్యం ప్రధాన సమస్యగా మారిందని ఈ నేపథ్యంలోనే వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచేందుకు నూతన మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.132 సీట్లతో కూడిన బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. అందుకోసం నాగ్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్ట్ కొనసాగుతుందని తెలిపారు. కాలుష్యం ముప్పును ఎదుర్కునేందుకు దిగుమతి ప్రత్యామ్నాయం, కాలుష్య రహిత ఇంధనం, స్వదేశీ పరిజా?నం, తక్కువ ఖర్చు వంటి పరిష్కార మార్గాలు అవసరం అని అన్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వందల సంఖ్యలో ఇథనాల్ పంప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అంతే కాకుండా రూ. 120 లీటర్ పెట్రోల్‌కు ఖర్చు పెట్టే బదులు రూ. 60తో ఇథనాల్ వాడవచ్చన్నారు. డీజిల్ బస్సు కిలోమీటర్ ప్రయాణానికి రూ. 115 ఖర్చు అవుతందని తెలిపారు. అదే ఎలక్ట్రిక్ బస్సు అయితే రూ. 50 నుంచి 60 ఖర్చు అవుతుందన్నారు. దీంతో టికెట్ ధర 15 నుంచి 20 శాతం తగ్గుతుందని తెలిపారు.చెక్ రిపబ్లిక్ వెళ్లినప్పుడు అక్కడ 3 బస్సులను కలిపి ఒకే ట్రాలీ బస్సు లాగా తయారు చేయడం చూశానని తెలిపారు. తర్వాత టాటా సహకారంతో నాగ్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్టు ప్రారంభించినట్లు చెప్పారు. 132 మంది కూర్చునేలా బస్సును రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. 40 కిలో మీటర్ల దూరం వెళ్లాక బస్సుకు ఛార్జింగ్ చేసుకోవాలని అన్నారు. 40 సెకన్ల పాటు చార్జింగ్ పెడితే మరో 40 కిలో మీటర్లు వెళ్లవచ్చన్నారు. దీంతో కిలో మీటర్‌కు రూ. 35 నుంచి రూ. 40 మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. బస్సులో విమానంలో లాగానే సీటింగ్, ఏసీ, సీటు ముందు ల్యాప్ టాప్ పెట్టుకునే సదుపాయం ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. అంతే కాకుండా ఎయిర్ హోస్టెస్ లాగా పండ్లు, ప్యాక్ చేసిన ఆహారం, శీతల పానీయాలు అందించేందుకు బస్ హోస్టెస్ ఉంటారని తెలిపారు. డీజిల్ బస్సుతో పోలిస్తే ఈ బస్సు నిర్వహణకు ఖర్చు 30 శాతం తగ్గుతుందన్నారు. ఒక వేళ సోలార్ పవర్ వినియోగిస్తే ఈ ఖర్చు మరింత తగ్గుతుందని తెలిపారు. దేశంలో కాలుష్య రహిత రవాణా మెరుగు పరిచేందుకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడించారు.

ఎంపీ ఎన్నికల్లో ఓడిపోవడం మంచిదయ్యింది

రోజులు త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాథలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్భందనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు.

వీలీన మండలాల పాపం బీజేపీ, బీఆర్ఎస్‌లదే..

ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిన ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు.భూ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రైతు భరోసా మొత్తంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రజలు కట్టిన పన్నులు ఎక్కడా వృథాగా పోకూడదనే ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, మీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని భట్టి తెలిపారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలాసార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు.

సొంతగూటికి కేకే

కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కేశవరావుని ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ , పార్టీ సీనియర్ కేసీ వేణుగోపాల్, మధు యాష్కీ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ఫోన్ చేశారని, పార్టీలోకి రావాలని కోరారని కే.కేశవ రావు తెలిపారు. ప్రియాంక గాంధీ కోరడంతో పార్టీలోకి వచ్చేందుకు సరేనని చెప్పినట్టు కేకే పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరాలని ఈ ఏడాది మార్చి నెలలోనే నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కూడా అయ్యారు. ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి పార్టీని వీడుతున్నట్టు కేకే చెప్పారు.. ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. 'మా కుటుంబానికి పార్టీ ఏం తక్కువ చేసింది' అని కేసీఆర్ అడిగినట్టు కథనాలు వెలువడ్డాయి. కేసీఆర్‌తో భేటీ అనంతరం బీఆర్ఎస్‌ను వీడుతున్నట్టు కే కేశవ రావు ప్రకటించిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటాను. కాంగ్రెస్ తనకు సొంత ఇలు ్లలాంటిదని, తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారు. నేను కూడా నా సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరుతున్నాను.బీఆర్ఎస్‌లో నేను పని చేసింది కేవలం పదేళ్లే' అని అప్పట్లో కేకే అన్నారు. కాగా కేకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే ఆయన కుమార్తె విజ యలక్ష్మి కూడా హస్తం పార్టీలో చేరారు. ఆయన కేకే కొడుకు మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని చెప్పారు.

మిషన్ భగీరథపై సమగ్ర నివేదిక ఇవ్వండి

పథకంపై సచివాలయంలో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): మిషన్ భగీరథ పథకం కింద 42 వేల కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని 1150 ఆవాసాలకు 50 శాతం నీళ్ళు సరఫరా చేస్తున్నామని ప్రస్తుతం చెబుతున్నారు.. ఇదే పథకం కింద రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన మాట్లాడుతూ.. నీటి ఎద్దడి లేదని సర్పంచుల సంతకాలతో గతంలో అసెంబ్లీలో ప్రకటించారు. కేంద్రానికి నివేదిక పంపారని, అంటే ఆనాటి ప్రకటన బోగస్ అని భావించాలా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ప్రశ్నించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 23,824 ఆవాసాలు ఉండగా 1156 ఆవాసాల్లో 50 శాతం మాత్రమే నీళ్లు ఇవ్వగలుగుతున్నాం అంటున్నారు, ఆలేరు, భువనగిరి, నల్గొండ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందడం లేదు నిధులు కావాలని మీ శాఖ నుంచే ఫైల్ రావడం ఏంటని డిప్యూటీ సీఎం మిషన్ భగీరథ అధికారులను ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకం కింద తాగునీటి సరఫరా పై ప్రస్తుతం జరుగుతున్న సర్వే, అది ఎప్పుడు పూర్తవుతుంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తికాగానే రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు ఆ నివేదికలు అందజేసి%ొ% తాగునీరు అందుతుందన్న విషయాన్ని వారి ద్వారా నిర్ధారణ చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. 42 వేల కోట్లు ఖర్చు చేసిన ఇంకా తాగునీటి ఎద్దడి ఉందని కొత్తగూడెం, ఆలేరు అంటే నియోజకవర్గాల్లో అదనపు నిధులు కోరుతున్నారు.. ఇదేంటని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మున్సిపాలిటీలకు హైదరాబాద్ మెట్రో నుంచి తాగునీటిని సరఫరా చేస్తుండగా ఆయా మున్సిపాలిటీలు మిషన్ భగీరథ కింద మంచి రెడ్డి సరఫరా చేస్తున్నట్టు రికార్డుల్లో ఎందుకు చూపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. తాగునీటి సరఫరా కి ప్రధాన సోర్స్ ను వందల కిలోమీటర్ల నుంచి కాకుండా ప్రతి సమీపంలో నుంచి తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి తీసుకోవడం మూలంగా తరచూ పైప్ లైన్ లు పగిలిపోవడం వంటివి ఉత్పన్నమై తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మిషన్ భగీరథ పథకం కింద పనిచేస్తున్న సిబ్బంది జీవితాలు నెలల తరబడి ఎందుకు పెండింగ్లో ఉంటున్నాయి అని

ప్రశ్నించారు. ఒక్కో ప్రాంతంలో ఒకరకంగా కార్మికుల వేతనాలు ఉంటున్నాయి, 8000 నుంచి 13 వేల వరకు అందుతున్నట్టు నాకు సమాచారం ఉంది. ప్రభుత్వం అందిస్తున్న వేతనాల నిధుల్లో ఎక్కువ మొత్తం ఏజెన్సీలు కట్ చేసుకుని మిషన్ భగీరథ కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తున్నారు దీనిపై సమీక్ష చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వేతనాలు కార్మికులకు ప్రయోజనం చేకూర్చాల తప్ప మధ్య భక్తులకు కాదని అన్నారు. రాష్ట్రంలో మొత్తం ఉన్న ఏజెన్సీలు ఎన్ని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు, ఏజెన్సీలు కార్మికులకు ఇస్తున్న వేతనాల వివరాల తో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకంగా వేతనాలు ఉండేలా ఫిక్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం కోసం చేసిన వేల కోట్ల అప్పు చెల్లిస్తున్న పథకం ప్రయోజనం పూర్తిస్థాయిలో నెరవేరడం లేదని అన్నారు.

వందే భారత్‌లో వర్షపు నీరు లీకేజీ

వందేభారత్ పైకప్పు నుంచి లోనికి నీరు చేరింది. ఢిల్లీ నుంచి వారణాసికి బయలుదేరిన రైలులో ఈ ఘటన చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల వారణాసికి బయలుదేరిన వందేభారత్‌లో వర్షం కారణంగా పైకప్పు నుంచి నీరు లోనికి చేరింది. సీట్లన్నీ తడిచిపోవడంతో ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఏకధాటిగా నీరు పైనుంచి రావడంతో ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ప్రయాణికుడు రైల్వే సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశాడు.ఈ పోస్టు కాస్త వైరల్‌గా మారడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. "వందేభారత్‌లో ఇప్పటివరకు క్యాటరింగ్ సమస్యే ఉండేది. ఇక నుంచి మరో కొత్త సమస్యను ఎదుర్కొవాలి" అని ఒకరు.. "ఇకపై ప్రయాణికులు తడుస్తూ ప్రయాణించవచ్చు. ధర ఎక్కువ సేవలు తక్కువ" అని కామెంట్లు గుప్పించారు.తాజా ఘటనపై ఉత్తర రైల్వే స్పందించింది. నీరు లోనికి రావడానికి గల కారణాన్ని వివరించింది.

కొంత చట్టాల కింద కౌషిక్ రెడ్డిపై కేసు

కింద కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత సెక్షన్ 122, 126(2) కింద పోలీసులు కేసు ఫైల్ చేశారు. జడ్పీ సమావేశం నుంచి తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా వెళ్తున్నారంటూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం అడ్డుకున్నారు. ఆమె వెళ్లే మార్గంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఇతర అధికారులు హాజరయ్యారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలతోపాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గంలో మండల విద్యాధికారులతో ఎమ్మెల్యే హోదాలో తాను విద్యాశాఖ ప్రగతిపై సమీక్ష నిర్వహించానని.. అందులో పాల్గొన్న ఎంఈవోలకు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు మెమోలు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యేతోపాటు భారాస జడ్పీటీసీలంతా డీఈవోను సస్పెండ్ చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీనిపై కలెక్టర్ సమాధానం చెప్పాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సభలో ఆందోళన పెరుగుతుండడంతో కలెక్టర్ పమేలా సత్పతి తన కుర్చీలో నుంచి లేచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే ఆమె ఎదుట నేలపై బైఠాయించారు. కొద్దిసేపు పోలీసులకు ఆయనకు మధ్య వాగ్వాదం జరిగింది. కలెక్టర్ వెళ్లిన తర్వాత సభలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ జడ్పీటీసీ సభ్యులు పరస్పర విమర్శలు చేసుకున్నారు.

నేడు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

బంద్‌కు విద్యార్థి సం ఘాలు పిలుపునిచ్చాయి. ఎన్టీఏ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాపై నిరసన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. కాగా, నీట్, నెట్ పరీక్షల లీకేజీపై పార్లమెంట్‌లో మోదీ సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో, ఎస్ఎఫ్ఐ, ఎస్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నీట్, నెట్ మాత్రమే కాదు.. గత కొన్నేళ్లుగా అన్ని పరీక్షల పేపర్ లీకేజీల వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యాశాఖపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. పరీక్షలు వారి జీవితాలకు సంబంధించినవని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు.మరోవైపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూలై 17న తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించగా.. ఆ రోజు తెలంగాణలోనే కాకుండా ఏపీలో కూడా సెలవు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలకు కూడా ఈ సెలవు వర్తిస్తుంది. ఆ రోజు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు. అలాగే ఈ నెలలో మరో సెలవు కూడా రాబోతోంది. జులై 27న పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రానున్నాయి.

మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు

పాల్పడింది. మద్యం కుంభకోణానికి తెర తీసింది. పలు కుంభకోణాలతో పాటు మరెన్నో దుశ్చర్యలకు పాల్పడింది. ఆప్ చర్యలపై కాంగ్రెస్ కూడా ఫిర్యాదు చేసింది. కానీ, ఇప్పుడు ఆప్‌పై చర్యలు తీసుకుంటే మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి అని ప్రతిపక్షాల తీరును దుయ్యబట్టారు.నాడు ఆప్ కుంభకోణాలకు సంబంధించిన సాక్ష్యాలను కాంగ్రెస్ మీడియా ముందు పెట్టిందని గుర్తు చేశారు. 'ప్రస్తుతం ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఆప్‌పై గతంలో హస్తం పార్టీ చెప్పినవి సత్యాలా లేక అసత్యాలా?దీనిపై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలి అని ప్రధాని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనే ఎన్డీఏ లక్ష్యమని.. ఎన్నికల్లో గెలుపోట ములు తమకు ముఖ్యం కాదని పేర్కొన్నారు. గత ఏడాది మేలో మణిపూర్ లో చెలరేగిన హింసాకాండ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మణిపూర్ అల్లర్లపై ప్రధాని వివరణ ఇవ్వాలని మంగళవారం లోక్ సభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. బీజేపీ మణిపూ

అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా..!

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

మంథని, జూలై 3 (జనంసాక్షి) : టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మంథని నియోజకవర్గంలో అభివృద్ధి అటకెక్కిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథని నియోజక వర్గం పరిధిలోని మల్హార్ మండలంలో రహదారుల, భవనముల శాఖ ఆధ్వర్యంలో రుద్రారం నుండి కొయ్యూరు కి.మీ. 0/0 నుండి 13/0 20 కోట్లు రూపాయల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రమాదాలు నివారణకు ట్రాఫిక్ ఆంక్షలు పాటించే విధంగా డివైడర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్స్. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక ఆదికారి అవినాష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో షాడోలు

- అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల గుప్పిట్లో ఎమ్మార్వో కార్యాలయం

చింతకాని, జూలై 3 (జనంసాక్షి) : ప్రతి మనిషి తనకున్న చిన్నచితక భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే మండల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాల్సిందే. ముఖ్యంగా ప్రతి రైతు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటాడు. తనకున్న భూమి తన పేరు మీద ఉండాలన్నా, ఆ భూమి మరొకరి కబంధహస్తాల్లో చిక్కుకోకుండా కాపాడుకోవాలన్న తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగుల దయ ఉండాల్సిందే. ఆ భూమి యజమాని అదృష్టం బాగా లేకుంటే రెవెన్యూ ఉద్యోగుల ఆగ్రహానికి గురికావాల్సిందే. ఇంకేముంది వివాదంలో చిక్కుకున్న భూమి పరిష్కారం కావాలంటే జీవితకాలమైనా సరిపోదు. ఇవన్నీ ఎందుకు అనుకొని భూ యజమాని కాస్త కూసో రెవెన్యూ అధికారులకు ముట్టజెప్పి భూమిని తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకే ఇష్టపడతాడు. భూ యజమానుల మనసును గ్రహించిన రెవెన్యూ అధికారులు కొందరు తమ జేబును నింపుకునేందుకు తొక్కాల్సిన అడ్డదారులన్నీ తొక్కుతున్నారు. ఇదే తతంగం చింతకాని తహసిల్దార్ కార్యాలయంలో కళ్ళకు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇదేమని ప్రశ్నించే నాధుడే కరువయ్యాడు.

పెత్తనమంతా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులదే..

జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాలకు భిన్నంగా చింతకాని మండలం తహసిల్దార్ కార్యాలయం పనిచేస్తున్నది. ఇక్కడ రెగ్యులర్ ఉద్యోగుల కన్నా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనమే సాగుతున్నట్లు తెలుస్తోంది. అది ఎంతలా అంటే మండల రెవెన్యూ బాస్ అయిన తహసిల్దార్ మాటకన్నా ఈ ఉద్యోగుల మాటే అధికంగా చెల్లుబాటు అవుతోంది. ఎమ్మార్వోకు పూర్తి విషయాలు తెలియకుండానే కొన్ని రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయాల్లో తహసీల్దారును మీరు తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యవసాయ భూమిని ఆరు గుంటలకు మించి ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలి అనే నిబంధన ప్రభుత్వం విధించింది. ఇక్కడ మాత్రం ఆరు గుంటల కన్నా తక్కువ ఉన్న భూముల రిజిస్ట్రేషన్ సైతం రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. అందుకోసం ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గ్రామాల వారీగా తమ ఏజెంట్లను నియమించుకొని రిజిస్ట్రేషన్ తంతును ముగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆరు గుంటల భూమి కన్నా తక్కువ ఉన్న రిజిస్ట్రేషన్లు జరగాలంటే వీరు నియమించుకున్న ఏజెంట్ల ద్వారా వచ్చిన భూములకే రిజిస్ట్రేషన్ చేస్తుండటం గమనార్హం. ఈ విషయంలో తాసిల్దారును సైతం వారు పక్కదోవ పట్టిస్తున్నారంటే వారు ఎంతగా పాతుకుపోయారో ఇట్టేఅర్థమవుతున్నది.

కార్యాలయంపై నిఘా

చింతకాని మండల ఎమ్మార్వో కార్యాలయం లో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ల విషయం ఇటీవల నిఘువర్గాలకు చేరింది. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారులు, పోలీస్, ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఇప్పటికే నిఘువర్గాలు తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలపై దృష్టి సారించి ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిసింది.

నేటి విద్యాసంస్థల బంద్‌కు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించుకునే అధికారం కల్పించాలనే పలు డిమాండ్లతో నేడు విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశవ్యాపిత విద్యా సంస్థల బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఉన్నత చదువులకోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్‌డీఏ ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలమవుతున్నదని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతివ్వాలని దేశ వ్యాపితంగా పెద్ద ఎత్తున నిరసనలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ఆందోళనలపై ఉక్కుపాదం మోపుతున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, విద్యార్థులకు ఇంత నష్టం వాటిల్లుతున్నా, తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు, బీజేపీ ఎంపీలు, శాసనసభ్యులు నోరు మెదపకపోవడం శోచనీయమని తెలిపారు. విద్యా సంస్థల బంద్‌కు సహకరించాలని కోరారు.

ఎవరొస్తారో రండి చర్చకు..

- కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లలో ఎవరో ఒక్కరు సిద్ధమా?
- ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులలో ఎవరో ఒక్కరిని చర్చకు పిలవాలని ప్రవీణ్‌కుమార్‌కు వెంకట్ సవాల్ విసిరారు. ఎక్స్ వేదికగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యల పై ఘాటుగా వెంకట్ ఘాటుగా స్పందించారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2018లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా ఉన్నప్పుడు జీవో నెంబర్ 81 నీ మార్పులు చేర్పులు చేసి నోటిఫికేషన్ ఇచ్చి ఉంటే ఈ సమస్యే ఉండేది కాదు కదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జీవో నెం.81లో ఎందుకు మార్పులు చేర్పులు చేయలేదని ప్రశ్నించారు. వేకెన్సీ రూల్ పొజిషన్‌ను ఎందుకు మార్చలేదని, ప్రవీణ్‌కుమార్ చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం అప్పుడు వినలేదా..? అని అన్నారు. 2018లో తీసుకు వచ్చిన రూల్స్‌నే ఇప్పుడు ఫాలో అవుతున్నారని, కెసీఆర్ ,కేటీఆర్ ,హరీష్ రావు మీరు కలిసి రండి చర్చకు తాను సిద్ధమని, చాలా విషయాల మీద మాట్లాడాలని ఉందని అన్నారు. జీవో నెం.46, 81ను తీసుకొచ్చింది ఎవరని ప్రశ్నించారు. తాను 80 వేల పుస్తకాలు చదవలేదని, డాక్టర్ చదివానని, ఒకే పార్టీలో ఉన్నానని, విద్యార్థిగా రాజకీయ జీవితం ప్రారంభించానని, కాంగ్రెస్‌లోనే ఉంటానని, పార్టీలు మారబోనని ఉద్ఘాటించారు.

ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ ఆర్ఎస్పీ పార్టీ మారినంత ఈజీగా అబద్ధాలు మాట్లాడుతారని తాను అనులేదని అన్నాను. ఆర్ఎస్పీని బీఎస్పీలో చేర్పించింది కేసీఆరేనని, దళితుల ఓట్లు చీల్చాలని చూశారని, పరిటాల రవి హత్య తరువాత బిక్కు బిక్కుమంటూ ఉంటే ఆర్ఎస్పీకి హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. సీఎం రేవంత్ గురించి మాట్లాడే నైతిక అర్హత ఆర్ఎస్పీకి లేదన్నారు. దాడులు చేసినా ఓపిక పడతామని, కానీ నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చి తీరుతామని తెలిపారు. గతంలో కవిత మీద చేసిన ఆరోపణలకు ఆర్ ఎస్పీ ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

మాతృ మరణాలు జరగకుండా వైద్య సేవలు అందించాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 3 (జనం సాక్షి) : మాతృ మరణాలు జరగకుండా సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాత్రు మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలో ప్రసవ సమయంలో మాతృ మరణాలు సంభవించకుండా జాగ్రత్త పడడం వైద్యాధికారుల కర్తవ్యమని అన్నారు. మాతృ మరణాలు జరుగకుండా ఏ. ఎన్.ఎమ్. స్థాయి నుండి వైద్యాధికారి మరియు జిల్లా స్థాయిలో ఎం.సి.హెచ్.ప్రోగ్రాం అధికారి వరకూ అందరూ బాధ్యత తో ఉండాలని , నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ఎం.సి.హెచ్.ప్రోగ్రాం అధికారి డా.శోభారాణి, డి.సి.హెచ్.ఎస్.డా.విజయలక్ష్మి, సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుడు ప్రకటనలు చూసి మోసపోకండి

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : చెట్లతో కూడిన ప్లాట్లు కొన్న బాధితులు ఆ భూములు కాపాడుకోవాలని, తప్పుడు ప్రకటనలతో మోసపోవద్దని ఐఎస్‌టీ రెరా యాక్ట్ లీగల్ కన్సల్టెట్ కె.నాగరాజు సూచించారు. 30 సంవత్సరాలనుండి టేకు చెట్ల పెంపకం, ఎర్ర చందనం చెట్ల పెంపకం, మామిడి తోటలు తో కూడిన ప్లాట్ లు అమ్మిన రియల్ ఎస్టేట్ సంస్థలు లో ప్లాట్‌లు కొని మోస పోయిన బాధితులు , తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేసి మీ భూములను కాపాడుకోండని తెలిపారు. రేరా గుర్తింపు లేని రియల్ ఎస్టేట్ మధ్యవర్తులను నమ్మకండి మోసపోకండని కోరారు. తక్కువ ధరకే ఇండ్లు అపార్ట్మెంట్ లు పట్టణాలలో ఇప్పిస్తామని మోసం చేసే ఏజెంట్ పైన పోలీస్ వారికి పిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని సూచించారు. భూ వివాదాలు , ఇండ్లు క్రయ విక్రయాలు తగాదాలు పైన న్యాయ సలహాల కోసం 3 ఆర్ కన్సల్‌టంట్లను సంప్రదించాలని సూచించారు.

శ్రీపాద మండల సమీకృత సముదాయ కార్యాలయ భవనం ప్రారంభం

- ఎంపీపీ ఎంపీటీసీల పదవి ముగింపు సందర్భంగా శాలువాలతో సన్మానించిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మహదేవపూర్, జూలై 3 (జనంసాక్షి) : మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ భవన నిర్మాణం రూ. 3. 50 లక్షలతో నిర్మించిన శ్రీపాద సమీకృత సముదాయ భవనాన్ని బుధవారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పార్కును ప్రారంభించిన అనంతరం మొక్కలను నాటారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నీ వాళ్ళ అర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీపీ రాణిబాయి అధ్యక్షతన ఎంపీటీసీ పాలకవర్గ సభ్యుల తో పాటు కో ఆప్షన్ సభ్యుల పదవీకాలం ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఎంపీపీ రాణి బాయి తో పాటు ఎంపిటిసిలు కో ఆప్షన్ సభ్యులకు ఆయన మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి మాట్లాడుతూ నాన్నగారి పేరున శ్రీపాద సమీకృత సముదాయ భవనాన్ని ఏర్పాటు చేసినందుకు ఎంపీపీ ఎంపీటీసీ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి అన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగుతూ మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారని అభినందించారు. మండల పరిధిలోని 2,600 మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు రెండవ దశ ఏకరూపదుస్తులను ఆయన పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, జాతీయ రహదారి నుండి కుదురుపల్లి వరకు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి, 40 లక్షల రూపాయలతో శివాజీ చౌక్ నుండి హనుమాన్ గుడి వరకు నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనచేసినారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిఆర్డిఓ నరేష్ జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఎంపీపీ రాణిబాయి, ఎంపీటీసీలు మంచినీళ్లు దుర్గయ్య, నాకు తోటే సుధాకర్. మడక తిరుమల, చల్ల రమణ, రేవెల్లి మమత, జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- దోషులను శిక్షించాలి
- రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరుగుతూ ఆత్మహత్య చేసుకున్న ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను శిక్షించాలని, రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ కు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డ విషయమై అనేక కథనాలు వెలువడుతున్నాయని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. దర్యాప్తు ఆధారంగా దోషులను శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతుల చెంతకు రాజన్న కోడెలు

- గోశాలపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం
- కోడేల పంపిణీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్
- కోడేల పంపిణీ నిరంతర ప్రక్రియ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 3 (జనంసాక్షి) : దేశంలోని ఏ శివాలయంలో లేని ఆనవాయితీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతుంది. వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకునే క్రమంలో భాగంగా నిజ కోడెలను సమర్పిస్తుంటారు. భక్తులు అంద చేసిన నిజ కోడెలను ఆలయ గోశాలలో వాటిని సంరక్షిస్తుంటారు. గతంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోశాల నిర్వహకులకు పంపిణీ చేయగా వాటిలో అవకతవకలు జరగడంతో గత ఆరు మాసాల నుండి రాజన్న ఆలయ గోశాల నుండి కోడెలను ఎవరికి ఇవ్వకపోవడంతో సుమారు 1500 పైచిలుకు కోడేలు నిల్వ ఉన్నాయి. బుధవారం ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వామివారికి భక్తులు సమర్పించిన నిజకోడేలను రైతులకు ఉచితంగా అందచేయడానికి ఐదుగురుతో కమిటీని ఏర్పాటు చేశామని దీనిలో భాగంగా బుధవారము 400 కోడెలను రైతులకు ఉచిత పంపిణీ చేశారన్నారు. గోశాల అభివృద్ధి కోసం కోటి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాని వాటితో గోశాల మరమ్మత్తులు చేపడతామన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల దేవుడైన రాజన్న కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన స్వామివారికి భక్తులు తమ మొక్కుబడిగా నిజ కోడెలను సమర్పిస్తారు. రైతుల వద్ద ఆలయ అధికారులు అగ్రిమెంట్ చెసుకొని వాటిని పంపిణీ చేస్తారన్నారు.ప్రతి నెలకు ఒకసారి రైతులకు ఉచితంగా కోడెలను పంపిణీ చేస్తారని, రైతులు కూడా వాటిని తమ కన్న బిడ్డల్లాగా సాదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏఈవోలు ఆలయ ఈఈ,డిఈ, సూపర్డెంట్లు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై 6న చర్చ

ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్ బ్యూరో, జులై 03 (జనం సాక్షి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై ఈనెల 6న ఉదయం 11 గంటలకు కరీంనగర్ పట్టణంలోని ఫిలిం భవన్ లో ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో చర్చ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ తెలిపారు. బుధవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐపిసి, సిఆర్ పిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల పేరు మార్చాల్సిన అవసరం లేకుండే అన్నారు. 302 మర్డర్ కేస్, 307 అటెంటు మర్డర్, 376 రేపు, 354 స్త్రీలను అవమానపరుచుట, 420 చీటింగ్, వీటి స్థానాల్లో సెక్షన్ల సంఖ్యను మార్చడం జరిగిందన్నారు. అది అవసరం లేదన్నారు. అదేవిధంగా ఒక నేరం జరిగిన తర్వాత 24 గంటల లోపు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలే కానీ దీన్ని 15 రోజుల వరకు పొడిగించారు. ఇట్లా చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయని అన్నారు. పార్లమెంటులో ఈ బిల్లును ఆదరబాదరగా కేంద్ర ప్రభుత్వం చివరి సంవత్సరంలో జూన్ 2023లో బిల్లు ప్రవేశపెట్టి డిసెంబర్ 2023లో 144 మంది ఎంపీలను సస్పెండ్ చేసి ఈ బిల్లును పాస్ చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణం కావున ఈ బిల్లు ను వ్యతిరేకించడానికి ఎవరికి సమయం అనుకూలించలేదన్నారు. గతంలో రైతులు అడుగని రైతు చట్టాలు తీసుకువచ్చారని ఇప్పుడు న్యాయవ్యవస్థ నుంచి ఏ రకమైన విజ్ఞప్తులు లేకున్నా ఈ మార్పులు బిజెపి కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగిందని ఇటువంటి మార్పులు చేయాలంటే న్యాయ వ్యవస్థకు సంబంధించిన న్యాయవాదుల ఫోరమ్స్ లోపల, న్యాయ మూర్తుల ఫోరమ్స్ లోపల, న్యాయ కోవిదుల తోని చర్చలు చేసి లా కమిషన్ ద్వారా సిఫారసులు పార్లమెంటుకు వెళ్లాలన్నారు. అప్పుడే పార్లమెంటులోని ఉన్న ఎంపీలు ఈ చర్చ చేయగలుగుతారని తెలిపారు. ఐపిసి, సిఆర్ పిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టులు బ్రిటిష్ కాలంలో వచ్చిన ఇండియన్ చట్టాలన్నారు. సిఆర్ పిసి ని 1973 లో లా కమిషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చట్టాలను భారతీయకరణ చేశామని హోం మంత్రి అమీషా మాట్లాడడం న్యాయ సూత్రాలకు వ్యతిరేకమన్నారు. చట్టాలను ఆధునికరిస్తారు, అవసరం ఉన్న కాడ మార్పులు, చేర్పులు చేస్తారని అన్నారు. ఈ చర్చ కార్యక్రమంలో పాల్గొనడానికి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ , తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లీగల్ సెల్ కోఆర్డినేటర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది సి.దామోదర్ రెడ్డి, రిటైర్డ్ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొండారెడ్డి లు అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఇట్టి చర్చ కార్యక్రమంలో న్యాయవాదులు, జర్నలిస్టులు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ మీడియా సమావేశంలో సిగిరి శ్రీధర్, బోయినపల్లి చంద్రయ్య, రవీందర్ యాదవ్, చంద్రశేఖర్, రామ్మూర్తిలు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
04 జూలై 2024

కగార్ ఆపరేషన్ నిలిపివేయాలి

10 సంవత్సరాలుగా మోడీ బీజేపీ పాలనలో భారతదేశం లోని పరిస్థితులను గమనిస్తే ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశం అని చెప్పుకునే మనదేశంలో పూర్తిగా అప్రజాస్వామిక పాలన నడుస్తున్నది. 1947 లో అనేక త్యాగాల ఫలితంగా దేశములోని అధికార మార్పిడి జరిగే స్వాతంత్ర్య ఉద్యమం ఆకాంక్షల స్ఫూర్తితో రచించుకున్నరాజ్యాంగం సగటు మానవుని స్వేచ్ఛ స్వాతంత్ర్యము సమానత్వము సామ్యవాద అనే లక్ష్యంతో ఆశయాలతో ముందుకు పోవాల్సిన భారతదేశ పాలన వ్యవస్థ రోజు రోజుకు గాడి తప్పి చివరకు దేశం ఫాసిజం వైపు అడుగులు వేస్తున్నది.

మధ్య భారత దేశంలోని అటవీ ప్రాంతంలో అదివాసులు నివసించే ప్రాంతం లో ఖనిజ సంపదను అదాని,అంబానీ, మిత్తల్, జిందాల్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు విచ్చలవిడిగా తవ్వకాలకు బీజేపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చి ఆదివాసులని నిర్వాసితులు చేస్తున్నారు.రాజ్యాంగం లోని 5వ,6వ షెడ్యూల్, పెసా చట్టం, గ్రామసభ తీర్మానాలు అమలుకాకుండా తమ జీవించే హక్కును హరించడాన్ని ఖనిజతవ్వకాలను, తరలించడాన్ని శాంతియుతంగా, ప్రజాస్వామిక నిరసన పోరాటలతో ఆదివాసులు ప్రతిఘటిస్తున్నారు. వీటిని అణచి వేయడానికి ఈ అటవీప్రాంతంలో దాదాపు2 కిలోమీటర్ల కు ఒక సైనిక క్యాంపులను నిర్మించి ఆదివాసులపై సరిహద్దుల్లో ఉండాల్సిన సైనికులతో, ప్రత్యేక రాష్ట్ర పోలీస్ బెటాలియన్ ద్వారా దాడులు అరెస్టులు, జైల్ నిర్బందాలు తీవ్ర అణచివేతతో బ్రిటిష్ కాలం నాటి అటవీ ప్రాంతాల్లో సాగించిన మారణహోమం కంటే చాలా హెచ్చుస్తాయిల్లో అణిచివేత కొనసాగిస్తున్నది బీజేపీ కేంద్ర, రాష్ట్ర డబుల్ ఇంజిన్ సర్కార్ చత్తీస్గఢ్ లో .డిసెంబర్ 2023 నుండి ఆపరేషన్ కగార్ అనే అత్యంత పాశవిక అణచివేత పద్ధతిని ప్రవేశపెట్టినారు. దీనిలో భాగంగా ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ దాడులు, హెలికాప్టర్ తో బాంబు దాడులు, చేస్తూ ఆదివాసులను వారికి అండగా ఉంటున్న మావోయిస్టు ఉద్యమ కారులను ఏరివేత పేరుతో అంతర్జాతీయ సహజ న్యాయ సూత్రాలను కూడా పాటించకుండా చత్తీస్గఢ్ లో బస్తర్ రీజియన్, కాంకేర్, నారాయణ పూర్,కాంకేర్ లో 1 జనవరి 2024 నుండి జూన్ చివరి వరకు 150 మంది ఆదివాసులను మరియు మావోయిస్టు లను బూటకపు ఎన్కౌంటర్ల ద్వారా క్రూరంగా చంపినారు.నిజానికి ఆదివాసులు ఎవరికోసం వారి ప్రాణాలను అర్పిస్తున్నారు అన్న ప్రశ్నలకు జవాబులు సాధారణ ప్రజలకు కూడా అర్థమవుతున్నది.ఆదివాసుల త్యాగాలను విశ్లేషిస్తే అనేక కారణాలు బయటకు వస్తాయి.ప్రజలందరికీ చెందాల్సిన సహజ వనరులు పిడికెడు మంది చేతుల్లో కేంద్రి కృత మై ఉన్న ఖనిజ సంపద వికేంద్రీకరణ కావాలని పర్యావరణం విధ్వంసం కాకుండా ఉండటానికి అడవి సంపదను రక్షించుకోవాలని, రాజ్యాంగంలో పేర్కొన్న ఆదివాసుల హక్కులు కాపాడాలని ఒక నూతన మానవుని ఆవిష్కరణ జరగాలనే లక్ష్యంతో త్యాగాలు ముడిపడి ఉన్నాయని అర్థమవుతుంది. ఇలాంటి లక్ష్య సాధన దిశలో త్యాగాలతో ముందుకు ఆదివాసులు వెళుతున్నప్పుడు దేశంలో ఉన్న బుద్ధి జీవులు కవులు గాయకులు,కళాకారులు ఎటువైపు నిలబడాలని ,ఈ సమాజం సమానత్వంగా ఉండాలని రచనలు చేస్తున్న వైపుగా ఆలోచించ వలసిన సమయం. దేశం ఆ వైపు ప్రజాస్వామిక దిశలోకి ప్రయాణం చేయవలసిన బాధ్యత కవులు, రచయితలపై ఉంటుంది. నేడు పాలకులు ప్రజల బాగోగులు చూడవలసిన వారు ప్రజలను నానా ఇబ్బందుల గురిచేయడమే కాకుండా ఆదివాసులను మనుషులుగా గుర్తించకపోవడం మనిషిగా మానవత్వం ఉన్న వారు సిగ్గు పడాల్సిన పరిస్థితి. బ్రిటిష్ వారు భారతదేశాన్ని దురాక్రమణ చేసి పాలిస్తున్న కాలంలో చాలామంది రచయితలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తమ గళం విప్పి అనేక రకాల రచనలు చేసి ప్రజలను చైతన్య పరిచారు. ఆ క్రమములోని తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో షోయాబుల్లా ఖాన్ లాంటి అనేక మంది రచయితలు ఎందరో ప్రజల పక్షాన నిలబడినారు. కవులు రచయితలైన కాళోజి ,బందగి, సుంకర,సుద్దాల హనుమంతులాంటి తదితర రచయితలు సైతం రచయితలారా మీరుఎటు వైపు అంటే అనుచబడే ప్రజల పక్షాన అన్యాయనికి, గురవుతున్న ప్రజల పక్షాన, బలహీనుల పక్షాన,మైనార్టీల పక్షం అంటూ,ఎలుగెత్తి చాటుతూ నిలబడినారు . కానీ నేడు మధ్య భారతంలో ఇక్కడ రాజ్యం ఆదివాసుల పైన జరుపుతున్న నర మేధం చూస్తే ఆరు నెలల పసికందుల మొదులుకొని పండు ముసలమ్మ వరకు విడిచిపెట్టకుండా హత్యలతో రక్తపుటేరులు పారిస్తున్నారు.దేశ మూలవాసులుగా,ఈ సంపదను దోపిడిని కొనసాగకుండా ఇక్కడి కార్పొరేట్ మరియు ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విపత్కర పరిస్థితుల్లో భవిష్యత్ తరాలకు ఖనిజ సంపాదన కాపాడుతున్న ఆదివాసులను రచయితలు ఎలా అర్థం చేసుకోవాలి. దేశంలో ఉన్న రచయితలుగా 'కష్టజీవి' కి ఇరువైపులా వున్న కవిగా ఉన్న మనం ఆదివాసుల పక్షాన, కష్టజీవుల పక్షాన ఉండే బాధ్యత మనపై ఉందని,అవైపుగా నిలబడదాం.

బాలసాని రాజయ్య
విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్

జర్నలిస్టుల ఘోష!

దేశం లోనే కాదు,ప్రపంచం లోనూ జర్నలిస్ట్ ఎప్పుడూ ఒంటరి కాదు..మూడో సారి పీఎం నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత కూడ జర్నలిస్ట్ లకు స్వేచ్ఛ గా రాసే, మాట్లాడే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికి ఇంకా కొందరు జైళ్ళ లోనూ ఉన్నారు. ఇండియా కూటమి కి ఈసారి కొంత బలం పెరుగడం, బీజేపీ కి కూడ సంపూర్ణ మెజారిటీ పార్లమెంట్ లో లేకపోవడం, ఎన్డిఏ మిత్రుల సహకారం తో మోడీ ఈ సారి పీఎం కావడం వల్ల గతంలో మాదిరి ఏక పక్షంగా నిర్ణయాలు ఉండక పోవచ్చు అనుకోవడం ఎందుకో అత్యాశే అవుతుందేమో అనిపిస్తుంది. ప్రపంచ పరం ను పరిశీలిస్తే నిజం తో నిలబడే జర్నలిస్ట్ కు కష్టాలు తప్పవు అనేది తేలుతుంది.ఇందులో ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న వారు ఉన్నారు. హత్యలకు, నిర్బంధాలకు గురి అవుతున్న వారు ఉన్నారు. యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతున్నారు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

గాజా పై ఇజ్రాయిల్ దాడి అక్కడి విధ్వంసం పసిపిల్లలను సైతం వదలకుండా పాలస్థినియుల పై బాంబులు వేసి చంపిన తీరును చూస్తున్నాము. ఇందులో జర్నలిస్ట్ లు వార్తలు, అక్కడి కథనాలు కవర్ చేస్తూ పాతిక మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెన్ పై రష్యా యుద్ధం లోనూ జర్నలిస్ట్ లు ప్రాణాలు కోల్పోయిన వారున్నారు.భారత్ లో అయితే అధికార బలం ఉన్నోడిదే రాజ్యమా! ప్రజామోదం ఉన్నవాడికి భవిష్యత్తు లో స్థానం ఉండే పరిస్థితి లేదా? అసలు భారతదేశం లో ఏం జరుగుతున్నది..పాలకులు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అవుతున్నది.రాజకీయాల్లో, నేతల్లో,నిజాన్ని జీర్ణించుకునే పరిస్థితి ఉండడం లేదు.నిజం రాయడం కూడ ఇప్పుడు జర్నలిస్టు లకు ప్రమాదం అయిపోయింది.రాయడం అంటే పేపర్ నింపడం మాత్రమే అనుకునే పరిస్థితి కి రానున్న రోజుల్లో, కాలం చెల్లిందా? అలాంటి వారి పని జనం లో ఖతం అయిపోతుందా.. అలా అయితేనే ఉంటావు లేకుంటే నీ మనుగడ ఉండదనే హెచ్చరికలు కనిపిస్తున్నాయి..సహచరులను అన్యాయం గా అక్రమ కేసులలో జైలుకు పంపినా పత్రికా సమాజం సంపూర్ణంగా కదలలేని పరిస్థితి వచ్చేసిందా..అసలు ఎందుకింత భయం.. ఆందోళన.. 2014 నుంచి పరిశీలిస్తే ఢిల్లీ లోని ప్రెస్ క్లబ్ అఫ్ ఇండియా ప్రభుత్వ నిఘా లో ఉంటున్నందున పిడికెడు తలలు పండిన వారే అక్కడ సమావేశాల్లో కనిపిస్తున్నారు.50,60,70, దాటిన తలలే దర్శనం ఇస్తున్నాయి.గతంలో అల్ట్ న్యూస్ రిపోర్టర్ మొహమ్మద్ జుబేర్ ను అరెస్ట్ చేసి అన్యాయం గా జైలుకు పంపారు.దీనిపై చర్చించడానికి గతంలో ఢిల్లీ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో సీనియర్ జర్నలిస్టులు,వెటరన్ పాత్రికేయులే 90 శాతం కనిపించారు.భయం,ఆందోళన,అక్రమ కేసులు నేలమీది నిజం చెప్పే,చూయించే వారిని వెంటాడు తున్నాయి.అందులో చానళ్ళ,పేపర్ ల యాజమాన్యాలు ప్రభుత్వ బెదిరింపులు కారణంగా,యాడ్స్ ఇవ్వరని,ఇబ్బందులు జరుగుతున్నాయని కొందరు తమకు ప్రభుత్వం నుంచి లభించే మంచి మంచి పాలల్లో మీగడలు లభించవని వారు ఎలా చెబితే అలా చేస్తున్నారు.దినమంత సహచరుడు జుబేర్ అరెస్ట్ బదులు అదే రోజు జి 7 దేశాల సమావేశాల్లో పాల్గొని ప్రజాస్వామ్యం ను,ఫ్రీడమ్ అఫ్ స్పీచ్ ను కాపాడుతామని జరిగిన ఒప్పందం మీద మన పీఎం నరేంద్ర మోదీ సంతకాలు చేసిన వార్తలను చూయించిన వారు ఉన్నారు.పైగా జుబేర్ అరెస్ట్ ను సమర్థిస్తూ మాట్లాడిన వారిని ,ట్విట్లు చేసిన వారిని సమర్ధించారు.హై లైట్ చేసారు. నిజానికి ప్రభుత్వం కు వ్యతిరేకంగా మాట్లాడినా, రాసినా, స్టోరీ చేసిన చాలా మంది నిజాయితీ గల జర్నలిస్ట్ లు తమ ఉద్యోగాలు కోల్పోయి రోడ్ల మీదికి వచ్చేసారు.ఏదైతే అదైంది అనుకున్నవారు బయటికి వచ్చి చిన్న దైతే ఏమిటి యూట్యూబ్ ఛానల్స్,పేపర్స్,అన్లైన్,డిజిటల్ పేపర్స్ పెట్టుకున్నారు.క్రిటికల్ రిపోర్టింగ్ చేస్తున్న,ఫ్యాక్ట్ చెక్కర్ ల పరిస్థితి నేటికీ నెత్తి మీద తల్వార్లా వేలాడే విధంగానే ఉంది. చీకటిలో, ముసురు కున్న మంచు పొగ లో అన్వేషణ లా ఉంది ఈ పరిస్థితి అంటే అతిశయోక్తి కాదు. నిజాన్ని భరించే ఓపిక ప్రభుత్వం కు లేదు.నిజాయితీగా పని చేస్తున్న జర్నలిస్ట్లు కష్టాల్లో పడిన సందర్భంగా స్వంత వారి మద్దతు అంటే ఆయా యాజమాన్యం ల మద్దతు సంపూర్ణం గా లభించక పోగా దాడి ని ఒంటరిగా జర్నలిస్ట్ ఎదుర్కోవాల్సి వస్తుంది.ఏ సమాజం కోసమైతే తాను రిస్క్ తీసుకుని పని చేస్తున్నాడో ఆ సమాజం మద్దతు ఏ రకంగా కూడా లభించని కారణంగా అతను ఒంటరి అయిపోతున్నాడు. సమాజం అతన్ని ఒంటరి చేస్తున్నది. సహారంగ్పూర్లో అన్యాయం గా పోలీస్ లు కొందరు యువకులను అరెస్ట్ చేసి చిత్తం వచ్చినట్లు లాకప్ లో కొట్టి చేతులు, కాళ్ళు విరగగొట్టిన వార్తను ఎన్డి టీవీ రిపోర్టర్, ప్రస్తుతం యూట్యూబ్ పెట్టుకున్న సౌరవ్ శుక్ల లాంటి వారు కవర్ చేసారు.మొత్తం జగానికి చూపారు.సౌరబ్ దీనిని వెలికి తీసుకుని రాకుండా ఉంటే రిస్క్ చేయకుంటే మొహమ్మద్ అలీ లాంటి 18 ఏండ్ల యువకులు బతికి బయట పడే వారు కాదు..కోర్టు అలీ ని విడుదల చేసింది.ఇది క్రిటికల్,రిస్క్ తో కూడుకున్న రిపోర్టింగ్. ఇలాంటి వారిని సమాజం కాపాడుకోవాలి.కరోనా సందర్భంగా ఆక్సిజెన్ లభించక మరణిస్తున్న వారి,శవాలు పాతి పెట్టడానికి,కాల బెట్టడానికి స్థలం దొరకని,సవాలు గంగా నదిలో కొట్టుకు వస్తున్న విషాద సంఘటనలను రిపోర్టింగ్ ను న్యాయంగా చేసిన వారు,న్యూస్ క్లిక్ లాంటి, మీడియా,పత్రికా యాజమాన్యం లు ఐటి దాడులను, అరెస్ట్ లను నిర్భంధాలను ఎదురుకున్న సందర్భాలు ఉన్నాయి.విచారణలు,కోర్టు కేసులు అయితే లెక్కే లేదు.ఫ్యాక్ట్ చెక్కర్ జర్నలిస్ట్ లకు రోజు వృత్తి, ఒక కత్తి మీద సాము అయిపోయింది.ఢిల్లీ లో నిర్మిస్తున్న సెంట్రల్ విస్తా ఫోటో తీసే పరిస్థితి లేదు....ట్రెండ్ ప్రస్తుతం డేంజర్ గా తయారు అయింది.గతంలో సెంట్రల్ విస్తా ఫోటో ను కూడా తీసే పరిస్థితి లేదని ఒక సీనియర్ ఫోటో జర్నలిస్ట్ చెబుతున్నారు.ఏదో ఫోటోగ్రాఫర్ అనగానే అనుమానపు చూపు ఉంటున్నది..చాలా బాధ కలుగుతుంది అంటారాయన...ఫ్రీడమ్ అఫ్ స్పీచ్ లేదు,ఫ్రీడమ్ అఫ్ ప్రెస్ లేదు.ఫ్యాక్ట్ చెక్కర్ జర్నలిస్ట్ ల ను ఏదో నేరం చేసిన వారిగా సమాజం ముందు నిల బెట్టడం దారుణం.మొన్న జుబేర్ నెక్స్ట్ ఎవరు? అనే పరిస్థితి వచ్చేసింది. ఈ సందర్భంగా నిర్మల్ వర్మా రాసిన 'రాత్ కా రిపోర్టర్ ' పుస్తకాన్ని చదవాల్సిందే..ఇది ఢిల్లీకి సంబందించిన స్టోరీ..భయం,కుటుంబం,నిర్భందం నిజాయితీగా పని చేస్తున్న జర్నలిస్ట్ పరిస్థితి ఎలా ఉంటుందో ఇందులో కనిపిస్తుంది..జర్నలిస్ట్ ల ఐక్యతే జర్నలిస్ట్ ను కాపాడుతుంది.కదం కదం పర్ లడ్ నే వాలే..లడ్ ఖడాన చోడో... జీనా హైతో మర్నాభీ సీక్ నా హోగా... అసిలి పత్రి కారిత అభి జిందా హై..జిందాబాద్ రహేగి..ఉస్ కో మౌత్ నహి ఆయేగి..కలిసి పోరాడుదాం..రాజ్యాంగం ఇచ్చిన జీవించే హక్కు కోసం పోరాడుదాం..వార్త హరులారా ఏకం కండి.నిజాయితీగా గా పని చేయడం,హక్కుల కోసం పోరాడడమే కర్తవ్యంగా ముందుకు సాగిపోదాం..ప్రభుత్వ చంక లో మీడియా,ప్రభుత్వం లోని మీడియా నిజాయితీగా పని చేసే వారిని అడ్డుకోవడం అసాధ్యం..భయం ఎప్పుడు కూడా అభయం కాదు..నిర్భయమే మనకు ఆయుధం..అదే నేల మీది సత్యం?



గోరు ముద్దలు

కళ్ళు
కొన్ని కళ్ళు
నొప్పి లేకుండా
ముళ్లలా గుచ్చుకుంటాయి

తస్మాత్ జాగ్రత్త
వృద్ధాప్యం
అరవై ఏళ్ల తర్వాత
కత మళ్ళీ మొదలౌతుంది

పసివాడి
చేష్టల్లా
మాటలు
గొడ్డలి కంటే
పదునైనది
అసూయ ఆక్రమించిన
విరుపు మాటలు
అద్దం

అబద్ధం
దానికి తెలియదు
నిజం
చూపడమే
దాని నిజాయితీ
ఆ అద్దానికి..
రైతు
అతడు

మట్టిని నమ్మినవాడు
జల సిరులకై ఆశించి
అప్పుల ఊబిలో కురుకుపోయే
తెల్లావారే సరికి పగ్గానికి
తెల్లారే జీవితం

తుమ్మా రాజా
కోదాడ
8099918883

ఆకలి చావులు లేని భారతం.. వివేకానంద స్వప్నం

"ఆకాశం కూలిపోని.. కొండచరియలు విరిగిపడని.. అగ్ని పర్వతాలు బ్రద్దలవ్వని.. సముద్రాలు ఉప్పొంగని... గమ్యం వైపు నీ పయనం మాత్రం ఆపకు..! "సమస్త శక్తి మీలోనే వుంది.లేవండి..మేల్కొండి..! మీ ఆశయం సిద్ధించే వరకు అవిశ్రాంతంగా పోరాడండి..!" అంటూ నిద్రాణమైన బానిసత్వంలో వున్న మన దేశానికి, యువతరానికి ప్రేరణ,అనంత ఉత్సాహాన్ని,వ్యక్తిత్వపు పాఠాలను అందించి మన భారతీయ ప్రాచీన ఔన్నత్యాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన భారతీయ ఆత్మస్వామి వివేకానంద.విశ్వవిఖ్యాత భౌతిక శాస్త్రవేత్త నికోల టెస్లా మొదలు గాంధీజీ,అరబిందో,రవీంద్రనాథ్ ఠాగూర్, జంషెడ్జీ టాటా,జగదీష్ చంద్రబోస్, సుభాష్ చంద్రబోస్ బరాక్ ఒబామా, అబ్దుల్ కలాం వంటి మహానుభావులను ప్రభావితం చేసిన అనంతశక్తి వివేకానంద.మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా వివేకానంద బోధనలతో ప్రభావితం అయ్యి దేశసేవకు బయలుదేరానని చాలా సందర్భాల్లో చెబుతుంటారు.

తల్లిదండ్రులచే నరేంద్ర నాథ్ దత్తా గా నామకరణం పొందిన వివేకానందుడు 1863 జనవరి 12న జన్మించి 1902 జూలై 4న అస్తమించారు.కేవలం 39సంవత్సారాలు మాత్రమే జీవించిన వివేకానంద వేదాంత,యోగ,తత్వశాస్త్రాలతో పాటు వివిధ మత గ్రంథాలు, విజ్ఞాన శాస్త్రం లోని నూతన పోకడలను సైతం అధ్యయనం చేసి,శోధించి, ఆంగ్ల భాషపై అనర్గళమైన వాగ్ధాటిని సాధించి తన బోధనలతో సమాజంపై అత్యంత ప్రభావం చూపారు.ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నప్పటి నుంచే పేదల పట్ల సేవాభావం,పెద్దల పట్ల వినయ, విధేయత ప్రదర్శించేవారు.అమోఘమైన జ్ఞాపకశక్తిని కలిగివుండి దైవం గురించి తెలుసుకోవాలనే అమితాసక్తిని కలిగి వుండేవారు.భగవంతునితో ప్రత్యక్ష అనుభవం కావాలని నిరంతరం తపించిన నరేంద్రుని జీవితంలో రామకృష్ణ పరమహంస రావడంతో ఎన్నో మలుపులు, మెరుపులు వచ్చాయి.

వివేకానందుడిని కారణజన్ముడిగా భావించిన రామకృష్ణ పరమహంస తనశక్తినంత ఆయనకు ధారపోసి మనదేశాన్ని ఆకలి, అజ్ఞానం నుంచి కాపాడి యావత్ ప్రపంచానికి వేలాదిసంవత్సరాల మన సంస్కృతి సాంప్రదాయాలు, విభిన్న భాషలు, విభిన్న మతాల జీవన విధానాలలోని ఏకత్వాన్ని చాటిచెప్పాలనే గురుతర బాధ్యతను వివేకానందకు ఇచ్చారు.తన గురువు ఆశయాన్ని నిలబెట్టాలనే సంకల్పం బలంగా వున్న సందర్భంలోనే తన తండ్రి చనిపోయి కుటుంబం మొత్తం పేదరికం ఆవరించింది.ఆకలిబాధలతో తల్లడిల్లింది.కుటుంబం కోసం కొన్నాళ్ళు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి తను పస్తులుండి కుటుంబ సభ్యుల ఆకలి తీర్చేవారు.కటిక నేలపై నిద్రించేవారు.ఆ తరుణంలోనే రామకృష్ణ తన ఆధ్యాత్మిక శక్తులన్నింటిని వివేకానందకు ధారపోసి అస్తమించారు.

తన గురువు చెప్పిన మన భారతీయ పునర్ వైభవం గురించి భారత దేశం మొత్తం తన బోధనలతో ప్రభావితం చేశాక,మనం స్వాతంత్ర్య సాధించాలని దేశ ప్రజలకు ఉద్బోధించి,ప్రపంచానికి చెప్పడానికి తన ప్రయాణానికి మాత్రమే అవసరమైన విరాళాలు స్వీకరించి ప్రపంచ సర్వమత సభలో ప్రసంగించడానికి అమెరికా వెళ్ళారు. 1893 సెప్టెంబర్ 11 న షికాగో వివేకానంద ప్రసంగం నేటికి ప్రపంచ ప్రభావిత ఉపన్యాసాలలో మొదటి స్థానం అని చెప్పవచ్చు.మానవ మనుగడ ఈ భూమిపై ఉన్నంతవరకు ఆనాటి ఉపన్యాసపు సందేశం మా"నవ జాతులను" కొన్ని శతాబ్దాలు ప్రభావితం చేస్తూనే వుంటుంది.అక్కడ మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అనగానే సభికులనుంచి విశేష స్పందన లభించింది.మనలోని సోదరత్వపు మానవత్వానికి యావత్ ప్రపంచం సెల్యూట్ చేసింది.పురాతన సంస్కృతి కలిగిన నా హైందవ దేశం పరమత సహనాన్ని,మత సామరస్యాన్ని బోధించిందని, నదులన్నీ సముద్రంలో కలిసినట్లే విభిన్న మతాల సారాంశం మానవత్వమనే సముద్రంలో కలుస్తుందని చెప్పారు.

తన బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించి స్వదేశానికి వచ్చాక 1897 లో రామకృష్ణ మఠం స్థాపించారు.రామకృష్ణ మిషన్ తో నేటికి ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించింది.మన దేశ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పుస్తకాలు, వివేకానంద మరియు రామకృష్ణ బోధనలతో కూడిన పుస్తకాలు,జీవిత చరిత్రలు చాలా తక్కువ వెలతో అందిస్తున్నారు.కొన్ని లక్షల మంది కి ఆంగ్ల భాష ను, కమ్యూనికేషన్ స్కిల్స్ ను ఉచితంగా నేర్పిస్తూనే వున్నారు.వివేకానంద వారి స్ఫూర్తితో ఎంతోమంది సోదరి నివేదిత వంటి విదేశీయులు మనదేశానికి వచ్చి వివేకానంద ఆశయాలనుగుణంగా తమ ప్రాపంచిక సుఖాలను త్యజించి సన్యాసిగా జీవించారు.పేదలకు సేవ చేశారు.ఆదర్శ గురు శిష్యులుగా పేరొందిన రామకృష్ణ, వివేకానంద స్ఫూర్తితో నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విద్యాసంస్థలకు, సామాజిక సేవా సంఘాలకు,విద్యార్థి నంఘాలకు,శరణాలయాలకు రామకృష్ణ, వివేకానంద పేర్లు పెట్టారు.వాళ్ల విగ్రహాలను నిర్మించారు.మన భారత ప్రభుత్వం ప్రతిసంవత్సరం వివేకానంద జన్మదినమైన జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవం గా ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహిస్తుంది.

ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ : ఆన్ లైన్ సాక్షిగా ఆధునికత తో పరుగులు పెడుతూ పర్యావరణం, మతాధిపత్యం, పేదరికం,యుద్ధ వాతావరణం వంటి పలుసమస్యలతో సతమతమవుతున్న నేటి ప్రపంచానికి వివేకానంద చెప్పిన సందేశాలే పరిష్కారాలు. సిద్ధాంతాలు, పిడివాదాలు, సాంప్రదాయాలు, దేవాలయాలు మున్నగు వాటిగురించి ఆలోచించకు. ఆధ్యాత్మిక శక్తిని సముపార్జించండి.ఇతర ధర్మాలను నిందించవద్దు.ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను ఎంతోకొంత మంచి వుంటుంది.సర్వమతాలలోని ఏకత్వాన్ని దర్శించండి.మానవాళికి సాయం చేయండి. ఆకలితో వున్నవాడికి వేదాంత బోధనలు ఎందుకు? పట్టెడన్నం చాలు అంటారు" వివేకానంద.

ఆదర్శంగల వ్యక్తి వెయ్యి తప్పులు చేస్తే,ఏ ఆదర్శం లేని వ్యక్తి యాభై వేల తప్పులు చేస్తాననడం నిస్సంశయం.కాబట్టి ఒక ఆదర్శాన్ని కలిగివుండటం మంచిదంటూ ఉక్కు సంకల్పం,ఇనుప కండరాలు కల్గిన పదిమంది చాలు ఈ దేశ భవిష్యత్తును మార్చగలరని మనందరిపై తన అచంచలమైన ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు వివేకానంద.

నేను వివేకానంద గురించి చదివాక నాలో దేశభక్తి వెయ్యింతలు అయ్యింది అంటారు గాంధీజీ.వేలసంవత్సరాల చరిత్ర కల్గిన నా భారతజాతి ఆధ్యాత్మిక, నైతిక, సామాజిక స్పృహ,విభిన్నతలోని ఏకత్వం వంటివి తెలుసుకోవాలంటే వివేకానంద రచనలు చదవండి అంటారు రవీంద్రనాథ్ ఠాగూర్.అందుకే నేటి భారతం వివేకానంద వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆకలి చావులు లేని అభివృద్ధి భారతం లో నిర్మాతలమై యావత్ ప్రపంచానికి మన గొప్పతనాన్ని చాటి చెబుదాం.విశ్వగురువుగా రామకృష్ణ , వివేకానంద శిష్యులుగా మన పునర్ వైభవంను శతకోటి తారల తళుకుల మధ్య సగర్వంగా మన జాతీయ త్రివర్ణ పతాకపు స్ఫూర్తినందిద్దాం.

ఫెజిక్స్ అరుణ్ కుమార్
మోటివేషనల్ స్పీకర్, కవి రచయిత,సామాజిక
కార్యకర్త , నాగర్ కర్నూల్
9394749536

సూడాన్ దేశాన్ని కాటేస్తున్న కరువు

"తినడానికి తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు. తన పిల్లల కడుపు నింపడానికి మురికిని వండిన ఓ తల్లి. " ఇది సినిమాలోని సన్నివేశం కాదు. సూడాన్ దేశంలో ప్రస్తుత వాస్తవ పరిస్థితికి నిదర్శనం. ఇద్దరు వ్యక్తుల మధ్య ఆధిపత్య పోరే దీనికి కారణం..వీరిలో ఒకరు సుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా, మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరువు కోరల్లో చిక్కడానికి కారణమయింది. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపు తున్నాయి. గత పద్నాలుగు నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరువు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహా తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.

కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి.ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలు శక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదు లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. గత సంవత్సరంలో చాద్‌కు వచ్చిన ఆరు లక్షలతో కలుపుకొని చాలా మంది ప్రజలు సుడాన్ నుండి పొరుగు దేశాలకు పారిపోయారు. ఇప్పుడు సూడాన్ పొరుగు దేశాలు పెరుగుతున్న శరణార్థుల సంక్షోభం,సరిహద్దుల్లో సంఘర్షణల ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నారు.

మానవతా సంక్షోభం: సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతా సహాయం అవసరమైంది. సంఘర్షణ చెలరేగడానికి ముందే విపరీతమైన

మెకానిక్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తా

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం జూలై 3 (జనంసాక్షి)

మెకానిక్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మెకానిక్స్ డే సందర్భంగా ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సంతోష్ నగర్ వినయ్ నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రరెడ్డి విచ్చేసి అసోసియేషన్ సభ్యులను సన్మానించారు. అనంతరం సభ్యులు సబితా ఇంద్రారెడ్డిని వారి ఆహ్వానాన్ని మన్నించి అమూల్యమైన సమయం కేటాయించి వచ్చినందుకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఆటోమొబైల్, మెకానిక్లకు అనునిత్యం వారి వెన్నంటే

ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తాను అని వారి ఉన్నతికోసం రంగారెడ్డి జిల్లా పరిధిలో అణువైన స్థలాన్ని వారి కోసం కేటాయిస్తాను అని వాగ్దానం చేసారు, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల పరిధిలోని మెకానిక్లు అందరు ఏ సమయంలో తనను సంప్రదించి వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తాను అని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డీ ప్రభాకర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,జూలై 3 (జనంసాక్షి)

సర్దార్ పటేల్ నగర్లోని 74 మంది భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో కలిసి స్థానిక సమస్యలపై మల్కాజిగిరి తహసిల్దార్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నిర్దిష్ట సమయంలో అందజేయాలని, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్,అగ్నిమాపక కేంద్రం,ముస్లిం స్మశాన వాటికకు స్థలాలు కేటాయించాలన్నారు. చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన కొంతమందికి ఇండ్ల పట్టాలు గతంలో ఇవ్వని వారికి ఇండ్ల పట్టాలు అందజేయాలని ,మహేంద్ర హిల్స్ లోని సర్వేనెంబర్ 84/ఎ గల ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలని వినతి పత్రంలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని తహసిల్దార్కు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రామ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతురావు, చిందం శ్రీనివాస్, సర్వే

నరేష్, సర్వేష్ యాదవ్, సతీష్, బాలకృష్ణ, ఉపేందర్, గణేష్, ఓమ్ రాజ్, శివ కుమార్, శ్యామ్, నవీన్, సుధీర్, శోభ, ప్రమీల, జయమ్మ, ఉమ, పరిమళ, నాయకులు , కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకై స్నేక్స్ సొసైటీ ముందడుగు

- **సొసైటీ ఆధ్వర్యంలో 225 కిలోమీటర్ల పాడవున కాలినడకన రోడ్డుకిరువైపులా చెట్లు నాటిన వైనం**
- **జోగులాంబ జిల్లా నుండి ప్రారంభమై 12 రోజుల పాటు హైదరాబాదుకు చేరుకున్న సభ్యులు**

కూకట్ పల్లి జులై 03(జనంసాక్షి):

పర్యావరణ పరిరక్షణకై అడవి, నీరు, భూమిపై మొక్కలు నాటి భవిష్యత్ తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండాలని సదుద్దేశంతో వనపర్తి జిల్లాకు చెందిన చీర్ల, కృష్ణసాగర్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో అల్లంపూర్ జోగులాంబ నుంచి హైదరాబాద్ వరకు 255 కిలోమీటర్లు వరకు కాలినడకన హైదరాబాద్కు చేరుకొని రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటారు. జూన్ 22వ తేదీన జోగులాంబ జిల్లాలోని అమ్మవారి ఆలయం నుండి చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ గ్రామాలు స్కూల్లలో తిరుగుతూ చెట్లు నాటుతూ రోడ్డు మార్గాన ఇరువైపులా గుంతలు తీస్తూ మొక్కలు నాటుతూ విద్యార్థులను ప్రజలను చైతన్య పరుస్తూ బుధవారం హైదరాబాద్కు చేరుకున్నారు. మొత్తం నాలుగు జిల్లాలయిన గద్వాల, వనపర్తి ,మహబూబ్నగర్ ,రంగారెడ్డి లను కలుపుకొని సాగర్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు చీర్ల కృష్ణసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు మంచి వాతావరణం జీవించాలని పర్యావరణ పరిరక్షణ చేపట్టి ఇంటిదగ్గర మొక్కలు నాటుకోవాలని భూమి గాలి నీళ్లను ప్రకృతిని కాపాడాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి కూడా మంచి గాలి కావాలనీ మంచి వాతావరణ ఉండాలని కోరుకునే వాళ్లే తప్ప చెట్లు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దామని ఆలోచన మాత్రం చేయరన్నారు. నిద్ర వ్యవస్థలో ఉన్న యువతను మేలుకొలుపుతూ కార్యక్రమాన్ని సాగిస్తున్నాననీ నేను చేపట్టిన ఈ పాదయాత్రకు ఊరూరా వివిధ శాఖల్లోని పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, విద్యావంతులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఘన స్వాగతం పలుకుతూ నాకు మద్దతుగా చెట్లను నాటి సంఘీభావం తెలియజేశారన్నారు. ఇప్పటివరకు మేము నాటిన మొక్కలు గద్వాల 200 మొక్కలు వనపర్తి 161 మహబూబ్నగర్ 100 రంగారెడ్డి 100 స్వచ్ఛందంగా తెచ్చిన మొక్కలు 72 మొత్తం 633 మొక్కలు నాటడం జరిగిందనీ కృష్ణ సాగర్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన బంగారు అనిల్ ,తిరుమల మహేష్ మారం బాలేశ్వరయ్య , బాలకృష్ణ, రాష్ట్ర సగర సంఘం నాయకులు ఆర్.బి ఆంజనేయులు సాగర్, మర్క సురేష్, సాయి ప్రనిల్ చంద్, చీర్ల గోవర్ధన్, జనార్ధన్, మహేశ్వర్ శివ వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ శాఖ డాక్టర్ మురళీధర్, గోనూరు యాదగిరి, మీషేక్. శ్యామ్ అఖిలభారత అయ్యప్ప దీక్ష జాతీయ అధ్యక్షులు రాదేష్ పాండే గురు, జద్దర్ల చంద్రయ్య, తోట రెడ్డి, చిట్యాల నరేందలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

డైలాగ్ ఇన్ ది డార్క్ టీ-హబ్‌ని నిర్వహిస్తున్న ఫ్రీడమ్

ఖైరతాబాద్, జూలై 03 (జనం సాక్షి) :

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వంకు చెందిన టి-హబ్ సహకారంతో జూలై 3 నుండి 6 జూలై 2024 వరకు టి- హబ్, హైదరాబాద్‌లో 'డైలాగ్ ఇన్ ది డార్క్' ప్రదర్శనను నిర్వహించనున్నట్లు ఫ్రీడమ్ హెల్తీ కు కింగ్ ఆయిల్స్ తయారీదారులు, జెమిని, ఎడిబు ల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, గ్రూప్ వైస్ ప్రెసి డెంట్ అక్షయ్ చౌదరి వెల్లడించారు. జెమిని, ఎడి బుల్స్, ఫ్యాట్స్ ఇండియా సీనియర్ మేనేజ్‌మెం ట్‌తో పాటు టి-హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) మహంకాళి శ్రీనివాస్ రావు(ఎంఎస్ఆర్) సమక్షంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణి జ్యం(ఐ అండ్‌సి), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి) శాఖల ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ (ఐఏఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లా డుతూ ప్రత్యేకమైన వైవిధ్యం, సమానత్వం, చేరిక కార్యక్రమం ద్వారా దివ్యాంగుల సామర్థ్యాల గురిం చి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుం దన్నారు.

శానిటేషన్‌పై ఆకస్మికంగా తనిఖీ చేసిన జిహెచ్ఎంసి కమిషనర్

హైదరాబాద్ సిటీ, జూలై 03(జనంసాక్షి):

జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట నగరంలో పలు ప్రాంతాల్లో శానిటేషన్ పరిశీలన చేయుటకు బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణగూడ క్రాస్ రోడ్ వద్ద శానిటేషన్ పై ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ నిర్మించిన మార్కెట్ గదులను కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జోనల్ కమీషనర్ ను ఆదేశించారు. శంకర్ మట్ వద్ద రాంకీ ఆర్ఎఫ్‌సీ వెహికిల్ డ్రైవర్‌తో కమిషనర్ మాట్లాడి చెత్త తరలింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ విద్యార్థితో మాట్లాడుతూ..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, చెత్తను స్వచ్ఛ ఆటో లకు అందించే విధంగా తోటి విద్యార్థులకు అవగాహన కల్పించి స్వచ్ఛ హైదరాబాద్ సాధనకు కృషి చేసే విధంగా ప్రయత్నించాలని కమిషనర్ విద్యార్థినికి వివరించారు. కమిషనర్ వెంట శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవి కిరణ్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి జులై 03(జనంసాక్షి):

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని వార్డు ఆఫీస్ ను సందర్శించి, సిబ్బందితో మాట్లాడి, వార్డ్ ఆఫీస్ కార్యకలాపాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరెంట్ మరియు గ్యాస్ సంబంధించిన పథకాల లబ్ది కోసం ప్రజలు ఎక్కువుగా వస్తున్నారని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు మరియు దరఖాస్తు చేసుకున్న కానీ ఆన్ లైన్ అవ్వక లబ్ది పొందని వారు నిత్యం వార్డ్ ఆఫీస్ కు వస్తున్నారని అన్నారు. ఈ విషయంన్ని సంబంధిత అధికారుల దృష్టుకి తీసుకువెళ్లి అర్హులై ఉండి కూడా లబ్ది పొందని వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ ఆపారేటర్ పద్మావతి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- **కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు ప్రత్యేకగుర్తింపు**
- **మహిళలకు వడ్డలేని సూమారు రూ. 10 లక్షల వరకు రుణాలు**
- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

తాండూరు జులై 3(జనంసాక్షి)

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది ఎస్సీ మహిళకు ఉచిత కుట్టు మిషన్లు సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టుదలతో అనుకున్నది సాదిచలేనిది లేదన్నారు. మహిళలకు వడ్డలేని సూమారు రూ. 10లక్షలవరకు రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. సోంత ఉపాధి నిర్ణయం అబినందనియ మన్నారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దఫిట వేయడం జరిగిందన్నారు. మహిళలు స్వయంగా ఎదగడానికి రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. మీసేవకేంద్రాలు కూడా మహిళలకు

ముందు ప్రాదాన్యత ఇస్తామన్నారు. మహిళలలో దాగిఉన్న నైపుణ్యాలను వేలికి తీయాలన్నారు. మహిళలు సోంతనిర్ణయం తీసుకుని ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, కౌన్సిలర్‌లు బాంబీనా, నిరజా బాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ ,ప్రవీణ్, రాము, వెంకన్నగౌడ్ ,పట్టణ అధ్యక్షులు అబిబ్ లాల, నాయకులు రావుఫ్, సాయి పూర్ నర్సింలు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఎడి బాబు మోస్సేస్, ఎస్.ఆర్‌డిఎస్ ప్రజేక్ట్ మేనేజర్, సిఈఓ వేణుగోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ సాయప్ప, ఎంఎస్ ప్రదీప్, మణీక్ లాల్ తదితరులు ఉన్నారు.

మహిళపై సామూహిక అత్యాచారం

మియాపూర్‌లో కేసు నమోదు

శేరిలింగంపల్లి, జూలై 03 (జనంసాక్షి) :

బతుకుతెరువు నిమిత్తం పొట్ట చేత పట్టుకొని ఓ రియల్ ఎస్టేట్ సంస్థను సంప్రదించిన పాపానికి ఓ మహిళ సామూహిక అత్యాచారానికి గురైన సంఘటన నగరంలో సంచలనంగా మారింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం కేసు నమోదయ్యింది. మియాపూర్ ఎస్సెచ్ఓ తెలిపిన వివరాల ప్రకారం... ఓ మహిళ బ్రతుకుతెరువు కోసం ఉద్యోగాన్ని వెతుక్కుంటూ మియాపూర్ కు చేరుకొని 'సన్ సిటి' ప్రాజెక్టులో సేల్స్ ఉమెన్ గా విధులు నిర్వర్తించడానికి సిద్ధపడింది. ఈ తరుణంలో అక్కడ ఎగ్జిక్యూటివ్ లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్ లు జూన్ 30వ తేదీన యాదాద్రిలో తమ కంపెనీలో ఇంటర్వ్యూ ఉందని, మధ్యాహ్నం యాదాద్రి కి వెళ్దామని చెప్పి ఆమెను తమ కారులో తీసుకువెళ్లారు. రాత్రి 9 గంటల వరకు అక్కడే ఉండిపోయిన సదరు మహిళ, సంగారెడ్డి జనార్దన్ మియాపూర్ కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో రాత్రి 10:30 సమయంలో మార్గమధ్యంలో రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న ఆ భవనం వద్ద కారు ఆపి ఇంజన్ లో సమస్యలు ఏర్పడ్డాయని, ఏదైనా తినేసి వెళ్దామని చెప్పి ఆ మహిళను అడగగా ఆడ తనకేమీ వద్దు ఇంటికి త్వరగా వెళ్దామని చెప్పడంతో... కనీసం కూల్ డ్రింక్, కొంత స్వీట్ ఐనా తినమని బలవంతంగా ఆమెకు అందజేయడంతో తప్పని పరిస్థితుల్లో వాటిని సేవించడం జరిగింది. అనంతరం మత్తులోకి జారుకున్న మహిళపై జనార్ధన్, సంగారెడ్డి అత్యాచారానికి పాల్పడి జూలై 1వ తేదీ తెల్లవారుజామున ఆమెను మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్ వద్ద వదిలేసి వెళ్లిపోవడం జరిగింది. కాగా బాధితురాలు ఫిర్యాదు మేరకు జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు ఎందుకులే ఇరువురిని అదుపులోకి తీసుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహిళల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్వాడ మండలంలోని, 14 గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగానే మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ మొదలు పాఠశాల భవనాల నిర్మాణాలను కూడా అప్పగిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకానికి పెళ్లి అయిన నెలలోపే అప్లైన్లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని, ఎలాంటి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించ వద్దన్నారు. ఆడ కూతురు పెళ్లి చేసిన ఏ తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకానికి ఏలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి, లబ్దిదారులందరికి కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అందించడం జరిగిందని, ఈ రోజు చెక్కులు తీసుకున్న అందరి పెదాలపై చిరునవ్వు కనిపిస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం లో మాదిరిగా,

కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎక్కడా కమీషన్ల సంస్కృతి లేదని, ఏ సంక్షేమ పథకానికి చిల్లి గవ్వ ఏ అధికారికి, ఏ నాయకుడికి ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన తొలి రోజే మేము పాలకులం కాదు సేవకులం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మేము పేద, బడుగు బలహీన వర్గాల వారికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల తాహసిల్దార్ కిష్టానాయక్, హన్వాడ ఎంపిటిసి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య, నాయకులు బి సుధాకర్ రెడ్డి, మారే పల్లి సురేందర్ రెడ్డి, నవనీత, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో కలిసి పనిచేద్దాం

ఇవిడియం కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ సిటీ, జూలై 03 (జనంసాక్షి)

వర్షాకాలం వేళ ఇవిడియం విభాగం మరియు పోలీసులు సమన్వయంతో పని చేసి నగరంలో వర్షం నిలువకుండా తగు చర్యలు తీసుకుందామని జీహెచ్ఎంసీ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిషనర్ తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నగరంలో వర్షం నీరు రోడ్లపై నిలిచిపోకుండా ముందస్తు జాగ్రత్త పడేందుకు ఇవిడియం కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌తో పాటు ట్రై కమిషనరెట్ల (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ)పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా అధిక వర్షపాతం నమోదైనప్పుడు అక్రమణలకు గురైన ప్రాంతాలలో పాటు, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలువ కుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెట్టే విధంగా ఫుట్ పాట్ లపై ఆక్రమణ చేసి వ్యాపారాలు నిర్వహించుకునే వారిని తొలగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం చర్చించడంతో పాటు ట్రాఫిక్ అధికారులు తమ పరిధిలోని ప్రధాన వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి వరద నీటి త్వరగా తరలించే మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ అధికారులకు తెలియజేసారు.

వికలాంగులకు 600పెన్సన్ పెంచాలి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 03 (జనంసాక్షి)

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వృద్ధులకు, వితంతువులకు 4వేలు వికలాంగులకు 6వేలు పెన్షన్ పెంచుతామని, మేనిఫెస్టోలో పేర్కొంది. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతుంది. పెన్షన్ పెంపు కోసం లబ్ది దారులు ఎదురు చూస్తున్నారన్ని ఎన్పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్ అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్‌డి) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలక్టర్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చేది 300, మూడువందలతో వికలాంగులు ఏ విధంగా బ్రతుకుతారు. 300 పెన్సన్ 3 వేలకు

పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. అసెంబ్లీ ఎలక్షన్‌కు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే పెన్షన్ పెంచుతాము. వృద్ధులకు, వితంతువులకు 4000 వికలాంగులకు 6000 అని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. హామీ ప్రకారం, వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల, బ్యాక్‌లగ్ పోస్టులు గుర్తించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించే విధంగా, చర్యలు తీసుకోవాలని, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ కోసం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిఆర్ఓ మెమోరడం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి మల్లేష్, విజయలక్ష్మి, రమేష్, షైన్ బేగం, నవ్యా, భాను, బ్రహ్మయ్య, కోటయ్య, మన్నాన్, చంద్రయ్య, సుల్తాన్ రమేష్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత దేశ భవిష్యత్తు నీదే

వీపనగండ్ల జులై 3 (జనం సాక్షి)

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శ్రీ లక్ష్మీ వికాస్ రూరల్ డెవలప్మెంట్ సేవా సంస్థ చైర్మన్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ యువతకు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకుండా మంచి భవిష్యత్తు కొరకు ఉన్నతమైన చదువుల కొరకు మత్తును వీడాలని వారు అన్నారు డ్రగ్స్,గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. పోలీస్ యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
04 జూలై 2024

మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఐసియు, పురుషుల, స్త్రీల శస్త్ర చికిత్స వార్డ్, ఇంజెక్షన్ వార్డ్, దంత విభాగం, అల్ట్రా సౌండ్ స్కానింగ్ రూం, సెంట్రల్ లేబరెటరీ, డీ ఆడి క్షన్ సెంటర్, గైనకాలజీ విభాగం, వార్డలను పరిశీలించారు. ఆసుపత్రి లో డాక్టర్ తో, రోగులతో ఆమె మాట్లాడారు. ఆసుపత్రి లో విధులు నిర్వర్తించే డాక్టర్ లు, వైద్య సిబ్బంది హాజరు, మానిటరింగ్ ఎలా చేస్తున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ విధానం ద్వారా డాక్టర్ లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది హాజరు నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ కు ఆయన వివరించారు. డీ అడిక్షన్ సెంటర్‌లో సైకి యాట్రి విభాగం లో డాక్టర్ లు, సిబ్బంది గురించి, ఇక్కడ ఎటువంటి కేసులు వస్తాయని తెలుసుకున్నారు. గైనకాలజీ విభాగంలో రోజు ఎంత మంది వస్తున్నారని, ఎటువంటి కేసులు వస్తున్నాయని, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు. నేరుగా వచ్చే రోగులతో పాటు, పిహెచ్‌సి, సిహెచ్‌సి నుండి రెఫర్ చేసిన కేసులు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం 450 బెడ్‌లు ఉన్నాయని , రోగుల సంఖ్య పెరిగినందున పారిశుధ్య, సెక్యూరిటీ సిబ్బంది సంఖ్య పెంచాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, గైనాకాలజీ హెడ్ డాక్టర్ రాధ, అర్ఎంఓలు డాక్టర్ దుర్గ, డాక్టర్ శిరీష, డాక్టర్ భాస్కర్ నాయక్, సిహెచ్ఓ రాము నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాదత్ అలీ తదితరులున్నారు.

రాజకీయాలు శాశ్వతం కాదు

రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ జూలై 03 (జనంసాక్షి):

రాజకీయాలు ఎప్పటికి శాశ్వతం కాదు ప్రజా సమస్యలే ధ్యేయంగా ప్రతి నాయకుడు పని చేసి ప్రజల మన్ననలు పొందాలని మంత్రి అన్నారు. బుధవారం కోహెడ ఎంపిపి, ఎంపిటిసీల పదవి విరమణ, వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కార్యక్రమం నిర్వహించిన అనంతరం మండల పరిషత్ సభ్యులకు ఘణ సత్కారం చేశారు. ప్రజా జీవితంలో 5 సంవత్సరాలు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసిలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..రాజకీయాలు, ప్రజా జీవితంలో ఏది శాశ్వతం కాదు. ఐదు సంవత్సరాలు ఎంపిటిసిలుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా కొన్ని కార్యక్రమాలు చేశారు. కొన్ని చేయకపోవచ్చు అని అన్నారు. గ్యాస్ సబ్సిడీ రావడం లేదని ఎంపిపి అడుగగా అది నిరంతర ప్రక్రియ అని అన్నారు. త్వరలో దానిపై సమగ్ర విచారణ చేసి పరిష్కరిస్తామని అన్నారు. అలాగే సింగరాయ జాతర నిర్వహణపై త్వరలోనే అధికారులతో సమీక్ష చేసి నిర్ణయం తీసుకుంటారని మంత్రి అన్నారు. మీరు స్థానిక సంస్థలకు సంబంధించి పని చేయాలని తపనతో వచ్చారని మంత్రి అన్నారు. దేశం మొత్తం స్థానిక సంస్థలకు సంబంధించి హక్కులు ,బాధ్యతలు హరింపబడ్డాయని మంత్రి అన్నారు. చట్ట సభల్లో కేటాయించబడ్డ నిధులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చేరవేసే వేదిక ఇది అని అభిప్రాయ పడ్డారు. ఎన్నికల్లో మనం పని చేసిన దానికి అది నిదర్శనంగా ఉంటుందని అన్నారు. కష్టపడిన వారందరికీ మళ్ళీ అవకాశాలు వస్తాయని వాటిని మీరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండాకాలంలో ఎక్కడ నీటి సమస్య ఉండదని మూడున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యేలా చేశానని అన్నారు.నాకు మంత్రులతో ఉన్న సాన్నిహిత్యంతో అన్ని పనులు చేయాలని కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తంగళ్లపల్లిలో నాలుగు గురుకులాలు ఒకే దగ్గర ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఉండేలా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగరాజు శ్యామల-మధుసూదన్ రావు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపిటిసీలు, పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, జిల్లా నాయకులు బస్వరాజు శంకర్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ లు శెట్టి సుధాకర్, నాయకులు బోయిని జయరాజు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సోషల్ మీడియా ఇంచార్జ్ మహ్మద్ రఫీ, యాత్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకే నూతన చట్టాలు

జడ్పి సీఈఓ యాదయ్య

వనపర్తి బ్యూరో జులై 03 (జనంసాక్షి)

కేంద్ర ప్రభుత్వం సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మూడు నూతన క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చిందని జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య అన్నారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత బృందం(ఉమేన్ హబ్) ఆధ్వర్యంలో వనపర్తిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా మూడు క్రిమినల్ చట్టాలను రూపొందించారని వివరించారు. న్యాయ నిపుణులు, మేధావులు, విద్యావంతులు, యువత వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి. కృష్ణయ్య నూతనంగా రూపుదిద్దుకున్న చట్టాల గురించి వివరించారు. మహిళలను కాపాడతామని, చట్టాలను ఉపయోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రామామహేశ్వరరెడ్డి, మహిళా సాధికారత బృందం ప్రతినిధులు శ్రీవాణి, సలోని, సుమ, కార్యాలయం సిబ్బంది సునీత, భానుప్రసాద్, లక్ష్మారెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

జెడ్పీ చైర్మన్ వనజ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో ఈ సారి నిర్ణయించిన వన మహోత్సవం లక్ష్యాన్ని చేరుకోవాలి నారాయణపేట జెడ్పీ చైర్మన్ వనజ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ కె వనజ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన రెండవ స్టాండింగ్ కమిటీ గ్రామీణ అభివృద్ధి నాల్గవ స్టాండింగ్ కమిటీ విద్య మరియు వైద్య సేవలు సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా 12 లక్షల మొక్కలను లక్ష్యంగా పెట్టుకున్నందున వాటిని నాటి సంరక్షించాలని, డిఆర్డిఏ పిడిని చైర్పర్సన్ కోరారు. మిషన్ భగీరథలో భాగంగా ఇంకా మిగిలిపోయిన పనులనుపూర్తి చేయాలని ఆదేశించారు. మూడవ స్థాయి సంఘం వ్యవసాయం సమావేశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గౌని సురేఖ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయం పశుసంవర్ధక, అటవీ, మత్స శాఖ, భూగర్భజన శాఖలకు సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది. మధ్యాహ్నం జరిగిన నాలుగవ స్థాయి సంఘ సమావేశం విద్య, వైద్య స్థాయి సంఘానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ అధ్యక్షత వహించారు,ఈ సమావేశంలో చైర్పర్సన్ మన ఊరు మనబడి కార్యక్ర మంలో భాగంగా మొదటి విడిత 158 పాటశాలల్లో ఇంకా పూర్తి కాని 76 పాటశాల పనులనును ఆగస్టు నెలాఖరులోగా పూర్తిచేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు, కేజీబీవీలో, పాఠశాలలో శుభ్రమైన త్రాగునీరు, పారిశుధ్యం లోపాలు లేకుండా చూసుకో వాలని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశిం చారు. ఆరోగ్యశాఖ విషయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపిని పెంచాలని, పల్లె దవఖానాలో ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, జిల్లా పరిషత్ సీఈవో రాజేశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే స్త్రీ మరియు శిశు సంక్షేమ ఐదవ స్థాయి సమావేశం సర్వ జడ్పిటిసి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నారాయణపేట జడ్పిటిసి అంజలి, ఊట్కూర్ జెడ్పిటిసి అశోక్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

కొత్త రెవిన్యూ చట్టాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలి

దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం డిమాండ్

వనపర్తి, జూలై 03 (జనంసాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న కొత్త రెవిన్యూ చట్టాలను శాస్త్రీయంగా ఉండే విధంగా చూడాలని తెలంగాణ దస్తావేజుల లేఖరుల సంక్షేమ సంఘం శేక్ జహంగీర్, జిల్లా అద్యక్షుడు కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక దస్తావేజు సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన ధరణి ద్వారా సర్వే నెంబర్లలో మార్పు, విస్తీర్ణం లో మార్పు, అలాగే ఒకరి పేరు ఉన్న సర్వే నెంబర్ వేరొకరి పేరు మీద ఉండడం, ధరణి కంటే ముందు పాత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేయించుకున్న భూమి స్వాధీనతా నకలు దస్తావేజులు, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ స్వాధీనపు దస్తావేజు వంటివి ఏవి కూడా అమలు కాక ఎన్నో తప్పులు జరిగాయని అన్నారు. ఎంతో విలువైన భూములు, ఆస్తులకు సంబంధించిన చట్టాల అమలు చేసేటప్పుడు ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతాయనే విషయాలను అధ్యయనం చేయాలని కోరారు .దీని వల్ల ప్రజలకు ఎంతవరకు పారదర్శకంగా న్యాయం జరుగుతుందనేది ఆలోచన చేసి పాలకులు చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనాలోచిత నిర్ణయాల వల్ల ఇబ్బందులు, సమస్యలు ఎదురయ్యేది సామాన్య ప్రజలకేనని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి సమస్యల వల్ల బాధపడుతున్న బాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని గతంలో ధరణి ప్రవేశపెట్టినప్పుడు ప్రజలకు సౌకర్యం అయ్యే దస్తావేజుల మోడల్స్ లేకపోవడం వల్ల నేటికీ కూడా వీలునామా దస్తావేజులు, జిపిఏ దస్తావేజులు, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం జిపిఏ దస్తావేజులు పారదర్శకంగా అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రెవెన్యూ చట్టం, ధరణి వల్ల ప్రజలకు ఎలాంటి లాభం జరగలేదని, కనీసం ఈ ప్రభుత్వమే ప్రవేశపెట్టబోయే కొత్త రెవిన్యూ చట్టాన్ని ప్రజలకు న్యాయం జరిగేలా అన్ని రకాల సౌకర్యాలు, అన్ని రకాల దస్తావేజులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ధరణి చట్టాన్ని అమలు చేసేటప్పుడు డాక్యుమెంట్ రైటర్లను భాగస్వాములు చేయాలని, వారికి లైసెన్సులు జారీ చేయాలని కోరారు. సమావేశంలో వనపర్తి జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ జిల్లా ప్రధాన కార్యదర్శి కే .కృష్ణ గౌడ్, జయరాం, అమర్నాథ్ రెడ్డి, సురేష్, కళ్యాణ్ రంగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు

వార్డ్ ఆఫీసర్లు కృషి చేయాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు వార్డు ఆఫీసర్స్ కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పురపాలక సంఘం కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్ తో జరిగిన రివ్యూ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డు ఆఫీసర్ విధిగా తమతమ వార్డు లోని ప్రతి ఇంటిని సందర్శించాలని, ప్రతి ఇంటికి సంబంధించిన కనీస సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి వార్డు లో ఉన్న సమస్యకు ఆ యొక్క వార్డు ఆఫీసర్ పూర్తిగా అవగాహన కలిగి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రజలకు ఉన్న సమస్యకు సంబంధించి తొలి ఫోన్ కాల్ వార్డు ఆఫీసర్స్ కే రావాలని, వార్డు ఆఫీసర్స్ దృష్టికి వచ్చిన సమస్యలు మున్సిపల్ చైర్మన్‌కు, కమీషనర్ కు తెలియజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లోనే మహబూబ్ నగర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిల్పాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 260 కోట్ల తో సిసి రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ కోసం టెండర్లు పూర్తి కాగా, 600 కోట్ల తో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రజలకు కలిగే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు మున్సిపాలిటీ కోసం 24/7 ఒక కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కమీషనర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సేవ చేయాలని, టౌన్ ప్లాన్ విషయంలో చాలా కాంప్లేంట్స్ వస్తున్నాయని వాటిమీద తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వార్డు ఆఫీసర్స్‌కు సూచించారు. హరిత హారం సందర్భంగా విద్యార్థుల చేత వారి తల్లి పేరున కనీసం ఒక్క మొక్కను నాటించాలని ఆయన సూచించారు. కనీసం ప్రతి ఒక్క వార్డులో వెయ్యి మొక్కలు నాటించాలని ఆయన సూచించారు. హరిత హారం సందర్భంగా 1 లక్ష మొక్కలు నాటాలని లక్ష్యంగా చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, వార్డు ఆఫీసర్స్ మరియు అధికారులు పాల్గొన్నారు.

కాలుష్య వెదజల్లుతున్న కార్మగారం

- **దెబ్బతింటున్న పత్తి పంట**
- **దిగువున ఉన్న చెరువులోకి కాలుష్య నీరు**
- **పట్టించుకొని జిల్లా అధికారులు**

ఝరాసంగం, జులై 3 (జనంసాక్షి)

రసాయన కర్మాగారం యాజమాన్యం పచ్చని పల్లెలను కాలుష్యంతో ముంచెత్తుతున్నాయి.దీన్ని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవరించడంతో కర్మాగార యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. భూగర్భ జలాలు, చెరువులు నీళ్ళు రంగు మారడంతో మూగజీవాలు వాటిని త్రాగడం వల్ల రోగాలబారిన పడుతున్నాయి. ఈ దుస్థితి..ఝరాసంగం మండలం లోని కుప్పానగర్ గ్రామ శివారులోని శ్రీత రసాయన కర్మాగార యాజమాన్యం ప్రతి రోజు కర్మాగారం నుంచి వెదజల్లుతున్న వ్యర్థాల వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఈ కర్మాగారం ప్రధాన రహదారి దగ్గరలో ఉండడంతో వాహనదారులు దుర్వాసన భరించలేక ఆనారోగ్యాల పాలవుతున్నారు. ప్రతి రోజు ఝరాసంగం, రాయికోడ్, తుమ్మన్ పల్లి గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఈ రోడ్డు గుండా జహీరాబాద్ పట్టణంకు వెళ్ళుతుంటారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వదులే వాసన వల్ల తలనొప్పి బాధకు లోనవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఫ్యాక్టరీ చుట్టూ పరిసర ప్రాంతాల్లో రైతులు సాగు చేసుకున్న పత్తి పంట రసాయన వల్ల ఎదగడం లేదని రైతులు వాపోతున్నారు. సమీపంలోని గుండం చెరువులోకి కాలుష్య వ్యర్థాలను వదలడం వల్ల మూగజీవాలు ఆ నీటిని త్రాగడం వల్ల మృత్యువాత పడుతున్నాయి.వ్యవసాయ బోర్లలో నీరు రంగు మారుతున్నాయని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు. రాత్రి వెళ్ళలో ఒకేసారి దుర్వాసన వదలడం వల్ల చిన్న పిల్లలు శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కర్మాగార యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి చేస్తా..!

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

వనపర్తి, జూలై 03(జనంసాక్షి):

వనపర్తి పట్టణంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు నిధులు సాధించి తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జిల్లెల్ల చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం పట్టణంలోని చిట్యాలరోడ్డులోని పలు ప్రాంతాల్లో చిన్నారెడ్డి పర్యటించి రోడ్లను పరిశీలించారు. సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ చింతల హనుమాన్ గుడి లోతట్టు ప్రాంతంలో ఉన్నందున వరద నీరు చేరుతున్నదని అందువల్ల వాగుకు రివిట్ మెంట్ కట్టడానికి ప్రభుత్వం నుంచి నిధులను మంజూరీ చేయిస్తానని అన్నారు. వర్షా కాలం ప్రారంభమైనందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని ప్రజలను కోరారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు లోగా రైతుల 2లక్షల రూపాయలను మాఫీ చేస్తుందని అన్నారు. రైతు భరోసా కింద పంట పెట్టుబడులను విడుదల చేస్తుందని అన్నారు. ఇప్పటికే ఫ్రీబస్సుతో పాటు 500లకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు కరెంటును వినియోగించుకున్న వారి పూర్తి బిల్లులను మాఫీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ బి.కృష్ణ ,మున్సిపల్ కౌన్సిలర్ పరశురాం, కోట్ల రవి, చెన్న రాములు, కోళ్ల వెంకటేష్, మలగుట్ట యాదయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, కమ్మర్ మియా, దయాకర్, రోహిత్, నరసింహ, అక్షయ సత్యం, గోపాల్పేట్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు, వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, మెంటపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

కర్మాగార యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

మల్లికార్జున్, బిజెపి నాయకులు

శ్రీత కర్మాగార యాజమాన్యం వదులుతున్న వ్యర్థాల వల్ల చుట్టూ ప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ కర్మాగార యాజమాన్యం పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోని, ఫ్యాక్టరీ ని ఇక్కడి నుంచి తరిలించాలి. రైతుల సాగు చేసుకున్న పంటలు ఎదగడం లేదు.

వాసన భరించలేక పోతున్నాం

బాశెట్టి, బొరెగావ్

రోడ్డు గుండా ద్విచక్ర వాహనం పై వెళ్ళాలంటే దుర్వాసన భరించలేక పోతున్నాం. ఈ వాసన వల్ల తలనొప్పి వస్తుంది. ఈ కర్మాగారం వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాలు కాలుష్యంతో నిండిపోయాయి. వర్షం కురిసేటప్పుడు రాత్రిలో వాసన ఒకేసారి వదులుతున్నాడు. దీంతో చిన్నారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

ఏసీబీకి పట్టుబడిన గోపాలపేట తహసిల్దార్

వనపర్తి బ్యూరో జులై 03 (జనంసాక్షి)

వనపర్తి జిల్లా గోపాలపేట మండలం జింకల బీడు తాండాకు చెందిన ముడవత్ పాండు దగ్గర బుధవారం సాయంత్రం 8వేల రూపాయలు లంచం తీసుకుంటూ తహసిల్దార్ ఎస్ శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ముడవత్ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ 8 వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో నేరుగా తహసిల్దార్‌కు బాధితుడు లంచం ఇస్తుండగా ముందస్తు పథకం ప్రకారం వలపన్నిన అధికారులు శ్రీనివాసులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.

మహిళా స్వరాజ్య

తెలంగాణ

గురువారం
4 జులై 2024

జనంసాక్షి
www.janamsakshi.org

తుఫాను

"ఒసేయ్ పనికిమాలిన దానా! మన ఇంటా వంటా లేవు ఇలాంటి బుద్ధులు నీకు ఎక్కడినుంచి వచ్చాయే? ఇదంతా నా ఖర్మ. నువ్విలా చేస్తావని తెలిస్తే ఎప్పుడో నీ గొంతు నులిమి చంపేసేదాన్ని. ఇంకోసారి ఆ మాట ఎత్తావంటే చంపేస్తా" అని అరుస్తోంది సావిత్రమ్మ.

"అమ్మా! అంత తప్పు నేనేం చేయలేదమ్మా. నేను సాగర్‌ని ప్రేమించాను అంతే. అది తప్పెలా అవుతుంది?" అంటూ ఎదురు అడిగింది సుధ. "అయినా వాడు నీ స్కూల్ కాదు, కాలేజ్ కాదు. మరి ఎలా కలిశారు మీరిద్దరూ. ఇదంతా ఎప్పుడు జరిగిందే?" అడిగింది సావిత్రమ్మ కొంత కుతూహలంతో.

"మా ఇద్దరిదీ ఒకే కాలేజి కాకపోయినా ఒకే ఊర్లో ఉండే కాలేజి కదమ్మా. రోజూ నేను బస్సులో వెళ్ళేదాన్ని కదా. అతనూ అదే బస్సులో వచ్చేవాడు. అలా పరిచయమైంది మా ఇద్దరికీ. తను మా కాలేజిలోనే చదివాడట అమ్మా. టీచర్స్ అందరూ తనని బ్రెట్ స్టూడెంట్ అని మెచ్చుకుంటారు. అంతేకాక అతను చాలా మంచివాడని కూడా చెప్పారమ్మా మా కాలేజీలో అందరూ". "ప్రేమ గుడ్డిది అంటారు. ప్రేమ ఎప్పుడు ఎలా పుడుతుందో ఎవరికీ తెలియదు. మీ పెంపకంలో పెరిగిన నేను తప్పు చేస్తానంటే నువ్వు నమ్ముతావా అమ్మా! సాగర్ చాలా మంచివాడు. చెడు అలవాట్లేమీ లేవు. తను కూడా నన్ను ఎంతో ప్రాణంగా ప్రేమిస్తున్నాడమ్మా" అంది. "అతను మంచివాడే కావచ్చు, కానీ కులం తక్కువవాడు. మనకి సరిపోడు. అయినా నీ అందానికి, చదువుకి, నువ్వు చేసే ఉద్యోగానికి అంతకన్నా మంచి సంబంధం దొరుకుతుంది. వాడికన్నా గొప్పవాడే వస్తాడు నీ కోసం".

"సాగర్ నా అందం చూసి ప్రేమించలేదమ్మా" అంటూ ఒక్క క్షణం ఆగి "ఏమన్నావు! నా అందానికి, ఉద్యోగానికి అంతకన్నా మంచి సంబంధం దొరుకుతుందా? అంటే ఆ వచ్చినవాళ్ళు కూడా నా అందం, నా ఉద్యోగం చూసే కదా వచ్చేది. అయినా అమ్మా! నేను ఉద్యోగం సంపాదించిందే సాగర్ కోసం, తనని పెళ్ళి చేసుకోవడం కోసం" అంది.

"అంటే ఏమంటావు. ఇంత కష్టపడి నిన్ను చదివించింది, నీకు ఉద్యోగం రావడానికి మేము పడిన శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు కావల్సిందేనా? మమ్మల్ని ఇలా వదిలేసి వెళ్ళిపోవడానికేనా మిమ్మల్ని ఇంత పెద్ద చదువులు చదివించి, ఉద్యోగం చేయాలని కోరుకుంది. తినీ, తినక మీ కోసం కాదటే మేము అన్నీ దాచిపెట్టింది. ఇంతా చేస్తే, చివరికి నువ్వేం చేశావ్, నువ్వేం పెట్టావ్ అని మమ్మల్ని వెక్కిరించటానికా!" అంది సావిత్రమ్మ కటువుగా. "అలా అని నేనట్లేదమ్మా. పెళ్ళయ్యాక మిమ్మల్ని కూడా చూసుకోవడానికి సాగర్ ఒప్పుకున్నాడు. మీకు కావల్సిన సహాయం నేను తప్పకుండా చేస్తాను".

"నీ బోడి సహాయం ఎవరికి కావాలే, మేము బ్రతికి ఉన్నంతవరకు నీ మీద ఆధారపడి ఉండే సమస్యే లేదు". "అమ్మా! ఒక్క మాట అడుగుతాను చెప్పు. అక్కని ఇలాగే మనవాళ్ళు, మంచివాళ్ళు, మంచి సంప్రదాయం అంటూ వాళ్ళకి ఇచ్చి పెళ్ళి చేశావు. అక్క కూడా నా గురించి ఆలోచించి, కట్నం లేకుండా చేసుకుంటా అన్నాడని, ఇంటికి వచ్చిన సంబంధం కాదనలేక ఆ పెళ్ళికి ఒప్పుకుంది. అంతేకానీ, ఆ పెళ్ళి తర్వాత ఒక్కరోజైనా అక్క సంతోషంగా ఉండటం చూశావా. ఎప్పుడూ మడి, దడి, ఆచారం అంటూ గుళ్ళకు తిప్పటం, ఇంట్లో దాంతో వెట్టిచాకిరీ చేయించటం తప్ప ఒక్క సరదా లేదు, షికారు లేదు. పెళ్ళైన రెండేళ్ళకే పిల్లలు పుట్టటం లేదని, దాంతో అన్ని నోములు, పూజలు చేయిస్తున్నారు వాళ్ళ అత్తామామలు. పెళ్ళయి కనీసం రెండు, మూడేళ్ళయినా వాళ్ళని సంతోషంగా ఉండనివ్వరా అమ్మా! ఇప్పుడు నా పరిస్థితి కూడా అలాగే అవ్వాలా అమ్మా? నన్ను కూడా అక్కలాగే బాధపడమంటావా? " అని బాధగా అడిగింది సుధ.

సుధ తన అక్క గురించి చెప్పగానే సావిత్రమ్మ ఏమీ మాట్లాడలేకపోయింది. ఒక్క క్షణం నీరుగారిపోయింది. కాసేపట్లో తేరుకుని మళ్ళీ ఇలా అంది. "అక్కని ఇచ్చేటప్పుడు అది తెలిసినవాళ్ళు తెచ్చిన సంబంధమే కదా అని, ఈడు జోడు బాగా కుదిరిందని, పైగా మనవాళ్ళే అని ఆలోచించాను కానీ వాళ్ళు ఇలా చేస్తారని ఎవరికి తెలుసే. అందుకే నీ పెళ్ళి మాత్రం నాకు నచ్చిన వాడితో, నేను చూపించిన వాడితోనే జరుగుతుంది."

"ఇంత చెప్పినా కూడా నీకు అర్థం కాలేదా అమ్మా! నేను సాగర్‌ని తప్ప ఇంకెవరినీ పెళ్ళి చేసుకోను. చావన్నైనా చస్తాను కానీ నువ్వు తెచ్చిన వాడిని చేసుకోను గాక చేసుకోను. నాకు సాగరే కావాలి". "నిన్ను ఇన్నేళ్ళు కని పెంచిన మాకన్నా వాడే ఎక్కువై పోయాడా నీకు? వాడు ఏ మందో, మాకో పెట్టి ఉంటాడు నీకు. అందుకే ఇలా మాట్లాడుతున్నావు" "అమ్మా! తనను ఏమీ అనకు. తనకు అలాంటి అవసరమేమీ లేదు. నా ఇష్టపూర్వకంగానే తనను పెళ్ళి చేసుకోవటానికి ఒప్పుకున్నాను. నేను అతన్ని ప్రేమించాను. తను ముందే ఊహించాడు, మీరు ఒప్పుకోరని. అయినా నేను మిమ్మల్ని ఒప్పిస్తానని చెప్పాను తనకి."“ఓహో ఇదంతా నీ పనేనా అయితే, అంతేలే 'మన బంగారం మంచిదైతే ఎవర్నీ ఏమీ అనుకోవాల్సిన అవసరం ఉండదు' అన్నట్టు నా పెంపకం అలా ఏడ్చింది మరి. మా తలరాత అలా రాసిపెట్టి ఉందేమో. ఇదిగో చూడు, నేను మాత్రం మీ పెళ్ళికి ససేమిరా ఒప్పుకోను. మేము కావాలో, అతను కావాలో తేల్చుకో. ఒకవేళ మేమే కావాలనుకుంటే అతన్ని మర్చిపోయి, మేము చూపించినతన్ని పెళ్ళి చేసుకో. కాదు వాడే కావాలి అంటావా, ఇదిగో ఈ విషం మా మొహాన కొట్టి నువ్వు వెళ్ళిపో. నువ్వు ఇవ్వకపోయినా, నువ్వు వాడితో అలా వెళ్ళగానే నేను, మీ నాన్న విషం తాగి చనిపోతాం. అప్పుడు నిన్ను అడిగేవాడు ఉండడు."

ఇంతలో ఆమె భర్త "ఒసేయ్ మొద్దూ! నీకోసమేనే ఇదంతా చేసింది. నిన్ను ఒప్పించటం కోసమే సుధ ఈ పని చేసింది. లేదంటే నువ్వు మామూలుగా ఒప్పుకునే ఘటానివా చెప్పు. ఎంతసేపూ నీ చాదస్తం నీదే కానీ, పిల్లల మనసును అర్థం చేసుకున్నావా? ఈ కాలంలో కూడా కులాలు, మతాలు ఎవరు పట్టించుకుంటారు చెప్పు?" అన్నాడు. అక్కడ జరుగుతున్నదేమీ అర్థం కాక సావిత్రి "ఏంటండీ మీరు మాట్లాడేది" అంది. "నాకు ఇదంతా ముందే తెలుసు సావిత్రీ. సుద నాతో ముందే చెప్పింది. సాగర్ గురించీ, వాళ్ళ ప్రేమ గురించీ. నేను ఒప్పుకున్న తర్వాతే అది సాగర్‌కి కూడా తన ప్రేమ విషయం చెప్పింది. వాళ్ళ పెళ్ళికి నేను ఎప్పుడో ఒప్పుకున్నాను. నీ మాట కోసమే అది ఇన్నాళ్ళూ ఎదురుచూసింది కూడా. నిన్ను ఒప్పించడానికే ఇదంతా ప్లాన్ చేసింది. నువ్వు కూడా ఒప్పుకున్నావు. కాకపోతే ఇంతవరకూ వచ్చింది." "అవునా! మరి అంత రిస్క్ చేయాలా దానికోసం. ఒకవేళ ఏద్కెనా అయితే, మన పరిస్థితి ఏంటండీ%%" అని బాధపడిరది సావిత్రి. "ఎందుకవుతుందే పిచ్చిమొహమా! అది నిజమైన విషం కాదు, మామూలు మందు అంతే." "మరి డాక్టర్, హాస్పిటల్%% ఇదంతా ఏమిటండీ" అనడిగింది ఆశ్చర్యపోతూ.

"ఈ డాక్టర్ మనకు తెలిసినావిడే కదమ్మా! నేను మేనేజ్ చేశానులే" అంది సుధ. సుధ కోలుకోగానే సాగర్ తల్లిదండ్రులతో మాట్లాడి వాళ్ళ పెళ్ళికి ముహూర్తం నిర్ణయించారు. ప్రళయం తర్వాత వచ్చిన ప్రశాంతత అంటే ఇదేనేమో. ఇప్పుడు సావిత్రమ్మ మనసు ఎంతో తేలికగా ఉంది. తను ఇష్టపడిరది కదా అని సుధని వేరే కులం అబ్బాయికి ఇచ్చి ఎలా చేస్తున్నావని సావిత్రమ్మని ఎందరో ఎన్నో రకాలుగా అడిగారు. వాళ్ళందరికీ నవ్వుతూ ఒకటే సమాధానం చెప్పింది సావిత్రమ్మ "మనిషి ప్రాణంకన్నా ఈ కులాలు, మతాలు ఎక్కువ కాదు కదా! అయినా ఈ రోజుల్లో ఇవన్నీ ఎవరు చూస్తున్నారు చెప్పండి." సుధ పూర్తిగా కోలుకున్నాక, సుధ, సాగర్‌ల పెళ్ళి కన్నుల విందుగా జరిగింది.

ఆకాశంలో ఆమె ఎక్కడ?



హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలోని వెనుకబడిన సనాతన సాంప్రదాయాలుగల చదువుకున్న సంపన్న వర్గాలు ఈ దురాగతములో ముందుస్థాయిలో వున్నాయి. చండీగఢ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చి, కెనడియన్ స్టడీస్ ఫర్ గ్లోబల్ హెల్త్ రిసెర్చి మరియు ముంబాయి ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్‌ల సంయుక్త సర్వేల ప్రకారం మరియు 1991-2011ల మధ్యకాల జనాభాల గణాంకాల వివరాల ప్రకారం 1990-2005 సంవత్సరాల మధ్యన జరిగిన 2.5 లక్షల ఆడశిశు హత్యల రికార్డులను పరిశీలించగా, అత్యధికంగా చదువుకున్న సంపన్న వర్గాలవారే ముందస్తు లింగ నిర్ధారణ పరిజ్ఞానంతో, ఆడ శిశుపిండాల హత్యలకు పాల్పడుతున్నట్లు తేలింది. వీరి లెక్కల ప్రకారం 1980-2010 మధ్యకాలంలో దేశవ్యాపితంగా 12.1 మిలియన్ల (ఒక కోటి 20 లక్షలకు పైగా) ఆడ పిండాలుగా గుర్తించి గర్భస్రావాలు చేయించడం జరిగిందని పేర్కొనడం జరిగింది. ఈ ఆడపిండాలను గుర్తించి గర్భస్రావాలు చేయించడమనేది 1980కి ముందు అసలు లేనేలేదని (అల్ట్రాసౌండ్ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో) 1980 వరకు ఇవి 2 మిలియన్లు జరుగగా, 2010 నాటికి ఈ సంఖ్య 6 మిలియన్లకు చేరుకుందని తెలిపాయి. బీహారు రాష్ట్రాలలో ముందుండే బీహారు కూడా వ్యవసాయికంగా అభివృద్ధి చెంది సంపన్నంగా వున్న హర్యానా, పంజాబ్‌ల కన్నా, సాంకేతికంగా, పరిశ్రమల పరంగా ముందున్న మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్‌లకన్నా ఆడ పిండాల హత్యలలో నాగరికంగా వుంది. పంజాబ్, హర్యానాలలో కూడా, హరిజనులలో ఈ మూఢాచారం తక్కువగా వుండగా హరిజనేతరులలో అధికంగా వున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం జాతీయ సరాసరి 927 ఆడశిశువులకుగాను హరిజనులలో 938గా, గిరిజనులలో 973గా వుండగా, హరిజన, గిరిజనేతర కుటుంబాలలో ఈ సంఖ్య ప్రతి వెయ్యి బాలురకు 919గా నమోదు అయింది. జాతీయ సరాసరి గిరిజన జనాభాకన్నా ఎక్కువ జనాభాగల 233 జిల్లాలో ఈ నిష్పత్తి 949గా వుండడం గమనార్హం. 2011 జనాభా లెక్కల ప్రకారం కూడా గిరిజన జనాభా అత్యధికంగా గల మిజోరం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్‌లు కేరళకన్నా అత్యధికంగా ఆడపిల్లల్ని కలిగి వున్నాయి. అక్షరాస్యత పరంగా, అభివృద్ధి పరంగా చూసినప్పుడు కూడా ఈ వ్యత్యాసం కొట్టచ్చినట్లుగా కనపడుతున్నది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సాంకేతికంగా, అక్షరాస్యత పరంగా పైనున్న 10 జిల్లాల పిల్లల లింగ నిష్పత్తి (్ఘనీరిజిఖి ఐలిని ఘ్రబిశిరిళి %-% ్ఘఐఘ్ర) 887 వుండగా, అట్టడుగునున్న 10 జిల్లాల లింగ నిష్పత్తి 937గా వుంది. గుజరాత్, హర్యానా, పశ్చిమ బెంగాల్‌లలో సాంప్రదాయ బద్ధంగా వున్న రాజస్థాన్, బీహారులలో కూడా పరిస్థితి ఇదే విధంగా వుంది. మొన్నటి జనాభా లెక్కల ప్రకారమే జాతీయ సరాసరి అక్షరాస్యతకన్నా అధికంగా అక్షరాస్యత గల మహారాష్ట్ర (83%)లో లింగ నిష్పత్తి 883కాగా అక్షరాస్యత తక్కువగా గల ఛత్తీస్‌గఢ్ (71%-స్త్రీలది 61%) లింగ నిష్పత్తి 964గా నమోదు కావడం ఆలోచించాల్సిన అంశం. గ్రామీణ పట్టణ, ప్రాంతాల పిల్లల లింగ నిష్పత్తిని చూసినట్లైతే ఈశాన్య రాష్ట్రాలు, తూర్పు ప్రాంత రాష్ట్రాలైన, జార్‌ండ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లకన్నా బాగున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల పిల్లల లింగ నిష్పత్తిలో పెద్దగా వ్యత్యాసం లేకపోగా, 2001 జనాభా లెక్కల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్ధారించిన బాగా వెనకబడిన 150 జిల్లాల పిల్లల లింగ నిష్పత్తి 947 కాగా అభివృద్ధిలో ముందున్న మిగతా జిల్లాల సరాసరి 921గా వుంది. ఈ వ్యత్యాసం ఈ కింది రాష్ట్రాలలో మరీ కొట్టచ్చినట్లుగా కనపడుతున్నది రాష్ట్రం పిల్లల లింగ నిష్పత్తి వెనుకబడిన అభివృద్ధి చెందిన ప్రాంతం ప్రాంతం గుజరాత్ 923 873 జమ్ము %ఉ% కాశ్మీర్ 992 932 మధ్యప్రదేశ్ 948 924 రాజస్థాన్ 931 905 ఒరిస్సా 964 937 జాతీయ సరాసరి 947 921 పంజాబ్, హర్యానాలు 2001 కన్నా 2011లో కొంత అభివృద్ధిని సాధించినా దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే అట్టడుగునే వున్నాయి. పంజాబ్ (846), హర్యానా (830) లుండగా, ఉత్తరాది ఏ రాష్ట్రం కూడా 900 పైగా పిల్లల లింగ నిష్పత్తినిదాటి లేకపోవడం గమనార్హం. నిజానికి గత దశాబ్ది కాలంలో పంజాబు 48 మంది ఆడపిల్లల్ని కాపాడుకోగా, హర్యానా 11 మంది పిల్లల్ని కాపాడగలిగింది. దీనికి భిన్నంగా జమ్ముకాశ్మీర్ 2001లో మెరుగ్గా వుండగా ప్రస్తుతం 859తో మూడవ స్థానంలో నిలిచింది. గత దశాబ్దికాలంలో ఈ రాష్ట్రం 82 మంది ఆడపిల్లల్ని కోల్పోయింది. అందుకే ఈ రాష్ట్రాలలో పెళ్ళికాని మగవారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర కూడా జమ్ముకాశ్మీరు బాటలోనే నడుస్తున్నది. గత 30 సం॥ల (1981) నుంచి పరిశీలించినట్లైతే దేశం సరాసరి ప్రతి 1000 మంది బాలురకు 48 మంది ఆడపిల్లల సంఖ్య తగ్గిపోగా, జమ్ముకాశ్మీర్, మహారాష్ట్ర, హర్యానాలు ఈ నిష్పత్తి తగ్గిపోవడానికి మరింత కారణమైతున్నాయి. అక్షరాస్యతలో ముందుండి, ఆడ, మగ నిష్పత్తిలో కూడా అగ్రగామిగా వున్న కేరళ కూడా పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, మిజోరం, అండమాన్ నికోబర్ దీవులకన్నా 2011 జనాభా లెక్కలలో ఆడశిశువులను తక్కువగల రాష్ట్రంగా మిగిలిపోవడం శోచనీయం. ఇక దేశంలోనే ఆడ పిల్లల సంఖ్య అతి తక్కువగల జిల్లాలలో హర్యానాలోని జహజ్జర్ జిల్లా నిలిచింది. ఇక్కడ 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది బాలురకు 774 ఆడపిల్లలున్నట్లు లెక్కలు తేలాయి. విచిత్రమేమిటంటే, ఈ జిల్లా ఢిల్లీకి సమీపంగా వుండడం గమనార్హం. ఢిల్లీకి దగ్గర వుండడం, లింగ నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులో వుండడమే ఈ విపత్తుకు కారణమని ఆ జిల్లా యంత్రాంగం వాపోయింది. ఇక రెండవ స్థానంలో వున్న మరో జిల్లా మహేంద్రగఢ్ చుట్టూ రాజస్థాన్ వుండడమని ఇక్కడి హర్యానా ఆరోగ్యశాఖ మంత్రి చెప్పడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ విషయంగా%%.. 2001 జనాభా లెక్కలతో పోల్చినప్పుడు దేశ సరాసరి నష్టానికన్నా ఆంధ్రప్రదేశ్ 5 పాయింట్ల ఆధిక్యతతో వుంది. ఈ కింది పట్టికను గమనిస్తే ఆడపిల్లల లింగ నిష్పత్తి జాతీయ స్థాయి కన్నా మెరుగ్గావున్నా, లింగనిర్ధారణ హత్యలు అధికంగా వున్నట్లు దోహదపడుతుంది. ప్రతి 1000 మంది బాలురకు 2001 2011 తగ్గుదల ఆంధ్రప్రదేశ్ 961 943 18 జాతీయ స్థాయి 927 914 13 ఇక జాతీయ స్థాయి కన్నా తక్కువ ఆడశిశువుల్ని గల జిల్లా వరంగల్ నమోదు కావడం గమనార్హం. 1991లో 977తో 11వ స్థానంలో వుండగా, 2001లో 955తో 8వ స్థానానికి,

ప్రైవేట్ ఆసుపత్రులలో అర్హత గల వైద్యులచే పని చేయించాలి

- రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ ఓ వెంకటేశ్వరరావు
- షాద్ నగర్‌లో ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ

షాద్ నగర్, (జనం సాక్షి): ప్రైవేట్ ఆస్పత్రులలో అర్హత గల వైద్యులను నియమించి చికిత్స అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆస్పత్రిలో యాజమాన్యాలపై సిరియస్ అయ్యారు.బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి తో కలిసి ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

గత కొంతకాలంగా షాద్నగర్ పట్టణంలోని ఏబీవీ, బుగ్గారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం వికటించి మృతి చెందిన బాధ్యత కుటుంబ సభ్యులు ఆసుపత్రుల ముందు న్యాయం చేయాలని ఆందోళన దిగారు.ఈ క్రమంలో ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులతో మాట్లాడి ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్ లను, డెలివరీ రిజిస్టర్ లను, ఆపరేషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.. ఏబీవీ హాస్పిటల్ లో లేబర్ రూమ్,ఆపరేషన్ థియేటర్ ను శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు.

జూనియర్ కాలేజీలో లెక్చరర్‌ల నియామకానికి గ్రీన్ సిగ్నల్

దౌల్తాబాద్ జులై, 3 (జనం సాక్షి): ఎనుముల తిరుపతి రెడ్డి సూచనల మేరకు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణము, పోస్టుల శాంక్షన్ నిమిత్తం రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జయప్రద బాయిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రావు, మాజీ జడ్పీటీసీ జంగం వీరన్న, కుర్మని కృష్ణ కలిశారు . భవన నిర్మాణం నిమిత్తం స్థలం కేటాయించడం జరిగిందని మండల లీడర్లు తెలుపగా, ఆర్ జె డి మేడం అందుకు సంబంధించిన బడ్జెట్ ఫైల్‌ను ఫైనాన్సు శాఖకు తరలించడం జరిగిందని తెలిపారు. కళాశాలలో బోధన బోధనేతర సిబ్బంది కోసం పోస్టులు శాంక్షన్ చేయమని కోరగా... ఆర్‌జెడి మేడం ప్రిన్సిపాల్ పోస్ట్ ఒకటి, లెక్చరర్ పోస్టులు 12, ఫిజికల్ డైరెక్టర్ ఒకటి, లైబ్రరీయన్ ఒకటి, సీనియర్ అసిస్టెంట్ ఒకటి, టైపిస్టు/ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఒకటి, రికార్డ్ అసిస్టెంట్ ఒకటి, ఆఫీసు సబార్డినేట్ ఒకటి, నైట్ వాచ్మెన్ ఒకటి పోస్టులు మంజూరు చేశారు. ప్రభుత్వం రిక్రూట్మెంట్ చేసేవరకు పదిమంది లెక్చరర్ లను, ముగ్గురిని బోధనేతర సిబ్బందిని గెస్ట్ ఫ్యాకల్టీగా తీసుకోవాలని తెలిపారు. వారం రోజుల్లో ఆర్థిక శాఖ నుండి బడ్జెట్ రిలీజ్ అవుతుందని,అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రావు, మాజీ జడ్పీటీసీ జంగం వీరన్న, కుర్మని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మహేశ్వరం జూలై 3 (జనం సాక్షి) : బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను పురస్కరించు కొని లాల్ దర్వాజ మహంకాళి బోనాల ఉత్సవ కమిటి బృందం ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా బోనాల ఉత్సవాల బ్రోచర్ ను బంజార హిల్స్ లో ఎంపి ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భం గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతి కి, సాంప్రదాయాలకు చిహ్నాలని అన్నారు, బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపా. ఈ కార్య క్రమములో బోనాల ఉత్సవాల కమిటి ప్రతినిధులు శ్రీ విజయకుమార్, వెంకటెష్, శ్రీనివాస్ గుప్త, వినోద్ కుమార్ రాం రెడ్డి పాల్గొన్నారు

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటుదాం
- తలకొండపల్లి తహసిల్దార్ కె.వి రంగారెడ్డి
- టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్

కడ్తాల్ తలకొండపల్లి జూలై 03 (జనంసాక్షి): పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని జీవకోటికి ప్రాణవాయువు అందించే వాటిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని తలకొండపల్లి తహసిల్దార్ కెవి రంగా రెడ్డి టిఎస్ ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ అన్నారు.బుధవారం తలకొండ పల్లి మండల కార్యాలయంలో కె.వి రంగారెడ్డి,తో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ మాట్లాడుతూ,సమాజంలో ప్రజలు,యువత సామాజిక స్పృహను అలవార్పుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలరాజ్.టిఎస్ఎస్ఓరాష్ట్ర నాయకులు కర్రె సుదర్శన్,మీసాల మధు,మీసాల మహేష్,సురేష్,వెంకటేష్,మెదక్ పల్లి మాజీ ఉపసర్పంచ్ నరేష్,మార్న మల్లయ్య,చారి,వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ రెండు జోడెద్దులాంటివి

- రైతుల సమస్యలపై పాలమండలి ప్రత్యేక దృష్టి సారించాలి
- కోట్ పల్లి మండల కేంద్రములో త్వరలో విద్యుత్ సబ్ స్టేషన్
- కోట్ పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి
- జిల్లా ను అన్ని విధాలుగా అబివృద్ధి పరుస్తాం
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

తాండూరు/వికారాబాద్ రూరల్, జులై 3(జనంసాక్షి) : ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ రెండు జోడెద్దులాంటివని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జన సందోహం మధ్య భారీ ర్యాలీ అనంతరం చైర్మన్‌గా గడ్డకింది అంజయ్య వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,సభ్యుల ప్రమాణ స్వీకారం గావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ నూతన పాలక మండలిగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులు నిర్వహించాలన్నారు.వికారాబాద్ ఎమ్మెల్యే గా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరిక మేరకు కోట్ పల్లి మండల కేంద్రములో త్వరలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు మార్కెట్ కమిటీ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా త్వరలో అసంపూర్తిగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.గత ప్రభుత్వం రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చిందని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామన్నారు.మనందరం కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్డంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు.ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలోనే మొట్ట మొదటిగా కోట్ పల్లి పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయడం సంతోషంగా ఉందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అనేది పదవి కాదు, ఇది ఒక్క భాద్యత అని తెలిపారు.ఇప్పటి వరకు రాజకీయ నాయకులుగా ఉన్న పాలక మండలి సభ్యులు ఈ రోజు నుంచి రైతు నాయకులు మీకు సేవలు అందిస్తారు. రైతులకు మేలు చేయడంలో సభ్యులు ఎవ్వరు కూడా పార్టీలు చూడకూడదన్నారు. చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న రుణమాఫీ ఇప్పుడు నూతన పాలకమండలి సభ్యులు పదవిలో ఉన్నప్పుడు మన ప్రభుత్వం రుణ మాఫీ చేస్తుందన్నారు.

గృహ జ్యోతి, ఉచిత గ్యాస్ సిలిండర్ ,ఆరోగ్య శ్రీ,ఉచిత బస్సు ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, త్వరలో మిగిలిన గ్యారెంటీ లు అమలు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో

జూన్ నెలలో 94 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

- జూన్ నెలలో 11 లక్షల 16 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి..
- వార్షిక లక్ష్యాన్ని చేరుకునేలా ఉద్యోగులు పని చేయాలి - జి ఎం
- వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా చర్యలు

మణుగూరు,జూలై 03 (జనంసాక్షి): మణుగూరు జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పాల్గొని మాట్లాడుతూ..జూన్ నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల 16 వేల 500 టన్నులకు గాను 10 లక్షల 52 వేల 611 టన్నుల బొగ్గు ఉత్పత్తి అనగా 94 శాతం ఉత్పత్తి సాధించారు. ఏప్రిల్ నుండి జూన్ వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 33 లక్షల 91 వేల టన్నుల లక్ష్యానికి గాను 32 లక్షల 76 వేల 811 టన్నులు ఉత్పత్తి అనగా 97 శాతం సాధించడం జరిగింది.జూన్ నెలలో 10 లక్షల 13 వేల 173 టన్నుల బొగ్గు రవాణా అలాగే ఏప్రిల్ నుండి జూన్ వరకు ప్రోగ్రెస్సివ్ గా 31 లక్షల 46 వేల 139 టన్నులు రవాణా చేయడం జరిగింది.అన్నారు.జూన్ నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 13 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 79 శాతం తో 10 లక్షల 21 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే ఏప్రిల్, నుండి జూన్ వరకు ప్రోగ్రెస్సివ్ గా 44 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 34 లక్షల 12 వేల క్యూబిక్ మీటర్లు అనగా 78 శాతం ఓబి వెలికి తీయడం జరిగింది. తెలిపారు.పదవి విరమణ,మెడికల్ ఉద్యోగులకు, పెన్షన్, గ్రాడ్యుయుటి,నూతన చేరికలు, మెరిట్ స్కాలర్షిప్ తదితర అంశాలకు సంబంధించిన చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. సింగరేణి ఏరియా లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు అలాగే సింగరేణి ఉద్యోగులు కాంట్రాక్టు ఉద్యోగులకు వారం రోజులపాటు మెడికల్ క్యాంపు నిర్వహించి రక్త పరీక్షలు ఔషధాలు పంపిణీ చేస్తామన్నారు. జిఎం కార్యాలయం, కూనవరం రోడ్డు, కాలనీలో అంతర్గత రోడ్లలో ఉన్న వీధిలైట్లు మార్చి కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా వర్షపు నీరును ఎప్పటికప్పుడు మోటారు పంపుల ద్వారా తొలగిస్తామని తెలిపారు. పీకే ఓసి 2,4, మల్లెపల్లి ఓసి లో మొత్తం 22 మోటార్ పంపులు సిద్ధంగా ఉన్నాయన్నారు. వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేసుకునేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, పికేఓసి 4 ప్రాజెక్ట్ అధికారి టి. లక్ష్మీపతి గౌడ్ , ఎంఎన్జిఓసీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస చారి , డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్, డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు , డి వై. సిఎంఓ మేరీ కుమారి, డిజిఎం(ఎఫ్%ఇ%ఏ) అనురాధా , ఏరియా సెక్యూరిటీ అధికారి, ఎండి అబ్దుల్ షబ్బీరుద్దీన్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

మొక్కలు నాటిన మంత్రులు పొంగులేటి,కొండా సురేఖ

సత్తుపల్లి, జులై3(జనంసాక్షి) భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండలం గొల్లగూడెం లో వన మహోత్సవం లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అటవీశాఖచే గొల్లగూడెం లోని అటవీ భూమిలో 33320 మొక్కలు నాటే కార్యక్రమం మంత్రులు చేపట్టారు. అనంతరం అటవీశాఖచే ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించారు.అనంతరం మంత్రులు సత్తుపల్లి లోని జలగం వెంగళరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుకొని, వనమహోత్సవం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి మాట్లాడుతూ, మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్యంగా పూర్వం వందేళ్లు బ్రతికారంటే దానికి చెట్లే కారణమన్నారు. మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరమైనదని ఆయన తెలిపారు. పచ్చదనం గొప్పతనం ప్రతిఒక్కరికి తెలియాలన్నారు. పచ్చదనం లోకి వెళ్తే, ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు. మొక్క నుండి చెట్టుకు ఎదగాలంటే ఎంతో శ్రమ అవసరమని, అదే చెట్టును నరకాలంటే ఒక్క క్షణం చాలని ఆయన అన్నారు. పచ్చని చెట్లను పెంచితే తప్ప, మనిషికి మనుగడ లేదని మంత్రి అన్నారు. ఒక్కో వ్యక్తి ఒక మొక్క నాటి, సంరక్షించాలని, వారు పది మందికి మొక్కలు నాటాలనే సంకల్పం కల్పిస్తే, వన మహోత్సవం విజయవంతం అవుతుందని అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా ఆశ ఫౌండేషన్ పేరుతో చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలు అభినందనీయ మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, అన్ని కులాలు, మతాల సమతు ల్యత పాటిస్తూ అభివృద్ధిపథంలో పయనిస్తోందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవా దాయ శాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. ఇండ్లు, అభివృద్ధి పనులకు పెద్ద పెద్ద వృక్షాలు తొలగిస్తున్నామని, చల్లని నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని అన్నారు. 1959 లో కేంద్రమంత్రి కెఎం. మున్షి వనమహోత్సవానికి నాంది పలికారని, ఇప్పుడు మనకు వజ్రోత్సవ వన మహోత్సవ కార్యక్రమమని ఆమె అన్నారు. అంగన్వాడీ, ఆశాలు, అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి, గ్రామ గ్రామాన మొక్కలు నాటాలని అన్నారు. అడవుల్లో ఉన్న కోతులు బయటకు రాకుండా, అడవుల్లోపల ఫలాలను ఇచ్చే మొక్కలు నాటాలని, వీటితో కోతులు బయటకు రాకుండా ఉండడం తో పాటు, గిరిజనులకు లబ్ది చేకూరుతుందని మంత్రి అన్నారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గాలన్నా, పర్యావరణ పరిరక్షణ జరగాలన్న మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని ఆమె అన్నారు. పిల్లలు పెరిగితే ఎంత ఆనందం ఉంటుందో, మొక్కలు పెరిగితే అంతే ఆనందంగా ఉంటుందన్నారు. మొక్కలను కాపాడాలని, సమాజాన్ని, సొసైటీని కాపాడు కోవాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతమని, వాతావరణ కాలుష్యం ఎంతో ఉంటుందని అన్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరిగితే వర్షాలు పడవని, పంటలు పండక, ఆహార కొరత ఏర్పడుతుందని అన్నారు. మొక్కలు పెంచితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్క నాటాలని, నాటిన మొక్కను సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం పిల్లలకు చిన్నతనం నుండే అలవాటు చేయాలన్నారు. వన మహోత్సవం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది ప్రతిఒక్కరి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఏ సందర్భమైనా మొక్క నాటాల న్నారు. వనాలు పెంచాలని, ఉన్న వనాలను కాపాడుకోవాలని ఆమె తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి మొక్కలు నాటుతున్నట్లు ఆమె అన్నారు. కోనసీమ పచ్చదనానికి ఎంతగా ప్రాముఖ్యత పొందిందో, తెలంగాణా కోనసీమలా అంతే ప్రాముఖ్యత పొందాలన్నారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు కళాశాల, పాఠశాలల విద్యార్థులు జాతీయపతాకం చేతబూని స్వాగతం పలికారు. ఎన్ సిసి విద్యార్థులు స్వాగతం పలుకగా, కొమ్ముడోలు కళాకారులు నృత్యంతో అలరించారు. పచ్చ పచ్చని పల్లె పాటకు పాఠశాల విద్యార్థినులు వేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది.అనంతరం వనమహోత్సవం పై అవగాహనకు చేపట్టిన ర్యాలీని మంత్రులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సత్తుపల్లి బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ కె. మహేష్, ప్రకృతి కవి జయరాజ్, మట్టా దయానంద్, మువ్వా విజయ్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్క బ్రతకాలి

ఈ సంవత్సర వన మహోత్సవంలో 66 లక్షల 6వేల మొక్కలు నాటడమే లక్ష్యం

రహదారులకు ఇరువైపుల, ప్రభుత్వ భవనాల చుట్టూ ముక్కలు పెంచాలి

నల్లగొండ బ్యూరో,జూలై 3, (జనంసాక్షి): వనమహోత్సవంకార్యక్రమంలో నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 66 లక్షల 6వేల మొక్కలు నాటడమే లక్ష్యంమని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.నాటిన ప్రతి మొక్క బతకాలనీ కోరారు. అన్ని రహదారులకు ఇరువైపులా,అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వదలకుండా మొక్కలు నాటాలనీ కోరారు.క్రమ పద్ధతిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలనీ తెలిపారు.బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అంశాలపై జిల్లా,మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్క బతకాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని, అన్ని ప్రభుత్వ సంస్థలు, రహదారులకు. ఇరువైపులా తప్పనిసరిగా మొక్కలు నాటాలని,ఏ కార్యాలయం, రహదారి మొక్కలు నాటకుండా వదలకూడదని, గుంతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని,అలాగే మొక్కల ఎంపిక,భూమి సిద్ధం,మొక్క ఎంపికతో పాటు,ఎరువు వేయడం,మొక్కలు నాటిన తర్వాత వాటికి నీటిని పోయడం, సంరక్షించడం, వాచర్ ఏర్పాటు,మొక్కల సంరక్షణ వంటి వాటిపట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం పై,అలాగే మొక్కల సంరక్షణ విషయమై ఫీల్డ్ అసిస్టెంట్ మొదలుకొని మేట్ వరకు శిక్షణ ఇవ్వాల్సిందిగా డిఆర్డిఓ ను ఆదేశించారు.రహదారులకు ఇరువైపులా స్థలం ఉంటే బహుళ వరుసల మొక్కలు నాటాలని,జిల్లా స్థాయి కార్యక్రమంతో పాటు, నియోజకవర్గాలలో మొక్కలు నాటేందుకు సంసిద్ధంగా ఉండాలని, సంబంధిత శాసనసభ్యులను మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించాలని, జిల్లా అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు.అటవీ భూముల కు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ అటవీ భూములు అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదని,ఎక్కడైనా అన్యాక్రాంతం అవుతున్నట్లు దృష్టికి వస్తే తక్షణమే పోలీసు,రెవెన్యూ దృష్టికి తీసుకురావాలని,కొత్త గా అన్యాక్రాంతం పై కఠినంగా వ్యవహరించాలని, ఎఫ్ఆర్వోలు వారి పరిధిలో అటవీ భూముల సరిహద్దులను ఏర్పాటు చేయాలని,ఆటవి భూముల పరిరక్షణలో అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.ఇసుక సరఫరా పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ నిబంధనల ప్రకారమే ఇసుక సరఫరా చేయాలని,జిల్లాలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరగకూడదని,అవసరమైన చోట"మన ఇసుక వాహనం" ద్వారా మాత్రమే ఇసుక సరఫరా చేయాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని,ప్రభుత్వ పనులకు ఇసుక సక్రమంగా వెళ్లాలని,ఎక్కడైనా ఇసుక రవాణాలో అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా ప్రభుత్వ పనులకు ఇసుకను తీసుకునే అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు సరిగా అమలు చేయాలని,జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలలో కఠిన చర్యలు చేపట్టి నిఘాను పెంచాలని,ఇసుక రీచులు ఉన్న గ్రామాలలో అవసరమైతే ప్రభుత్వపనులకు ఇసుకను ఇస్తామని,ఇసుక సరఫరా విషయంలో మండల టీములు పూర్తి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.సీజనల్ వ్యాధులపై కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి బృందాలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తాగునీరు,శానిటేషన్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని, గురువారంఉదయం 9 నుండి11వరకు గ్రామ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి,అనంతరం11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు తాగునీటి ట్యాంకులు,లీకేజీలు, మరమ్మతులు అన్నిటినీ పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తక్షణమే వాటిని అరికట్టడమే కాకుండా,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, పారిశుద్యం విషయంలో గ్రామమంతా తిరగా లని, ఎక్కడైనా రోడ్ల పై నీరు నిలువ ఉండడం,డ్రైనేజీ మూసుకు పోవడం,పిచ్చి మొక్కలు పెరగడం వంటివి జరిగినట్లయితే వాటిని తొలగించాలని,దోమలు కుట్టకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు.కొత్త చట్టాలు అమలులోకి వచ్చినందున పోలీస్ అధికారులు అందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ మొక్కలు నాటడం పై సలహాలు, సూచనలు అందజేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పిసీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ అధికారులు,మండలాల నుండి ఆర్డీవోలు, తహసిల్దారులు ,ఎంపీడీవోలు, పోలీసు,అటవీ శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

పెనుబల్లి ,జూలై 3 (జనంసాక్షి): సమాజం బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని పచ్చదనం వలన సమాజం బాగుంటుందని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లంకపల్లి పంచాయతీ లోని గొల్లగుడెం అటవీ పరిధిలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమం లో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీ నివాసరెడ్డి, సత్తుపల్లి యం యల్ ఏ మట్టా రాగామయి తో కలసి ఆమె పాల్గొన్నారు. ఇప్పటికే వాతావర్ణం కాలుస్యం అవుతుందని మంత్రి అన్నారు. మొక్కలు పెంపకం ద్వారా పచధనం పెరిగి ఆహ్లాధాకరం ఉంటుందన్నారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మొక్కలు నాటి చేతులు దులుపుకోవద్దని వాటిని పెంచేందుకు శ్రద్ద వహించా లని వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు. అటవీ ప్రాంతం లోని ప్లాంటేషన్ ను మంత్రులు, యం యల్ ఏ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి నదీమ్ మహమ్మద్, సీపీ సునీల్ దత్, సిసియఫ్ భీమా నాయక్, డియఫ్ ఓ విక్రమ్ సిద్దార్ద్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్,మువ్వా విజయ్ బాబు కార్పొరేషన్ చైర్మన్, అదనపు కలెక్టర్ మధుసూదన్,జడ్పీటిసి చెక్కిలాల మోహన్ రావు, తాహసీల్దార్ ప్రతాప్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు పెంచాలి

- ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను పంపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..
- డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రులలో పనిచేస్తే డాక్టర్ పై చర్యతో పాటు,సంబంధిత ఆసుపత్రులపై సైతం చర్యలు తప్పవు..
- అవసరమైతే అలాంటి ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేస్తాం : కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ బ్యూరో, జులై 3, (జనంసాక్షి): నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు వీలైనన్ని మరిన్ని మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆసుపత్రి వైద్యులను కోరారు.బుధవారం ఆయన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లో వివిధ విభాగాల అధిపతు లతో ఆసుపత్రి పని తీరుపై సమీక్షించారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలను పెంచాలని,అన్ని రకాల రోగులను ఆరోగ్యశ్రీ కింద చూడాలని,ఏ ఒక్క విభాగం నుండి రోగిని చూడలేదన్నమాట రాకుండా సేవలందించాలని అన్నారు.ప్రత్యేకించి ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆసుపత్రిలో చూసినట్లుగానే చికిత్స అందించాలని, ఆస్పత్రి ప్రవేశంలోనే వారికి అవసరమైన సహాయం చేసేందుకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను ఇద్దరు మనుషులను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎట్టి పరిస్థితులలో ప్రైవేట్ ఆసుపత్రికి పంపించకూడదని,ఒకవేళ అలా పంపించినట్లయితే సంబంధిత డాక్టర్,హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ పై చర్య తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ప్రైవేట్ ఆస్పత్రుల నుండి రోగం బాగా ముదిరిన తర్వాత చివరి క్షణాలలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అలా ఎవరైనా పంపించినట్లయితే సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ఏదైనా ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నట్ల యితే ఆ డాక్టర్ పై చర్య తీసుకోవడమే కాకుండా,సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అలాంటి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరిం చారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లను నియమించు కునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని, వీలైతే ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డిసిహెచ్ఎస్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సంప్రదించి నియమించుకోవాలని చెప్పారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అటెండెన్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని,సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలని, వీలైనంతవరకు ప్రజలకు మంచి సేవలు అందించేందుకు చూడాలని చెప్పారు.ఆస్పత్రిలో ఉన్న సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్లాలన్నారు.ఆయా విభాగాలలో పని ఒత్తిడిని బట్టి సిబ్బందిని సర్దుబాటు చేయాలని, అందరూ టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలు పొందేందుకు ప్రజలు ఆధార్ కార్డుతో పాటు,తెల్ల రేషన్ కార్డు ఆహార భద్రత కార్డు,ఒకవేళ హెల్త్ కార్డు ఉన్నట్ల యితే హెల్త్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని,పై కార్డు లలో రోగి పేరు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచిం చారు.ఆయా విభాగాల వారీగా అధిపతులతో పనితీరును, సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ సమస్యలన్నిటిని దశల వారీగా పరిష్కరిస్తామని,అందుబాటులో ఉన్న వనరులతో పని తీరు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు నిత్యానంద్,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, ప్రభుత్వ ప్రధానాస్పత్రి విభాగాల అధిపతులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

త్వరలో బైపాస్ రోడ్డు పనులు పునప్రారంభం

- వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతాం
- జంటపట్టణాల ట్రాఫిక్ సమస్యకు త్వరలో శాశ్వత పరిస్కారం
- అధికారులతో కలిసి రోడ్డు ప్రతిపాదిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, జూలై 3 (జనంసాక్షి) : నిలిచిపోయిన పాల్వంచ-కొత్తగూడెం బైపాస్ రోడ్డు పనులను ప్రారంభించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని ప్యూన్ బస్తి, పాతకొత్త గూడెం శివారులోని ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రాంతాలను రోడ్లు, భవనాలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి బుధవారం కూనంనేని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జంట పట్టణాల ట్రాఫిక్ సమస్యను గుర్తించి అప్పటి ప్రభుత్వంతో కోట్లాడి బైపాస్ రోడ్డును ప్రతిపాదించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, పనులు పూర్తవుతున్న తరుణంలో ఆతర్వాత అధికారం చేపట్టి పార్టీ, ప్రజా ప్రతినిధి మోకాలడ్డటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు.నిలిచిపోయిన పనులు మల్లి ప్రారంభించి వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చిరవ తీసుకుంటామన్నారు. బైపాస్ రోడ్డు పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు రోడ్డు నిర్మాణ విషయంలో ప్రత్యేక ద్రుష్టి సారించి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. కూనంనేని వెంట అధికారులతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా శ్రీను, కూనంనేని భరత్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త గరిష్ఠాలకు సూచీలు..

సెన్సెక్స్ 80 వేలు తాకి వెనక్కి

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను తిరగరాశాయి. సెన్సెక్స్ తొలిసారి 80వేల మార్కును అందుకుంది. ఇంట్రాడేలో 80,074 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకి కాస్త క్షీణించి 80వేల మార్కు దిగువన ముగిసింది. నిఫ్టీ సైతం 24,307 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్ఠాలను నమోదు చేసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ప్రధానంగా కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 80,013.77 పాయింట్ల ఎగువన ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇటీవలే 75 వేల మార్కును అందుకున్న సెన్సెక్స్ కేవలం 57 రోజుల్లోనే 80 వేల మార్కును చేరుకోవడం గమనార్హం. ఇంట్రాడేలో 79,754.95 – 80,074.30 మధ్య చలించిన సూచీ.. చివరికి 545.35 పాయింట్ల లాభంతో 79,986.80 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 162.65 పాయింట్లు లాభపడి 24,286.50 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.52గా ఉంది. సెన్సెక్స్‌లో అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టీసీఎస్, టైటాన్, రిలయన్స్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 86.30 డాలర్లు, ఔన్సు బంగారం 2356 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

ఎంక్యూర్ ఫార్మా, బన్సల్ వైర్ ఐపీఓలు ప్రారంభం..

2,700 కోట్ల సమీకరణ

దిల్లీ: ఎంక్యూర్ ఫార్మా ఐపీఓ (%జుఎఎబతీవ బుధవారం ప్రారంభమైంది. జులై 5 వరకు షేర్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ధరల శ్రేణిని రూ.960–1,008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది. కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు అందుబాటులో ఉంచింది. మదుపర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి.

ఈ ఐపీఓలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత మదుపర్లకు 50 శాతం, రిటైల్ మదుపర్లకు 35 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు 15 శాతం షేర్లను కేటాయించారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధ రకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది.

హిండెన్‌బర్గ్‌కు సెబీ షోకాజ్

ఐపీఓ వివరాలు సంక్షిప్తంగా..

తేదీలు : జులై 3 – 5

ధరల శ్రేణి : రూ.960 – 1,008

కనీసం ఆర్డర్ చేయాల్సిన షేర్లు : 14 (ఒక లాట్)

కనీస పెట్టుబడి : రూ.14,112

షేర్ల అలాట్‌మెంట్ : జులై 8

రిఫండ్లు : జులై 9

డీమ్యాట్ ఖాతాలకు షేర్ల బదిలీ : జులై 9

లిస్టింగ్ తేదీ : జులై 10

బన్సల్ వైర్ ఐపీఓ..

స్టీల్ వైర్ల తయారీ సంస్థ బన్సల్ వైర్ ఇండస్ట్రీస్ ఐపీఓ సైతం నేడే ప్రారంభమైంది. జులై 5 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. రూ.745 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243–256గా నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తిగా కొత్త షేర్ల జారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. మదుపర్లు కనీసం రూ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి.

ఈ ఐపీఓలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్త రకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రీలోని తయారీకేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హత గల సంస్థాగత మదుపర్లకు 50 శాతం, రిటైల్ మదుపర్లకు 35 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు 15 శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్.. ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారుచేస్తోంది.

ఐపీఓ వివరాలు సంక్షిప్తంగా..

తేదీలు : జులై 3 – 5

ధరల శ్రేణి : రూ.243 – 256

కనీసం ఆర్డర్ చేయాల్సిన షేర్లు : 58 (ఒక లాట్)

కనీస పెట్టుబడి : రూ.14,848

షేర్ల అలాట్‌మెంట్ : జులై 8

రిఫండ్లు : జులై 9

డీమ్యాట్ ఖాతాలకు షేర్ల బదిలీ : జులై 9

లిస్టింగ్ తేదీ : జులై 10



మరోసారి ఉద్యోగులను తొలగించిన అన్‌అకాడమీ

సాఫ్ట్‌బ్యాంకు పెట్టుబడులున్న ఎడ్‌టెక్ సంస్థ అన్‌అకాడమీ మరోసారి ఉద్యోగులను తొలగించింది. ఈ సారి 250 మందిని కంపెనీ నుంచి తీసేసింది. వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయత్నంతోపాటు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చిలోనే అన్‌అకాడమీ తొలగింపులు చేపట్టింది. కంపెనీ ఆన్‌లైన్ వ్యాపార వృద్ధి క్షీణించిన కారణంగా మొత్తం ఉద్యోగుల్లో 10 శాతం నుంచి 12 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకోవడంతో పాటు నిధుల్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా గత రెండేళ్లలో దాదాపు 1,500 – 2,000 మంది ఉద్యోగులను తొలగించింది. స్థిరమైన వృద్ధి, వ్యాపార సామర్థ్యం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు.

ప్రధాన బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఇవే..

తమ కంపెనీలోని ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని సంస్థ ప్రతినిధి ధృవీకరించారు. లేఆఫ్‌కు గురైన వారిలో మార్కెటింగ్, సేల్స్‌తో సహా వివిధ భాగాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఉన్నారు. తాజాగా అన్‌అకాడమీ వ్యవస్థాపకుడు, సీఈఓ గౌరవ్ ముంజాల్ స్టార్టప్ సంస్థల వైఫల్యాల గురించి ప్రస్తావించారు. ఈ విషయం తెలిపిన మరుసటి రోజే సంస్థ నుంచి లేఆఫ్ ప్రకటన రావడం గమనార్హం. ఇదిలా ఉండగా.. 2023 మార్చి నాటికి కంపెనీ ఆదాయం 26.15 శాతం వృద్ధి చెందింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు 41 శాతం మేర తగ్గి రూ.1,678 కోట్లకు చేరుకున్నాయి.

దేశీయ సోషల్ మీడియా 'కూ' యాప్ మూత!

దేశీయ సోషల్ మీడియా యాప్.. కూ మూత పడింది. ఎక్స్ (ట్విటర్‌కు)కు ప్రత్యామ్నాయంగా మారుతుందని అనిపించిన ఈ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ తన కార్యకలాపాలను తాజాగా నిలిపివేసింది. సంస్థ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ ఈ మేరకు లింక్డిన్‌లో బుధవారం పోస్ట్ చేశారు. డైలీ హంట్ సహా వివిధ కంపెనీలతో విక్రయానికి చర్చలు జరిపినా అవేవీ సఫలీకృతం కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. కూ యాప్ 2019లో ప్రారంభమైంది. అప్రమేయ రాధాకృష్ణ, మయాంకర్ బిడవట్కా కలిసి దీన్ని ప్రారంభించారు. రాధాకృష్ణ సీఈఓగా వ్యవహరిస్తున్నారు. రైతు ఉద్యమ సమయంలో అకౌంట్ల బ్లాకింగ్ విషయంలో ట్విటర్‌తో కేంద్రానికి ఘర్షణ నెలకొన్నప్పుడు కూ యాప్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ క్రమంలో కేంద్రమంత్రులే స్వయంగా ఆత్మనిర్భర్ యాప్‌గా దీన్ని ప్రమోట్ చేశారు. దీంతో అనతి కాలంలో యూజర్ బేస్ భారీగా పెరిగింది. తర్వాత నైజీరియా, బ్రెజిల్ వంటి దేశాలకూ తన కార్యకలాపాలను విస్తరించింది. తర్వాతి కాలంలో సంస్థకు ఆర్థిక కష్టాలు చుట్టు ముట్టడంతో ఉద్యోగు లకు జీతాలు ఇవ్వలేని స్థితికి చేరింది. ఈ ఏడాది లేఆఫ్‌లూ ప్రకటించింది.

ఎల్లో బర్డ్ గుడ్‌బై..

పలు అంతర్జాతీయ కంపెనీలు, మీడియా హౌస్‌లతో కూ విక్రయం కోసం చర్చలు జరిపినప్పటికీ అవేవీ సత్ఫలితాలు ఇవ్వలేదని వ్యవస్థాపకులు అప్రమేయ, మయాంక్ పేర్కొన్నారు. అందుకే కార్యకలాపాలు నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు లింక్డిన్‌లో ఓ నోట్ పెట్టారు. స్థానిక భాషలకు పెద్ద పీట వేస్తూ దేశీయ యాప్‌ను రూపొందించామని, ఓ దశలో 21 లక్షల డైలీ యాక్టివ్ యూజర్లను కూడా 'కూ' సొంతం చేసుకుందని తెలిపారు. నిధుల కొరత తమకు అవరోధంగా మారిందని, దేశీయ యాప్‌ను నిలబెట్టేందుకు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదని రాసుకొచ్చారు. తన నాలుగేళ్ల ప్రయాణంలో 'కూ' అనేక ఎత్తుపల్లాలు చూసిందన్నారు. లిటిల్ ఎల్లో బర్డ్ ఇక గుడ్ బై చెప్తోందంటూ వ్యవస్థాపకులు తమ లింక్డిన్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

విశాఖ మార్గంలో పలు రైళ్ల రద్దు

ప్రయాణికుల తీవ్ర నిరసన

విజయవాడ,జూలై3 (జనంసాక్షి):
రైల్వే శాఖ ప్రయాణీకులకు చుక్కలు చూపిస్తోంది.. విజయవాడ–విశాఖ పట్నం మార్గంలో 10 రైళ్లను రద్దు చేయడంతో పాటు.. మరో 15 సర్వీసులు రీ షెడ్యుల్ చేసింది. పగటి పూట వెళ్లే రైళ్లు రద్దుతో రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు, రిజర్వేషన్ టికెట్లు అర్థంతరంగా రద్దు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ర్దదైన రైళ్ల జాబితాలో సింహాద్రి, రత్నాచల్, ఉదయ ఎక్స్ ప్రెస్, రాయగడ ట్రైన్ ఉన్నాయి.. విశాఖ ? విజయవాడ మధ్య రోజూ వేలాది మందితో రాకపోకలు సాగించే రైళ్ల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో.. రైల్వే శాఖపై మండిపడుతున్నారు.మరోవైపు.. ప్రయాణీకుల నుంచి వచ్చిన వ్యతిరేకతతో విశాఖ ? లింగంపల్లి జన్మభూమి ఎక్స్ ప్రెస్ ను అధికారులు పునరుద్ధరించారు . విజయవాడ ? ఖాజీపేట మీదుగా వెళ్ళాల్సిన ఏపీ ఎక్స్ ప్రెస్ దారి మళ్లించారు.. ఇక, ఆగస్టు 10వరకు ర్దదైన రైళ్లను పరిశీలిస్తే.. రాజమండ్రి– విశాఖ ప్యాసింజర్, విశాఖ–మచిలీపట్నం ఎక్స్ ప్రెస్, విశాఖ ? తిరుపతి డబుల్ డెక్కర్ సహా మరికొన్ని ఉన్నాయి.. కడియం ? నిడదవోలు, ఖాజీపేట ? బ ల్లార్షా సెక్షన్ల మధ్య జరుగుతున్న రైల్వే సేఫ్టీ వర్క్స్ కారణంగా సర్వీసులు రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించిన విషయం విదితమే..

ఇంటలిజెన్స్ చీఫ్‌గా మహేశ్‌చంద్ర లడ్హా

సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు

అమరావతి, జూలై3 (జనంసాక్షి):

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కీలక విభాగమైన ఇంటలిజెన్స్ చీఫ్‌గా 1998 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి మహేశ్‌చంద్ర లడ్హా నియమితులయ్యారు. లడ్హాను ఇంటలిజెన్స్ చీఫ్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర సర్వీసుల్లో డిప్యుటేషన్ ముగించుకుని మంగళవారం ఎపి సిఎస్‌కు రిపోర్ట్ చేశారు. ఐపిఎస్ మహేశ్ చంద్ర లడ్హా గతంలో గుంటూరు, ప్రకాశం, నిజామాబాద్ జిల్లాల్లో ఎస్పీగా కూడా విధులు నిర్వర్తించారు. హైదరాబాద్ ఈస్ట్ జోన్ డీసీపీగా, జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏలో దాదాపు ఐదేళ్ల పాటు ఎస్పీగా, డీఐజీగా పని చేశారు. విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమిషనర్‌గా, విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా, ఇంటలిజెన్స్ విభాగంలో ఐజీగా పని చేశారు. అనంతరం మహేష్‌చంద్ర లడ్హా సీఆర్పీఎఫ్‌లో ఐజీగా నాలుగేళ్ల పాటు పని చేసి తాజాగా సొంత రాష్ట్రానికి వచ్చారు.

పోలవరంపై ఇక నాన్చివేత కుదరదు

సత్వరం పూర్తి చేసేలా కేంద్రం సహకరించాలి

చంద్రబాబు దక్షతకు ఇక పరీక్షా కాలం

విజయవాడ,జూలై3 (జనంసాక్షి):
పోలవరం పూర్తి చేయడానికి ఉమ్మడి ఆంధ్రాలో మొదలైన ప్రయత్నాలు నేటికి కూడా సాకారం కాకపోవడం దారుణం కాక మరోటి కాదు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం ఇద్దరి వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలో దీనిపై ప్రయత్నాలు జరిగాయి. విభజన తరవాత కేంద్రం దీనిని చేపడతామని ప్రకటించింది. అయితే పదేళ్లు దాటినా పోలవరం అడుగు ముందుకు పడలేదు. జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో పోలవరాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. జాతీయ ప్రాజెక్టుగా దీనిని పూర్తి చేయించడంలో కేంద్రం కూడా నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీనిపై మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ గతంలోనే సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బతికి ఉండగా పోలవరం పూర్తికావడం అసాధ్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకోవాల్సిన అసవరం ఉంది. కేందప్రభుత్వ నిధులతో జాతీయ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు ముందుకు సాగుతాయన్న భరోసా ఇప్పుడు బలపడింది. సిఎంగ చంద్రబాబు రావడంతో ఇప్పుడు ఆయన ప్రతిష్టాత్మకంగా దీనిని చేపట్టారు. పోలవరం ప్రాజెక్టు వ్యయ అంచనా ప్రస్తుతానికి 55,657 కోట్ల రూపాయలకు పెరిగింది.సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఇది ప్రధాని చర్చ కానుంది. దీనికి నిధుల కేటాయింపుపై కేంద్రాన్ని కోరే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఏపీకి రావాల్సి ఉందని, ఆ నిధులను కేంద్రం విడుదల చేయడంలేదని తెలిపారు. ఇలా ఏపీ ప్రభుత్వ కేటాయింపులు తక్కువగా ఉండటం, అటు కేంద్ర ప్రభుత్వం కూడా రియంబర్స్ చేయాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతోనే నిర్ణీత గడువులోగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు పూరతి చేయలేక పోయారు. ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిర్దేశించుకొన్న కాలపరిమితి ని 2005 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు మార్చుకొంటూ పోయారని నీటిపారుదల శాఖలోని కొందరు సీనియర్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. అంతేగాక ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయ అంచనాలను కూడా అయిదుసార్లు పెంచుకొంటూ పోయారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయహోదాను కల్పించిన తర్వాత కూడా మూడు సార్లు వ్యయ అంచనాలను సవరించాల్సి వచ్చింది. దీంతో పోలవరంపై రాజకీయంగా అనేక విమర్శలు, తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎపి ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు ఒక ఎటిఎం మాదిరిగా మారిపోయిందని కూడా వ్యాఖ్యానించి సంచలనం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు, ఆ ప్రాజెక్టు వ్యవహారాలన్నింటినీ తాము నిశితంగా పరిశీలిస్తున్నామని ఆ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఇంతటి భారీ నిర్మాణాలను చేపట్టాలంటే జీవనది అయిన గోదావరికి వరదలు లేని సమయంలో సాధారణంగా ఉండే కొద్దిపాటి ప్రవాహాన్ని కూడా దారి మళ్ళించి నిర్మాణాలు చేపట్టాలని వివరించారు. అయితే అందులో కేవలం స్పిల్‌వే మాత్రమే పూర్తయ్యింది. మిగతా స్పిల్ ఛానెల్, అప్రోచ్ ఛానెల్, కనెక్టివిటీలు పూర్తికానేలేదు.అంతేగాక భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలను పూర్తి చేయడానికి మరో నాలుగు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాల్సి ఉందని, నిధుల కొరత సమస్య తీవ్రంగా ఉండటంతో భూసేకరణ, నిర్వాసితుల కాలనీల నిర్మాణాల జోలికి వెళ్ళడంలేదని వివరించారు. ఇలా సమస్యల సుడిగుండంలో పోలవరం ప్రాజెక్టు ఉందని, నిర్ణీత గడువులో పూర్తి చేయడం సాధ్యంకాదని గత ప్రభుత్వం చేతులెత్తేసింది. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు మళ్లీ కంకణం కట్టుకున్నారు. మూడేళ్లలో పూర్తి చేస్తామని అన్నారు. కేంద్రం సహకరిస్తే పనులు వేగం పుంజుకుంటాయి.

గత ప్రభుత్వంలో టూరిజం శాఖలో దుర్మార్గాలు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

కాకినాడ, జూలై3 (జనంసాక్షి):
గత ప్రభుత్వంలో టూరిజం శాఖలో దుర్మార్గాలు జరిగాయని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అరోపించారు. గత ప్రభుత్వానికి టూరిజం శాఖ అధికారులు అనుకూలంగా వ్యవహరించి.. భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లాలో కందుల దుర్గేశ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో పర్యాటకం పేరుతో దోచుకున్నారని ఆరోపించారు.పులివెందులలో ఫోర్‌స్టార్ హోటల్ పేరుతో సొంత మనుషులకు నిధులు దోచిపెట్టారని మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. అసలు పులివెందులకు పర్యాటకులు ఎవరైనా వెళ్తారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన దొంగలు ఇంకా ఉన్నారని.. పర్యాటక శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం రంగానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్రాండ్ అంబాసిడర్ అని పేర్కొన్నారు. ఆయన ఉండగా ప్రత్యేకంగా బ్రాండ్ అంబాసిడర్ అవసరం లేదని స్పష్టం చేశారు.తెలుగు చిత్ర పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ప్రైవేట్ అండ్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్‌లో సినిమా రంగానికి మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు.

నీట్‌ను తొలించడం మంచిదే

తమిళ అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతించిన విజయ్

చెన్నై, జూలై3 (జనంసాక్షి):

నీట్‌ను రద్దు చేయడంతో పాటు, నీట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తమిళనాడు అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని నటుడు తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ స్వాగతించారు. నీట్ అవసరం లేదని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యూజీ–2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. అదే సమయంలో పేపర్ లీక్ ఘటనలు వెలుగులోకి రావడం దుమారం రేపింది. దీనిపై చర్చ జరపాలని పార్లమెంట్‌లో విపక్షాలు పట్టుబడు తున్నాయి. ఈ పరిణామాల మధ్య ప్రముఖ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ తొలిసారి స్పందించారు. నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు. అది ఈ దేశానికి అవసరం లేదు. నీట్ నుంచి మినహాయింపు ఒక్కటే పరిష్కారం. ఆ పరీక్షకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నాను. తమిళనాడు ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రాన్ని కోరుతున్నాను. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు తీసుకురావాలి. తాత్కాలిక పరిష్కారంగా రాజ్యాంగాన్ని సవరించి 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను తయారుచేయాలి. దానికింద విద్య, ఆరోగ్యాన్ని చేర్చాలని సూచించారు. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది.

వైద్యసీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టగా అధికారపక్షంతోపాటు విపక్ష నేతలు కూడా ఆమోదం తెలిపారు. నీట్ పరీక్ష వద్దని తమిళనాడు పదేపదే చెబుతోందని ఆ సందర్భంగా గుర్తు చేసిన డీఎంకే ఎంపీ కనిమొళి.. నీట్ నిర్వహణలో డొల్లతనం బయటపడిందన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారని పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో మే 5న నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,570 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే.. 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం. అంతేకాకుండా ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన పలువురు విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు దారితీసింది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
04.07.2024

మంత్రి తుమ్మలను సన్మానించిన పద్మశాలీలు

సుల్తానాబాద్,జూలై 03(జనంసాక్షి) : రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అడహకు కమిటీ నేతలు ఘనంగా సన్మానిం చారు. లోని సచివాలయంలో మంత్రి చాంబర్‌లో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర అధ్యక్షు లు కామార్తకు మురళి ఆధ్వర్యంలో కలిసి పద్మశాలి సమస్యలపై చర్చించారు సుల్తానా బాద్ మండల కేంద్రంలో ఉన్న. శ్రీ శ్రీనివాస చేనేత సహకార సంఘాన్ని పునరుద్ధరిం చా లని మంత్రిని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పద్మ శాలి నేతలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రి సమస్యలు పరిష్కరించేందుకు. కృషి చేస్తామని అన్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ పద్మశాలీల సమస్యలను సానుకూలంగా విని మంత్రి తుమ్మల, సీఎం రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లాఅడ్ హకు కమిటీ అధ్యక్షులు వలస నీలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూర్ల లక్ష్మి నారాయణ, పెగడ చందు, యాదంగి లక్ష్మణ్, గాదాసు రవీందర్, గోలి శ్రీనివాస్, ఎనగంటి ఆగయ్య, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీ బాసరకు ఇద్దరు విద్యార్థులు

ముస్తాబాద్ (జనంసాక్షి):మండల ఆవునూ రు జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రొడ్డ చైతాలి, మచ్చ వర్షిణి త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికయ్యారు. ఇట్టి విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మద్ది కుంట లక్ష్మణ్, మాజీ సర్పంచ్ బద్ది కళ్యాణి భాను, ఎంపీటీసీ సొల్ల లలిత, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బురుజుకింది వెంకటేశం, ఏ ఏ పీసీ కమిటీ చైర్మన్ బత్తుల మంజుల సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లామత్స్య పాలకవర్గ సమావేశం

ముస్తాబాద్(జనంసాక్షి):జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామ చంద్రం అధ్యక్షతన పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రాబోయే రోజుల్లో జిల్లాలోని 116 ప్రాథమిక సహకార సంఘాల సభ్యులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయుటకు ఎజెండా సమావేశం ఎజెండా అంశాలను రూపొందించినది జిల్లా సహకార జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్ర సాద్, వైస్ చైర్మన్ శేఖర్ , పాలకవర్గం డైరె క్టర్లు దేవయ్య శ్రీనివాస్, దేవయ్య, బాబు, బా బు,శివరామకృష్ణ, పర్శరములు పాల్గొన్నారు

బ్యాంకుల వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం పో లీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకుల వద్ద అమాయక బాధితుల నుండి డబ్బు దొంగతనాలు, ఏటీఎంల వద్ద మోసం చేసి డబ్బులు దొంగతనాలకు పాల్పడకుండా, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్య ల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తుల ను తనిఖీ చేశారు.బ్యాంక్‌ల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో పనిచేసే అలారం సిస్టం పనితీరును పరిశీలించారు. అదేవిధంగా బ్యాంకు సంబంధించిన సిబ్బందితో బ్యాం కులలో ఎవరైనా అనుమానాస్పదంగా కని పించినట్లయితే వెంటనే డయల్ 100కు కానీ, స్థానిక పోలీసులకు సమాచారం అం దించాలని పోలీసులు తెలిపారు.తనిఖీల్లో గోదావరిఖని వన్‌టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని(జనంసాక్షి) : జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎంఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మంత్రి శ్రీధర్ బాబు బుధవారం సందర్శించారు. హాస్పిటల్ ప్రధాన వైద్యుడు ఎండీ డాక్టర్ మోయిన్ పాషా కు శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఫార్మసీ, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఐ సి యు, జనరల్ వార్డులను సందర్శించి పరిశీలించారు. గ్రామాల నుండి వచ్చేటు వంటి పేషంట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మె రుగైన వైద్య సేవలను అందించాలని సూచిం చారు. పెద్దపల్లి జిల్లాలోనే తొలిసారిగా అత్యాధునిక టెక్నాలజీతో మూడు ఫ్లోర్ల బిల్డింగ్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పేద, మధ్య తరగతి ప్రజలకు సంబంధించి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడానికి, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అందరికీ అందుబాటులో ఎంఎంఎస్ వైద్య సేవలు ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని,ఆ లక్ష్యం వైపు పరుగులు పెట్టి,జిల్లా కేంద్రంలో ఎంఎంఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించి తన లక్ష్యాన్ని చేదించినందుకు డాక్టర్ మోయిన్ పాషా ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు ఎండి. మం జూరు వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి మంథని: మంథని నియోజకవర్గం లోని మల్హార్ రావు మండలము వల్లెంకుంట గ్రామ ములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల ప్రారంభోత్సములో మంత్రి శ్రీధర్ బాబు బుధవారం పాల్గొన్నారు. రాష్ట్ర ప్రణాళిక నిధుల నుండి 20 కోట్లతో నిధ ులతో కోయ్యూరు నుండి రుద్రారం వరకు డబల్ ఆర్ అండ్ బి రోడ్డు కొయ్యూరు వద్ద శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని శంకుస్థాపన చేశారు.

కౌశిక్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

కరీంనగర్ బ్యూరో, జూలై 03 (జనంసాక్షి) ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావే శములో మాట్లాడిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ... కౌశిక్ రెడ్డి చట్ట సభల మీద, పార్లమెంటరీ విధానం మీద అవగాహన లేక చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ లో పరుష పద జాలముతో దూ శించడమే గాక, నీ అంతు చూస్తానని, ఎన్నటికున్న చంపుతానని బెదిరించిన దానిపై టౌన్ ఏసీపీ నరేందర్ ను కలిసి ఫిర్యాదు చేస్తూ చట్ట పరమైన చర్యలు తీసుకోవాల న్నారు. బలహీన వర్గాలు, బీసీ లంటే చులకన భావమన్నారు. బీసీ నాయకుల పట్ల పరుష పదజాలాంతో దుషించడం యావత్తు బీసీ స మాజాన్ని కించపరడమన్నారు. నియోజకవర్గ ప్రజలను గెలిపించకుంటే కుటుంబ సభ్యు లం సామూహికంగా మందు తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి గెలిచావని ఏద్దేవా చేశారు. ఉద్యోగాల పేరిట లక్షల రూపాయలు వసూల్ చేసి ఎంతో మందిని మోసం చేశావన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ బి ఆర్ ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకు న్నోనివి కాదా, ఉద్యమ కారులను రాళ్ళతో కొట్టిన ఉద్యమ ద్రోహివి అన్నారు. 48 గంటల్లో బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే తగిన కార్యాచరణతో గ్రామల్లో తిరుగ నివ్వమని హెచ్చరించారు. డిసిసి యూత్ ప్రెసిడెంట్ రాహుల్, శుకురోద్దీన్ కోఫ్షన్ మెంబర్, కనుకయ్య గౌడ్ బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, అంజయ్య, ప్రవీణ్, వేల్పుల అనూష, ఉదయ్, అజీమ్, గునుకుల రాజేశ్వర్ రెడ్డి, తోట సతీష్, చెల్పూరి విష్ణుమా చారీ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనే ముఖ్యం

కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాంబమూర్తి

కరీంనగర్ బ్యూరో, జులై 03 (జనంసాక్షి) కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీ లో కళాశాల విద్యార్థులకు కొత్తపల్లి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కా ర్యక్రమం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమం లో కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాంబమూర్తి మా ట్లాడుతూ... విద్యార్థులు, యువత సైబర్ నేరా ల పై అవగాహన కలిగి ఉండడం ముఖ్య మని, సైబర్ నేరస్తుల లక్ష్యం విద్యార్థులను, యువతను ఉపయోగించుకొని నేరాలకు పాల్పడడమే అని ఫలితంగా అమాయకులైన విద్యార్థులు బలి అవుతారాని, గుర్తు తెలియని వ్యక్తులు ఎరవేసే తాయిలాలపై ఆశ పడవద్దని సూచించారు. సెల్ ఫోన్లు, కంప్యూటర్ల ద్వారా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండడం

ముఖ్యమే అయినప్పటికీ వాటి వినియోగంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చదువుకునే వయసులో సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్లు వాడకుండా ఉండడమే ఉత్త మమని, సైబర్ నేరాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులను కూడా చైతన్యవంతం చేయాలని తెలియజేశారు. కళాశాల కర స్పాండెంట్ మునిందర్, ప్రిన్సిపాల్ ప్రసాద్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సాన్వి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికో ఇన్నోవేటర్ తయారు కావాలి

ఆవిష్కరణలకు కరీంనగర్ వేదిక కావాలి
అందరూ సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జులై 03 (జనంసాక్షి): ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలకు కరీం నగర్ జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఇంటింటా ఇన్నో వేటర్ కార్యక్రమం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చదువు వయస్సుతో పనిలేదని, ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టా లని సూచించారు. విద్యాశాఖ అధికా రులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృ తంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొ న్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణల తోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శి స్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫో టోలు, 100 పదాలతో రాసి ఆసక్తి గల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. వృత్తి, ఊరు పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 5వ తేదీలోగా పంపించాలని పేర్కొ న్నారు. డీఈఓ జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, డీపీఓ రవీందర్, డీఆర్డిఓ శ్రీధర్, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీని వాస్ రావు, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, ఈడీఏం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ చెట్లు నాటాలి

బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి

గోదావరిఖని, జనంసాక్షి : బీజేపీ పిలుపు మేరకుబిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి విఠల్‌నగర్ 7బి కాలనీ, తిలక నగర్ మండల అధ్యక్షులు గోపగాని నవీన గౌడ్ సహకారంతో 184బూత్ అధ్యక్షులు పల్లపు సంపూర్ణ ఇంటింటికి చెట్లు పంపిణి చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం యైటింక్లయిన్‌కాలనీ మండల అధ్యక్షులు కొమ్ముగట్టన్న ఆద్వర్యంలో నిర్వహించిన చెట్లు నాటే కార్యక్రమంలో కందుల సంధ్యాం రాణి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొప్పగాని నవీన్‌గౌడ్, గుండ బోయిన భూమయ్య, కొమ్ము గట్టయ్య, ముకిరి రాజు, ఐతే పవన్, ప్రవీణ్, కండె సాగర్, రాజు, ప్రకాష్, రజనీకర్, రజిత, మంగ, పద్మ, మంద లక్ష్మీ, స్వప్న, లత, రమ, రేణికుంట రాములు, వెంకటేష్, కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాబా అనుచరుల వల్లే హథ్రస్ ఘటన

వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా' అని పేర్కొంటూ నారాయణ్ సాకార్ హరి (భోలే బాబా) పేర్కొన్నారు. తాను వేదిక నుంచి వెళ్లిపోయిన చాలా సమ యం తర్వాత ఈ ఘటన జరిగిందని భోలే బాబా చెబుతున్నప్పటికీ.. భక్తులను అతడి సెక్యూరిటీ సిబ్బంది తోసివేయడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ప్రమాదం జరిగిన సమయంలో బాబా వేదిక వద్దే ఉన్నట్లు పేర్కొంది."దాదాపు రెండున్నర లక్షల మంది ఈ 'సత్సంగ్'కు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30కి బాబా వేదిక వద్దకు చేరుకున్నాడు. దాదాపు గంటపాటు ఆ కార్యక్రమం కొనసా గింది. 1.40గంటల ప్రాంతంలో భోలే బాబా బయటకు వచ్చాడు. వేదిక నుంచి వెళ్లే క్రమంలో దర్శనం కోసం భక్తులు ఆయన వెంట పరుగెత్తారు. ఆయన పాదాల వద్ద మ ట్టిని తీసుకునేందుకు ప్రయత్నిం చారు" అని జిల్లా అధికారులు దర్యాప్తులో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై కేసు

ఆసిఫాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. కుమ్రంభీం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు,ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య ప్రోటో కాల్ వివాదం వ్యక్తిగత ఘర్షణలకు దారి తీసింది. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు ధర్నాకు దిగారు. రాస్తారోకోలు చేపట్టారు. అయితే కోవలక్ష్మి అసభ్య పదజాలంతో దూషించారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విశ్వనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు ఎస్సై ప్రవీణ్ కుమార్.మరో వైపు జులై2న జడ్పీ సమావేశంలో కలెక్టర్ సహా అధికారుల విధులకు ఆటంకం కల్గించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదయిన సంగతి తెలిసిందే. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాక ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసులు నమో దయ్యాయి. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పైన పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

సిరిసిల్ల వస్త్రపరిశ్రమలో విషాదం

ఆర్థిక ఇబ్బందులతో సైజింగ్ కార్మికుడు ఆత్మహత్య

మృతుడు పల్లె యాదగిరి

రాజన్న సిరిసిల్ల బ్యూరో జులై 3 (జనంసాక్షి) సిరిసిల్ల(జనంసాక్షి):సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో వరు సగా జరుగుతున్న కార్మికుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. గణేష్ నగర్ కు చెందిన నేతా కార్మి కుడు వేములవాడలో ఆత్మహత్య పాల్పడిన సంఘటన మరువకముందే సిరిసిల్ల పట్టణంలో బి .వై నగర్ కు చెందిన సైజింగ్ కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల వస్త్ర పరిశ్ర మలో అనుబంధ పరిశ్రమ ఆయన సైజింగ్ రంగంలో బి వై నగర్ కు చెందిన పల్లె యాదగిరి (48) పని చే స్తున్నారు. గత కొంతకాలంగా పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల మూలంగా ఉపాధి కోల్పోయిన యాదగిరి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో మునిగిపోయాడు. కూ తురి వివాహం కోసం చేసిన అప్పులతో పాటు ప్రైవేట్ ఫైనాన్స్‌లో రూ.5 లక్షల వరకు చేసిన అప్పు భారంగా మారినట్లు స్థానికులు తెలిపారు. గీతా వృత్తి నుంచి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను నమ్ముకుని 30 ఏళ్లుగా ఉన్నాడు. ఇటీవల పరిస్థితిలతో ఉపాధి లేకపోవడం తో మనస్థాపంతో బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య మంజుల ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు లహరికి వివాహం కాగా మరో కూతురు నిహారిక డిగ్రీ చదువు తోంది. సిరిసిల్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన అల్ఫోర్స్ 'రెయిన్బో'

వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ట్‌లో రేయిన్‌బో ఉత్సవాలు అలరించాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు చాలా ఆలోచింపచేశాయి చక్కటి ప్రదర్శనను కనబ ర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రాథమిక దశ విద్య చాలా ముఖ్యమైనదని నిర్మాణాత్మకమైనదని విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు విద్యార్థు లకు సృజనాత్మకంగా విద్యనందించడానికై పాఠశాలలో వివిధ పద్ధతులను అమలుపరుస్తున్నట్లు, విజయం సాధిస్తున్న ట్లు, విద్యార్థుల్లో నూతనోత్తేజం కలుగుతుందని తెలిపారు. - కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి)

విద్యార్థులూ.. పెడదోవపట్టొద్దు

- సైబర్ నేరాలు,గంజాయి,డ్రగ్స్‌పై అవగాహన ముఖ్యం
- వ్యసనాలకు బానిసలుగా మారొద్దు: ఏసీపీ వెంకటరమణ

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం సీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధి గోదావరిఖని పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్,గంజాయి,డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జరిగింది.కార్యక్రమానికి సైబర్ క్రైమ్స్ ఏసీపీ వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోజురోజుకు కొత్తపుంతలు తొక్కు తున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడు తున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలు.. పెట్టు బడుల మోసాలు, ఓటీపీ, వీడియోకాల్స్, లోన్ యాప్‌లు, ఫెడెక్స్ కొరియర్ పేరుతో జరుగుతున్న మోసాలు తదిత రాల గురించి విద్యార్థులకు వివరిం చారు.ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరుగుతుం డటంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామాలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో చిన్న చిన్న విషయాలకే తీవ్ర ఒత్తిడిలో క్షణిక ఆవేశంలో మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోలేక చనిపోవాలని నిర్ణయం తీసుకుంటున్నారన్నారు.కానీ తర్వాత తన కుటుంబ సభ్యులు ఎంత బాధపడేది అర్థం చేసుకోలేరని అన్నారు. ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడరాదన్నారు.నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారని,మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు.ఎవరైన గంజాయి లేదా మత్తుపదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్టుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, సిబ్బంది వెంకటేష్, కుమార్, శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అండగా నిలిచిన వారికి రుణపడి ఉంటా

- ఎమ్మెల్యే విజయరమణారావుకు రుణపడి ఉంటా
- వీడ్కోలు సమావేశంలో ఎంపిటిసి మండల రమేష్

సుల్తానాబాద్(జనంసాక్షి) : తనగెలుపునకు సహకరించిన నారాయణపూర్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని, పదవికి వీడ్కోలు పలికిన సమాజ సేవలో మాత్రం ముందుంటానని నారాయణపూర్ ఎంపిటిసి మండల రమేష్ స్పష్టం చేశారు. ఎంపీటీసీ సభ్యునిగా తన పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నారాయణపూర్ గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎంపిటిసి సభ్యులు మండల రమేష్ ను ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల రమేష్ మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామ అన్ని వర్గాల ప్రజల సహకారాన్ని మర్చిపోనని వారికి రుణపడి ఉంటాను అన్నారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు ముఖ్యంగా ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల రమేష్ పేర్కొన్నారు. పదవికి వీడ్కోలు పలికిన ఇంకా రానున్న రోజులలో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమ ణారావు సహకారంతో నారాయణపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు డ్రైనేజీలు ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందేలా ముందుం టానని మండల రమేష్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయ నివేదికలు

కనుకుల గర్రెపల్లి సుద్దాల గ్రామాలలో సమావేశాలు

సుల్తానాబాద్(జనంసాక్షి) : రైతుల అభిప్రాయాలన్నింటిని నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపిస్తామని ఏడిఏ శ్రీనాథ్ అన్నారు. బుధవారం మండలంలోని కనుకుల సుద్దాల గర్రెపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు రైతు వేదికలలో నిర్వహించారు. కనుకులలో పలువురు రైతులు 10 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అంతేకాకుండా కౌలురై తులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని అధికారులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సహకార సంఘ సీనియర్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తో పాటు సింగిల్ విండో చైర్మన్ కోట స్వప్న రాజమల్లారెడ్డి మైలారం నారాయణ శంకర్ సంఘ సీఈవో బొంగోని శంకర్ తో పాటు రైతులు పాల్గొనగా, సుద్దాల గ్రామంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. రైతు భరోసా ఐటి రిటర్న్‌తో సంబంధం లేకుండా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా పథకం అందజేయాలని సుద్దాల గ్రామానికి చెందిన అర్జున్‌రావు ఢిల్లీశ్వర్ రెడ్డి సంపత్ తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి ఏ డి ఏ శ్రీనాథ్ స్రవంతి వెంగల్ రావు దిల్లేశ్వరరావు శ్రీనివాస్ నిర్మల సంఘం సీఈవో సతీష్‌తో పాటు పాల్గొన్నారు. గర్రెపల్లి రైతు వేదికలో జిల్లా సహకార అధికారి రామా ను

ఛాంపియన్స్ ట్రోఫీ డ్రాఫ్ట్ సిద్ధం చేసిన పీసీబీ

2025లో పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగబోతోంది. అయితే, ఈ మెగా టోర్నీకి సంబంధించి డ్రాఫ్ట్‌ని బుధవారం ఐసీసీకి పాక్ క్రికెట్ బోర్డ్(పీసీబీ) సమర్పించింది. మార్చి 1న లాహోర్‌లో ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. దీనిపై బీసీసీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు మొత్తం 15 మ్యాచ్‌లకు పాకిస్తాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పింది ఆతిథ్యం ఇవ్వనుంది.ఇటీవల బార్బడోస్‌లో జరిగిన ఐసీసీ టీ20 ఫైనల్ మ్యాచ్ చూసేందుకు పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని ఆహ్వానించిన సమయం ఈ మేరకు ఛాంపియన్స్ ట్రోఫీ తాత్కాలిక షెడ్యూల్‌ని గురించి చర్చించారని సమాచారం. అయితే, భద్రతా కారణాలు, రాజకీయాల వల్ల భారత్, పాకిస్తాన్ ద్వైపాక్షిక సిరీస్‌లను ఆడటం లేదు. పాకిస్తాన్ ఎన్నోసార్లు రిక్వెస్ట్ చేసినా భారత్ పట్టించుకోలేదు. చివరిసారిగా 2008లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక టోర్నీ జరిగింది. ఆ తర్వాత టీ20 వరల్డ్ కప్, వన్డే వరల్డ్ కప్ లాంటి ఐసీసీ టోర్నీల్లోనే ఇరు జట్లు తలపడుతున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో అక్కడ ఆడేందుకు భారత్ వెళ్తుందా లేదా..? అనేది ప్రశ్నగా ఉంది. పాక్ మాత్రం దీనికి ఏర్పాట్లు చేసుకుంటోంది. భద్రతా, రవాణా కారణాల వల్ల భారత్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు లాహోర్‌లో నిర్వహించబడుతాయని తెలుస్తోంది. ప్రారంభ మ్యాచ్ కరాచీలో, రెండు సెమీఫైనల్స్ కరాచీ, రావల్పిండిలో, ఫైనల్ మ్యాచ్ లాహోర్‌లో జరుగుతుంది.

కోహ్లీతో పాటు నన్ను కూడా ఇంటికి పంపండి : పాక్ మాజీ ప్లేయర్ ఉమర్ అక్మల్

భారత జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ రెండు ప్రపంచకప్‌లను అందించడమే కాదు.. ట్యాలెంట్ ఉన్న యంగ్ క్రికెటర్లను ప్రోత్సహించి మెరుగైన రిజల్ట్స్ రాబట్టాడు అని పాక్ మాజీ ప్లేయర్ ఉమర్ అక్మల్ తెలిపారు. సహచరలుకు సపోర్టుగా నిలిచి వారు మెరుగ్గా రాణించేందుకు కృషి చేస్తాడు అని పాకిస్తాన్ మాజీ క్రికెటర్ పేర్కొన్నారు. 2013లో తన సమక్షంలో జరిగిన ఆసక్తికర సంఘటనను అక్మల్ తాజాగా వెల్లడించారు. టీమిండియా బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఎంఎస్ ధోనీ ఎంత మద్దతుగా నిలిచాడో తాజాగా అక్మల్ వివరించాడు. అయితే, పాక్ టీమ్ సభ్యులమైన మేము 2012- 13 సీజన్‌లో భారత పర్యటనకు వెళ్లాము.. ఒక రోజు మహేంద్ర సింగ్ ధోనీ, సురేష్ రైనా, యువరాజ్ సింగ్, షోయబ్ మాలిక్, నేను కలిసి డిన్నర్‌కు పోయాం.. ఆ టైంలో ధోనీ దగ్గరకు టీమిండియా మేనేజర్ వచ్చి.. రన్స్ చేయలేక ఇబ్బందులు పడుతున్న విరాట్ కోహ్లీని తప్పించాలని ధోనీకి తెలిపాడు.. అప్పుడు ధోనీ స్పందిస్తూ.. ఫైన్.. నేను కూడా ఇంటికి వెళ్లి ఇప్పటి వరకు ఆరు నెలలు గడిచిపోయింది.. రైనా కెప్టెన్సీ చేస్తాడు.. కోహ్లీతో పాటు నాకు కూడా టికెట్ కొనండని చెప్పాడు.. వెంటనే మేనేజర్.. దయచేసి కోహ్లీని జట్టుతో తీసుకెళ్లండి అని అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఉమర్ అక్మల్ ఓ టీవీ కార్యక్రమంలో వెల్లడించారు.

అభిషేక్‌కు టీమిండియాలో చోటు

జట్టుకు ఎంపికవ్వగానే శుభ్‌మన్ గిల్ ఫోన్ చేశాడు

జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేసిన భారత జట్టులో సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మకు చోటు దక్కింది. ఐపీఎల్ 2024 సంచలన ప్రదర్శన నేపథ్యంలో అతనికి సెలెక్టర్లకు అవకాశం కల్పించారు. అయితే టీమిండియాకు సెలెక్ట్ అయిన వెంటనే శుభ్‌మన్ గిల్ తనకు ఫోన్ చేశాడని తాజాగా అభిషేక్ శర్మ వెల్లడించాడు. తన కంటే ముందే తన తల్లిదండ్రులు మీడియాకు ఇంటర్వ్యూలు చూసి సంతోషంగా ఫీలయ్యానని చెప్పాడు. 'భారత జట్టుకు ఎంపికవ్వగానే శుభ్‌మన్ గిల్ నాకు కాల్ చేశాడు. చాలా సంతోషంగా అనిపించింది. నా ఇంటర్వ్యూ కన్నా ముందే మా తల్లిదండ్రులు ఇంటర్వ్యూ ఇచ్చారు. చాలా గర్వంగా ఉంది. నేను క్రికెట్ ఆడటం మొదలు పెట్టిన రోజే టీమిండియాకు ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. కష్టపడితే అవకాశం దక్కుతుందని భావించాను. అయితే స్వదేశంలోనే అంతర్జాతీయ అరంగేట్ర చేస్తాను అనుకున్నాను. కానీ జింబాబ్వే పర్యటనలో అవకాశం వచ్చింది. ఇదో రీయూనియన్‌లా అనిపిస్తోంది.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మతో పాటు ఐపీఎల్‌లో సత్తా చాటిన ఆటగాళ్లకు జింబాబ్వే పర్యటనకు ఎంపికయ్యారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో అభిషేక్ శర్మ 16 మ్యాచ్‌ల్లో 32.27 సగటుతో 484 పరుగులు చేశాడు. ఇందులో 3 హాఫ్ సెంచరీలు ఉండగా.. స్ట్రైక్‌రేట్ 204.22 ఉండటం విశేషం. జూలై 6 నుంచి 14 వరకు జింబాబ్వేలో భారత జట్టు పర్యటించనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 జూలై6న, రెండో టీ20 జూలై 7న, మూడో టీ20 జూలై 10న, నాలుగో టీ20 జూలై 13న, ఐదో టీ20 జూలై 14న జరగనుంది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఇప్పటికే భారత జట్టు జింబాబ్వేకు చేరుకుంది. వీవీఎస్ లక్ష్మణ్‌తో పాటు అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, రుతురాజ్ గైక్వాడ్, ఆవేష్ ఖాన్, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, తుషార్ దేశ్‌పాండే జింబాబ్వేకు చేరుకోగా.. అమెరికాలో ఉన్న శుభ్‌మన్ గిల్ అక్కడి నుంచే జట్టుతో కలవనున్నాడు.

జింబాబ్వేతో తొలి రెండు టీ 20లకు భారత జట్టు:
శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండే, సాయి సుదర్శన్, జితేశ్ శర్మ(కీపర్), హర్షిత్ రాణా.

జింబాబ్వే పర్యటనకు ఎంపికైన భారత జట్టు:
శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజూ శాంసన్(కీపర్), ధ్రువ్ జురెల్, శివమ్ దూబే, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండే.

నేడు ప్రధాని మోడీని కలవనున్న భారత ఆటగాళ్లు

టీ20 వరల్డ్ కప్ 2024లో భారత్ టైటిల్ సాధించిన విజయం తెలిసిందే.. దీంతో దాదాపు 17 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని టీమిండి యా సొంతం చేసుకుంది. జూన్ 29న బార్బడోస్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఉత్కంఠ భరిత విజయం సాధించింది. ఇదిలా ఉంటే.. తుఫాన్ కారణంగా అక్కడే చిక్కుకుపోయిన టీమిండియా, బార్బడోస్ నుం చి స్వదేశానికి బయల్దేరింది. సుమారు 16 గంటల ప్రయాణం తర్వాత గురువారం ఉదయం 6.00 గంటలకు భారత ఆటగాళ్లు ఢిల్లీ ఎయిర్ పోర్టులో ల్యాండ్ కానున్నారు. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ ట్రోఫీని సాధించిన భారత ప్లేయర్లకు ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున అభిమానులు ఢిల్లీ ఎయిర్పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎయిర్ పోర్టు అధికారులు అలర్ట్ అయ్యారు. దీంతో.. భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు.. టీమిండియా స్వదేశానికి తిరిగొస్తు న్న నేపథ్యంలో 'ఇట్స్ కమింగ్ హెూమ్' అంటూ వరల్డ్ కప్ ట్రోఫీ ఉన్న వీడియోను బీసీసీఐ తాజాగా ఎక్స్‌లో షేర్ చేసింది. వరల్డ్ కప్ విన్నర్స్‌కు గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తుంది. కాగా.. రేపు ఢిల్లీకి చేరుకున్నాక భారత ఆటగాళ్లు ప్రధాని నరేంద్ర మోడీని ప్రత్యేకంగా కలవనున్నా రు. ఇప్పటికే.. భారత్ వరల్డ్ కప్ సాధించిన తర్వాత ప్రధాని మోడీ ఫోన్లో భారత ఆటగాళ్లతో మాట్లాడి అభినందించారు. కాగా.. నేడు ప్రధానిని నేరుగా కలవనున్నారు. అనంతరం.. ఢిల్లీ నుంచి ముంబైకు వెళ్లనున్నారు.

పాక్ క్రికెట్‌లో రాజకీయాలు

టీ 20 వరల్డ్ కప్‌లో ఘోర ప్రదర్శనపై పాకిస్తాన్ క్రికెట్ టీం సొంతదేశ అభిమానులు, మాజీ క్రికెటర్ల నుంచి భారీగా విమర్శలు ఎదుర్కొంటున్నారు. మాజీలు ఒకడుగు ముందుకేసి మొత్తం టీంలోని ఆటగాళ్లను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ టోర్నీలో పసికూన అమెరికా చేతిలో ఓడిపోవడమే కాకుండా చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలో ఘోర పరాజయాన్ని ఆ దేశ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికి తోడు టీ20 వరల్డ్ కప్‌ని భారత్ గెలవడం ఆ దేశ ప్రజల ఆగ్రహంపై మరింత కారం చల్లినట్టైంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ జట్టులో గ్రూపులు పెరిగాయని, ఒక జట్టుగా ఆటగాళ్లు ఆడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రూపు దశలోనే నిష్క్రమించడంపై పాక్ జట్టు విమర్శలను ఎదుర్కొంటోంది. అయితే, జట్టు పరాజయం, జట్టులో రాజకీయాలపై వస్తున్న విమర్శలపై ఆ దేశ కీపర్ కమ్ ఓపెనర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ స్పందించాడు. "జట్టులో కొన్ని రాజకీయాలు ఉన్నాయని, కొన్ని విభేదాలు ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఏవైనా విభేదాలు ఉంటే, మేము ముందు ఆటలు కూడా కోల్పోయాము. ఈ ఆరోపణలు అన్ని వట్టివే. ఇదే జట్టు ఫైనల్స్, సెమీ ఫైనల్స్ ఆడింది, కానీ మేం ట్రోఫీని గెలవలేదన్నది నిజం" అని పెషావర్‌లో విలేకరుల సమావేశంలో రిజ్వాన్ అన్నారు.తమ ఆటతీరు కారణంగా విమర్శలు ఎదుర్కొంటున్నామని ఆయన సమర్థించుకున్నారు. తాము అంచనాలను అందుకోలేదని, కాబట్టి విమర్శలకు అర్హులమని చెప్పారు. విమర్శలను ఎదుర్కోలేని ఆటగాళ్లు విజయం సాధించలేరని చెప్పారు. టీ20 ప్రపంచకప్ ప్రదర్శనతో తాము నిరాశ చెందామని చెప్పారు. తమ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. అయితే నివేదికల ప్రకారం, కెప్టెన్‌గా తిరిగి వచ్చిన బాబర్ అజామ్ జట్టును ఏకతాటిపైకి తీసుకురాలేదని తెలుస్తోంది. కెప్టెన్సీ కోల్పోవడంతో షాహీన్ షా అఫ్రిదీ అసంతృప్తితో ఉన్నాడని, అవసరమైనప్పుడు బాబర్ అతడికి సపోర్ట్ ఇవ్వలేదని, మరోవైపు మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్సీకి పరిగణించకపోవడంతో అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

భారత్ వర్సెస్ జింబాబ్వే టీ20 సిరీస్ షెడ్యూల్

టీ20 ప్రపంచకప్ 2024 కైవసం చేసుకున్న టీమిండియా.. ఐదు టీ20ల సిరీస్ కోసం జింబాబ్వే పర్యటనకు వెళ్లింది. ఈ పర్యటన నుంచి ప్రపంచకప్ ఆడిన సీనియర్ ఆటగాళ్లందరికి బీసీసీఐ విశ్రాంతి కల్పించింది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఐపీఎల్‌లో సత్తా చాటిన కుర్రాళ్లకు అవకాశం కల్పించింది. ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఇప్పటికే భారత జట్టు జింబాబ్వేకు చేరుకుంది. వీవీఎస్ లక్ష్మణ్‌తో పాటు అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, రుతురాజ్ గైక్వాడ్, ఆవేష్ ఖాన్, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, తుషార్ దేశ్‌పాండే జింబాబ్వేకు చేరుకోగా.. అమెరికాలో ఉన్న శుభ్‌మన్ గిల్ అక్కడి నుంచే జట్టుతో కలవనున్నాడు.

ప్రజల సేవకుడిగా పని చేస్తా

- గత ప్రభుత్వంలో కష్టాలు అనుభవించిన ప్రజలు
- ఎంపీటీసీలా ఉత్సవ విగ్రహాలా
- ఎంపీటీసీల వీడ్కోల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ జులై 3(జనం సాక్షి) :
తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం దేశం సుభిక్షమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఎంపీటీసీల వీడ్కోల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు ఉన్న నిధులు లేక ఎంపీటీసీలను ఉత్సవ విగ్రహాలు లాగా గత పాలకులు చూడడం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్ నియంత పాలనలో అప్పుల ఊబిలో నెట్టేసి, అభివృద్ధి ,సంక్షేమాన్ని గాలికి వదిలేసారు అని మండిపడ్డారు. షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పదవి విరమణ అనేది రాజకీయాలకు ఉండదన్నారు. విరమణ అనేది కేవలం తాత్కాలికమైనదన్నారు. నూతనత్తేజం నింపుకొని ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అందే విధంగా చూడాలన్నారు. ప్రజాసేవ చేసే వారికి ప్రజలే పట్టం కడతారన్న విషయం మర్చిపోవదన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఎంపీపీ ఎం ప్రియాంక శివ శంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల, ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, రమావత్ రాజు నాయక్, కాట్న లత, కాట్న మాధవి, ఎంకిరాల కలమ్మ, ఎంపీడీవో సునీత, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు జిల్లెల్ల రాం రెడ్డి, దేపల్లె శంకర గౌడ్, పాండురంగారెడ్డి, జేటావత్ రాజు నాయక్, పసుల బుచ్చయ్య, తులసి రాం చౌహాన్ ,గుండాల వేణు, మంకాల శ్రీశైలం, చిందం నరసింహులు, పాతులవత్ శ్రీను నాయక్, గబ్రు చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక సమావేశం.

శంషాబాద్, జూలై 4 (జనంసాక్షి) శంషాబాద్ మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్న గోల్కొండ లో కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సమావేశంలో సొసైటీ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులందరూ హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం రైతుబంధువుపై సొసైటీ రైతుల నుంచి సూచనలు సలహాలు సొసైటీ సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో డిసిఒ దాత్రి దేవి, వ్యవసాయ అధికారి కవిత, ఏఈ రాఘవేంద్ర్, సీఈఓ యాదయ్య, సొసైటీ సిబ్బంది సురేష్, జగపతి, సభ్యులు మంచర్ల మోహన్ రావు, దేవేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విజయలక్ష్మి, రూప, జటావత్ బాల్య నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి

శేరిలింగంపల్లి జెడ్‌సి ఉపేందర్ రెడ్డి ఆదేశం

శేరిలింగంపల్లి, జూలై 03 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం పరిధిలోని అన్ని ప్రాంతాలలో కాంట్రాక్ట్ పనులు, భవన నిర్మాణాలను చేపడుతున్న గుత్తేదారులు పనులు ముగిసిన అనంతరం రోడ్లపైనే వ్యర్థాలను వదిలేసి వెళుతుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇది ఎక్కడి సంస్కృతి అని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి బిహెచ్ఈఎల్, ఆర్సిపురం సర్కిళ్ల పరిధిలో అధికారులతో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులని శుభ్రం చేయడంద్వారా పోగయ్యే చెత్తతోపాటు కాలనీలలో పేరుకుపోయే నిర్మాణ వ్యర్థాలను గుత్తేదార్లు ఎప్పటికప్పుడు తొలగించాలని, శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర సంబంధిత అధికారులు వీటిపై నిఘా పెట్టి పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో రహదారులు, డ్రైనేజ్ మార్కెట్ డ్రైన్లు, స్మశాన వాటిక రైతుబజార్..మ్యాక్స్ సొసైటి ఇతర విషయాలను పరిశీలించడం జరిగింది. అధికారులు క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణతో పనిచేసి రహదారులను శుభ్రం చేసెలా పరిశుభ్రత నెలకొనేలా చూడాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ముంపు సమస్యలు లేకుండా నాళాలు, మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు .చెరువులు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలను నాణ్యతతో సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు... ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ సురేష్, ఇతర విభాగం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జూలై 3 (జనంసాక్షి) :
శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామపంచాయతీలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, 30 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు జిల్లా పరిషత్ నిధులతో బీసీ కమ్యూనిటీ హాల్, 78 లక్షల నిధులతో నిర్మించిన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నర్కుడ లో అదనపు తరగతి గదులను మండల ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నిరటి తన్విరాజు, వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, సహకార సంఘం చైర్మెన్ బుర్కుంట సతీష్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం తెలంగా ణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ జడ్పిటిసి నిరటి తన్వి రాజు నర్కుడ గ్రామంలో చాలా అభివృద్ధి పనులు చేశారు, వారిని ప్రత్యేకంగా అభినందిచారు, సర్దార్ సర్వాయి పాపన్న గురించి మాట్లాడుతూ ఆయన తెలంగాణలో మొగలుల పాలనను అంతం ముందు ంచి బహుజన పాలనకు శ్రీకారం చుట్టారు. మహారాష్ట్ర లో శివాజీ ఎలా అయితే పోరాటం చేసి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారో, తెలంగాణలో సర్వాయి పాపన్న కూడా బహుజనల అధికారానికి పాటుపడ్డాడురు. ఆయన స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోంట గౌతమి అశోక్, మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో మున్ని, ఎంపీఓ ఉషా కిరణ్, డి ఈ కుమార్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కుమార్ గౌడ్,నిరటి రాజు, రవి నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఇస్తారి, రాజ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు, నిరటి మహేష్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులకే రైతు భరోసాను అందించాలి

- చిన్న సన్న కారు రైతులకే రైతు భరోసా ఇవ్వాలి
- 10 ఎకరాల వరకే పెట్టుబడి సాయాన్ని అందించాలి
- తలకొండపల్లి మండల రైతుల అభిప్రాయ సేకరణ
- కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి
- పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి

కడ్తాల్/తలకొండపల్లి జూలై 03 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అర్హులైన రైతులకే అందించడానికి రైతుల నుండి అభిప్రాయ సేకరణను తీసుకుంటున్నామని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గట్ల కేశవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో, రైతుల నుండి ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటన రసింహ్మ,రంగారెడ్డి జిల్లా అధికారులు కేఎల్ఎన్ చారి, శారదమ్మ, లు హాజరైనారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలిపారు.గత ప్రభుత్వం పెద్ద రైతులకు రైతుబంధును అప్పనంగా కట్టబెట్టిందని దుయ్యబడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రజా పాలనలో నిజమైన చిన్న సన్నకారు రైతులకు 10 ఎకరాల వరకు రైతు భరోసాను సరైన సమయంలో రైతులకు అందజేయాలని తెలిపారు.వ్యవసాయానికి సేద్యంగాని భూమికి,వెంచర్లకు గుట్టలకు, పెద్ద రైతులకు,సాగు చెయ్యని భూమికి,మైనింగ్ నిర్వహిస్తున్న భూమికి రైతు భరోసాను ఇవ్వరాదని అధికారులకు సూచించారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ యాంత్రిక పనిముట్లను సబ్సిడీ ద్వారా అందజేయాలని తెలిపారు.గత ప్రభుత్వం రైతులకు రైతు బీమా ను అందించిందని ఈ పథకాన్ని కొనసాగించాలని కోరారు.అనంతరం పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ సేద్యం చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసాను, రైతుకు రైతు బీమాను అందజేయాలని అధికారులకు తెలిపారు.రైతులు మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో వ్యవసాయం చేసే ప్రతి రైతును ఆదుకుంటామని,రైతులు పంట పెట్టుబడి కొరకు బ్యాంకులలో తీసుకున్న రుణాలను జూలై చివరి వారం నుండి ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు.రైతులకు రైతు బీమా తప్పకుండా అమలు పరుస్తామని తెలిపారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి,శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,అంజయ్య గుప్తా, డేవిడ్, అజీమ్, సహకార సంఘం ఈవో ప్రతాపరెడ్డి,వ్యవసాయ అధికారి రాజు,పిఎసిఎస్ డైరెక్టర్లు శ్రీనివాస్ రవీందర్ రెడ్డి యాదయ్య గౌడ్ దేవ్లా నాయక్, తిరుపతి రెడ్డి, రాములు, మైసయ్య, శంకర్, రమేష్, బాల్ రెడ్డి,విట్టలయ్య గౌడ్,రైతులు నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

రావినూతల శశిధర్ రావు
మహేశ్వరం, జూలై 3 (జనం సాక్షి) :
బడంగ్ పెట్ కార్పొరేషన్ 28 డివిజన్ సప్తగిరి కాలనీలో బడంగ్పేట్ మున్సిపల్ అధికారులు గణేష్ ఉత్సవ మండపము తొలగించిన సందర్భంగా అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ కార్యదర్శి రావినూతల శశిధర్ రావు, సంజయ్ శర్మ, వివేకానంద జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బడంగ్పేట్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి మీర్పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, చిత్రము శ్రీను. సప్తగిరి కాలనీవాసులు.బిజెపి నాయకులు బజరంగ్ దళ్ నాయకులు అందరి ఆధ్వర్యంలో మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.. శశిధర్ రావు మాట్లాడుతూ సప్తగిరి కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉన్న కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన కాలనీవాసుల అందరి ఆమోదంతో సుమారు పది లక్షల రూపాయలతో నిర్మించారు.గణేశుని

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
04 జూలై 2024

సత్ప్రవర్తన కల్గిన 213 మంది ఖైదీలు విడుదల

- రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / కీసర, జూలై 3 (జనంసాక్షి) : తెలంగాణ వ్యాప్తంగా వివిధ జైళ్ళలో ఉన్న సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలు, దీర్ఘకాల జైలు శిక్ష అనుభవిస్తున్న 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం క్షమాభిక్ష పై ముందస్తుగా విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని చర్లపల్లి కేంద్రకారాగారం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా హాజరైనారు. ఈ సందర్భంగా విడుదలవుతున్నటువంటి ఖైదీల అందరికి కేంద్రకారాగారం చర్లపల్లి నందు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అకెళ్ళ రాఘవేంద్ర, ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ జాస్తి రాజేశ్వరి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో, కొంతమంది ఖైదీల బంధువులు, ఖైదీల విడుదల గురించి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, తదనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హై కోర్ట్ జస్టిస్ లతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, జైళ్ళ శాఖ రూపొందించిన ఖైదీల జాబితాలోని ప్రతి ఖైదీ కేసు వివరాలను, కమిటీ నిశితంగా పరిశీలించి కేంద్ర, రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా ఆమోదిం చడం జరిగిందని తెలిపారు. స్క్రూటినీ కమిటీ ఆమోదించిన ఖైదీల జాబితాను అనంతరం ముఖ్యమంత్రి, క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. తదుపరి ప్రతిపాదనను గవర్నర్ కు సమర్పించి ఆమోదం పొందారు. తదనుగుణంగా మొత్తం 213 మంది ఖైదీలను విడుదల చేస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించింది. అందులో 205 మంది జీవిత ఖైదీలు 8 మంది దీర్ఘకాలిక శిక్ష విధించబడినటువంటి ఖైదీలు 35 మంది మహిళా ఖైదీలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనలను ఆమోదించిన గవర్నర్ కి డాక్టర్ సౌమ్యా మిశ్రా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిపాదనలు ఆమోదించి పంపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హోం సెక్రటరీ జితేందర్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు విడుదలవుతున్నటువంటి ఖైదీలు జైల్లో ఉన్న రోజులలో, వివిధ రంగాల్లో వృత్తి విద్యా శిక్షణ, విద్యాభ్యాసం పొందడం జరిగిందని, వారు ఆ శిక్షణ ఉపయోగించుకొని విడుదల అనంతర జీవితంలో సంతోషంగా జీవించాలని, సమాజం పట్ల బాధ్యతతో నేర రహిత జీవితం గడపాలని, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆకాంక్షించారు. జైళ్ళ శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ హైదరాబాద్ రేంజ్ డాక్టర్ శ్రీనివాస్, విడుదలవు తున్నటువంటి ఖైదీలచే, సత్ప్రవర్తనతో చట్టాలకు లోబడి జీవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. విడుదల అవుతున్న ఖైదీలు ప్రభుత్వం జైళ్ల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్ మేళాలో జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనేషన్ ఫ్యూయల్ స్టేషన్లలో పరిశ్రమలలో పనిచేయుటకు 70 మంది విడుదలవుతున్న ఖైదీలకు జాబ్ ఆఫర్ లెటర్, జైళ్ల శాఖ తరఫున డాక్టర్ సౌమ్య మిశ్రా అందజేశారు. మహిళా జైలు నుంచి విడుదలవుతున్నటువంటి ఎనిమిది మంది ఖైదీలకు ఉషా కుట్టు మిషన్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా జైళ్ళ శాక ఇన్స్పెక్టర్ జనరల్ అడ్మిన్ (అడ్మిన్) వై.రాజేష్ , వెల్ఫేర్ ఐజి ఎన్.మురళి బాబు, వరంగల్ రేంజ్ డిఐజి ఎం.సంపత్, ఖైదీలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము హైదరాబాద్ పర్యవేక్షణ అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్, మహిళా జైల్ పర్యవేక్షణ అధికారి శ్రీమ లక్ష్మీ గోపీనాథ్, వరంగల్ ఓపెన్ జైలు పర్యవేక్షణ అధికారి కళాసాగర్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంధానకర్తగా చర్లపల్లి జైలు పర్యవేక్షణ అధికారి సంతోష్ కుమార్ రాయ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో వివిధ జైళ్లకు చెందిన అధికారులు, సిబ్బంది, ఖైదీల బంధువులు పాల్గొన్నారు.

వివిధ కారగారాల నుండి విడుదలైనటువంటి ఖైదీల వివరాలు

1. కేంద్రకారాగారం చర్లపల్లి 61
2. కేంద్రకారకారం హైదరాబాద్ 27
3. కేంద్ర కార్యాలయం వరంగల్ 20
4. ఖైదీల వ్యవసాయ క్షేత్రం చర్లపల్లి 31
5. ప్రత్యేక మహిళా కారాగారము హైదరాబాద్ 35
6. కేంద్రకారాగారం సంగారెడ్డి 1
7. కేంద్ర కారాగారం నిజామాబాద్ 15
8. జిల్లా జైలు మహబూబ్నగర్ 02
9. జిల్లాజీలు ఆదిలాబాద్ 03
10. ఇలా జైలు కరీంనగర్ 7
11. జిల్లా జైలు ఖమ్మం 04
12. స్పెషల్ సబ్ జైల్ ఆసిఫాబాద్ 03
13. డిస్టిక్ జైల్ నల్గొండ 04

మొత్తం 213

భద్రాచలంలో విషాద ఘటన

- తలలో పెన్ను గుచ్చుకుని చిన్నారి మృతి

భద్రాద్రి కొత్తగూడెం, జూలై3 (జనంసాక్షి) : మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. అప్పటి వరకు తమముందు ఎంతో ఆనందంగా ఉన్న వారు హఠాత్తుగా మరణిస్తుంటారు. అలాంటి ఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. ఎంతో శ్రద్ధగా చదువుకుంటున్న ఓ చిన్నారి.. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. భద్రాచలం సుభాష్‌నగరంలో విషాదం చోటు చేసుకుంది. ఐదేళ్ల చిన్నారి ప్రాణం తీసింది పెన్ను. చిన్నారి రియాన్షిక తలలో పెన్ను గుచ్చుకోవడంతో దుర్మరణం చెందింది. మంచంపై కూర్చొని రాసుకుంటున్న సమయంలో పాప ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న ఓ పెన్ను చిన్నారి కణితి వద్ద తలలో దిగింది. దీన్ని గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పాపను భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. అయితే రియాన్షిక పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మంకు తరలించారు. అయితే చికిత్స జరుగుతుండగా చిన్నారి కన్నుమూసింది. పాప రియాన్షిక అకాల మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్ల ముందు ఆడుతూ తిరిగిన తమ చిన్నారి ఇక లేదని తెలిసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

నగరంలో హోటళ్లపై కొనసాగిన దాడులు

- పలు హోటళ్లలో కుళ్లిన మాంసం, ఆహారం గుర్తింపు

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : నగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలి, నానక్‌రామ్ గూడలోని ప్రముఖ రెస్టారెంట్లపై బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. తబలారస రెస్టారెంట్‌లో కల్తీ ఆహార పదార్థాలతో వంటకాలు చేయాడాన్ని గుర్తించారు. ఫ్రిజ్‌లో కుళ్ళిన రొయ్యలు, గడువు ముగిసిన పన్నీర్, పుట్టగొడుగులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నాన్ వెజ్ వంటకాల్లో మోతాదుకు మించి కలర్స్ వేస్తున్నట్లు ధ్రువీకరించారు. కూన మటాటా చైనీస్ రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలతో వంటలు తయారు చేస్తున్నట్లు సోదాల్లో బయటపడింది. అలాగే కిచెన్‌లో అపరిశుభ్రతమైన వాతావరణాన్ని గుర్తించారు. అయితే ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికెట్లు లేకుండానే రెస్టారెంట్ల నిర్వహణ జరుగుతోంది అధికారులు తెలిపారు. ఆహార పదార్థాల శాంపిల్స్‌ను ల్యాబ్ పంపించారు. అలాగే పలు రెస్టారెంట్లకు టాస్క్ ఫోర్స్ అధికారులు నోటీసులు ఇచ్చారు.

అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పైన పోలీసులు పెట్టిన అక్రమ కేసును ఖండించిన కేటీఆర్

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎమ్మెల్యేల పైన కూడా అక్రమంగా కేసులు నమోదు చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ పైన ఆసిఫాబాద్ పోలీస్టేషన్లో అక్రమ కేసు నమోదు చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే కు సరైన గౌరవం, ప్రోటోకాల్ ఇవ్వకుండా అడ్డగోలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరికి నిరసన తెలిపినందుకు పోలీసులు, ఎమ్మెల్యే పైనే ఏకపక్షంగా కేసు నమోదు చేయడం అక్రమం అన్నారు. పోటీ నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదన్నారు.

తోటి ఉద్యోగినిపై మృగాళ్ల దాడి

- రియల్ ఎస్టేట్ సైట్ వద్దకు తీసుకెళ్లి అత్యాచారయత్నం
- తప్పించుకున్న యువతి ఫిర్యాదుతో కేసు నమోదు

హైదరాబాద్, జూలై3 (జనంసాక్షి) : మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా.. పోలీసులు కఠిన చర్యలు చేపట్టినా.. దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. తాజాగా మియాపూర్‌లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఉప్పల్‌లో నివాసం ఉంటూ.. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తోంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారు. సైట్‌కు వెళ్లిన తర్వాత అక్కడ సంగారెడ్డి, జనార్దన్.. యువతిపై అత్యాచారానికి యత్నించారు. వారి బారి నుంచి తప్పించుకున్న యువతి, ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.... అక్కడి నుండి మియాపూర్‌కు కేసు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

దేశంలో బిజెపికి తిరుగులేదు

- మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : ఏ రాష్ట్రంలో అయినా, ఏ పార్టీలో అయినా కుటుంబ పాలన అంతమవుతుందని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు తెలిపారు. వచ్చే 30 నుంచి 40 ఏళ్ల పాటు బీజేపీనే దేశంలో అధికారంలో ఉంటుందని, ప్రతిపక్షాన్ని ఇప్పటికే ప్రజలు మూలన కూర్చోబెట్టారని విమర్శించారు. కుటుంబ పాలన, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ప్రజల్లో చర్చ జరుగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కుటుంబ రాజకీయాలు, జాతి, కులమత ప్రాంత వాదాలను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. పనితీరు ఆధారిత పాలన, అభివృద్ధితో కూడిన పాలనపైనే బీజేపీ రాజకీయం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రధాన మంత్రి మోదీ ఫోబియా పట్టుకుందని విమర్శించారు. పార్టీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని కాంగ్రెస్ సభ్యులు పోరాడాలని అన్నారు. సబ్ కే సాత్ సబ్ కా వికాస్ అన్నదే తమ పార్టీ నినాదం అందుకు అనుగుణంగానే నిర్ణయా లుంటాయన్నారు. కుటుంబ పాలన, అవినీతి సర్కార్ ను ప్రజలు క్షమించరని నేతలు అన్నారు. రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవే రటంలేదన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికీ అధికారం తమదేననే భ్రమలో ఉంటున్న కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు కానరావడం లేదని విమర్శలు చేశారు. ప్రపంచం మొత్తం మోడీని గొప్పనేతగా కీర్తిస్తుంటే.. బిఆర్ఎస్ నేతలు చిల్లర కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అమ్ముకున్న కేసీఆరే ప్రజలకు అసలైన జవాబుదారీ అని మండిపడ్డారు. దీనిపై ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకునే సమయం వచ్చిందని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవని విమర్శించారు.

ఈనెల 24 నుంచి 30 వరకు ఎంజెపీ బీసీ గురుకుల ఉపాధ్యాయుల సర్టిఫికేషన్ వెరిఫికేషన్

- బంజారాహిల్స్ రోడ్డు నెంబర్10లో సంత్ సేవాలాల్ బంజారా భవన్ కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలి
- మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) : గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎంజెపీ బీసీ గురుకులాల్లో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఈనెల 24 నుంచి నిర్వహించే సర్టిఫికేషన్ వెరిఫికేషన్ కు హాజరు కావాలని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. ధృవపత్రాల పరిశీలన ప్రక్రియ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10 లో సంత్ సేవాలాల్ బంజారా భవన్ లోఈనెల 24 నుంచి ఈనెల 30వ తేదీ వరకు ఉదయం పది గంటల నుంచి నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎంజేపీ బీసీ గురుకులాల్లో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈనెల 24న లైబ్రేరియన్(స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ), ఫిజికల్ డైరెక్టర్, (జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ), డిగ్రీ లెక్చరర్స్ అభ్యర్థులు హాజరు కావాలని, 25న జూనియర్ లెక్చరర్ (ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్, హిస్టరీ) , 26న జూనియర్ లెక్చరర్ (హిందీ, తెలుగు, గణితం), పిజిటి (తెలుగు, హిందీ), 27న పిజిటి (ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, సోషల్) ఫిజికల్ డైరెక్టర్ గ్రేడ్-2, 28న టిజిటి (హిందీ, బయోలాజికల్ సైన్స్, సోషల్) 29న టిజిటి (ఇంగ్లీష్ , ఫిజికల్ సైన్స్) 30న టిజిటి (తెలుగు , గణితం) అభ్యర్థులు హాజరు కావాలన్నారు. ఆయా పోస్టులకు సంబంధించిన అభ్యర్థులు షెడ్యూల్ లో ఇచ్చిన తేదీల వారీగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని సైదులు గారు సూచించారు. అభ్యర్థులందరికీ వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్ లు పంపించామని, ఫోన్ ద్వారా వివరాలు తెలియజేశామని ఆయన పేర్కొన్నారు.

భీమదేవరపల్లి ఏపిఎం, సీఏ లపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

భీమదేవరపల్లి, జులై 03 (జనం సాక్షి) : భీమదేవరపల్లి మహిళా సంఘంలో అక్రమాలకు పాల్పడుతున్న ఏపీఎం, సీఏలు చేస్తున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పచ్చునూరి లతా రాజేష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దంపతులు ఇద్దరు మీడియా మాట్లాడుతూ, స్థానికంగా ఉండే మహిళలకు మహిళా సంఘంలో అవకాశం కల్పించకుండా, ఊరితో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి, ఊర్లో ఉన్న వాళ్ళని కాదని, బంధుప్రీతితో మహిళా సంఘ గ్రూపులలో కొనసాగిస్తున్నారని అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని, మహిళా సంఘంలో జరుగుతున్న అవకతవకలని ఏరి వేయాలని అన్నారు. సి ఏ తమను బూతు మాటలు మాట్లాడుతూ, మానసికంగా అవమాన పరుస్తున్నారని ఆరోపించారు.ఏపీఎం, సీఏ, లీడర్ ముగ్గురు కుమ్మక్కై నానా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు మండల కేంద్రంలోని మహిళా సంఘాల అవినీతి అరికట్టి తగిన న్యాయం చేకూర్చాలని కలెక్టర్ కు విన్నవించారు.

చోరీకి పాల్పడిన నలుగురు మహిళలు అరెస్ట్

- వస్తువులు కొన్నట్లుగా నటించి చోరీలు
- దుకాణదారులందరూ సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలి
- పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

పాలకుర్తి, జులై 03 (జనంసాక్షి) : షాపులపై దృష్టి మళ్లిస్తున్న మహిళలు వస్తువులనుకుంటున్నట్లుగా నటించి చోరీలకు పాల్పడిన సంఘటన ఈనెల 1న పాలకుర్తిలో చోటు చేసుకుందని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆభరణాల జ్యువెలరీ షాపులతోపాటు బట్టల షాపుపై దృష్టి పెట్టిన మహిళలు దొంగతనాలు లక్ష్యంగా వస్తువులను కొంటున్నట్లుగా నటిస్తున్నారని తెలిపారు. ఈనెల 1న సోమవారం పాలకుర్తిలో సంత జరగడంతో మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం మంగిమడుగు గ్రామ శివారు ఫకీర్ తండాకు చెందిన భూక్య బుజ్జి, భూక్య కైలా, గుగులోతు మీరా, భూక్య అమ్ము పాలకుర్తిలో సంచరించారని తెలిపారు, పాలకుర్తి లో గల రజనీకర్ జువెలరీ వర్క్ షాపుతో పాటు షాబుజీ జ్యువెలరీ షాపులో దొంగతనాలకు పాల్పడి రెండు జతల వెండి కాళ్ళ పట్ట గొలుసులు, నాలుగు చేతి బ్రాస్లెట్లు దొంగిలించారని తెలిపారు. గుర్తు తెలయని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడినట్లు సిసి కెమెరాల పుట్టేజి ఆధారంగా ఆయా షాపుల యజమానులు పాలకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారని అన్నారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్ జ, జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య పర్యవేక్షణలో పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సీసీ కెమెరా లా పుట్టేజి ఆధారంగా వివరాలు సేకరించి దొంగతనానికి పాల్పడిన నలుగురు మహిళలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. దొంగతనానికి పాల్పడిన నలుగురు మహిళలను అరెస్టు చేసి రిమాండ్ క పంపించామన్నారు. చోరీ జరిగిన మూడు రోజుల్లోనే దొంగతనాలకు పాల్పడిన మహిళలను పట్టుకునేందుకు కృషి చేసిన ఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బందిని సిఐ మహేందర్ రెడ్డి అభినందించారు. దొంగతనాలకు పాల్పడిన నలుగురు మహిళలు దొంగతనాలే లక్ష్యంగా సంచరిస్తున్నారని, గతంలో వీరిపై పలు పోలీస్ స్టేషన్ల కేసులు నమోదయ్ ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొంగతనాలను నివారించేందుకు దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, బండి శ్రావణ్ కుమార్, చెన్నకేశవులతో పాటు పోలీస్ సిబ్బంది రేణుక, భాస్కర్, నరేష్, యాకయ్య, సల్మాన్, శ్రవణ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాం

- ములుగు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి
- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం : భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు

ములుగు బ్యూరో,జూలై03(జనం సాక్షి): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేశామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.బుదవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,లతో పాల్గొన్నారు.జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ,ఉద్యానవన శాఖ, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ,విద్యాశాఖ, విద్యుత్తు శాఖ, జిల్లా పంచాయతీ శాఖ లపై ప్రధానంగా చర్చించారు.సంబంధిత జిల్లా అధికారులు ఆయా శాఖలలో నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు.వ్యవసాయ శాఖపై చర్చ లో జిల్లా కలెక్టర్ రైతు బంధు అమలుపై అభిప్రాయాలు రైతు బంధు లిమిట్ ఎంతవరకు పెట్టాలి, ఇన్ కం ట్యాక్స్ చెల్లించే రైతు ఇవ్వాలా,వద్ద,పంట పండించే కౌలు రైతు కు ఇవ్వాలా తదితర అభిప్రాయాలను తెలియ చేయాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయం తో పని చేస్తూ అభివృద్ధి తో ముందుకు పోవాలని అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినపట్టికి వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతం కారణంగా పనులు ఆలస్యం ఔతున్నాయని వాటి పై కూడా అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా కృషి చేశామని, దీనికి అధికారులు సంపూర్ణంగా సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేలు,ఎంపీల దృష్టికి తీసుకుని వచ్చిన జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు,ఎంపీపీ అధ్యక్షులకు జెడ్పీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గం శాసన సభ సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని వాజేడు,వెంకటాపురం రెండు మండలాలు భద్రాచలం నియోజకవర్గం లో ఉన్నాయని వాటిని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది పేర్కొన్నారు. ములుగు జిల్లా పరంగా ఐనా నియోజక వర్గంలో పరంగా ఐనా రెండు మండలాలు ఈ మధ్య కాలం లోనే అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రైతు బంధు అమలు చేయడం లో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుందని ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను తెలియపరచాలని సూచించారు. రైతులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం రైతుబందు పథకం ద్వారా ఒక నిర్ణీత ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులకు అందించే విందంగా ఆలోచిస్తుందని ఈ నేపద్యం లోనే ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని అన్నారు.రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యం తోనే ముందుకు ప్రభుత్వం పోతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జీవనోపాధి కోసం గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్ట ఉన్నా వ్యవసాయ పొలాలకు బోర్ వెల్స్ వేయడం త్వరలోనే జరుగుతుందని తెలిపారు.జిల్లా లోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్సి ఆరోగ్య కేంద్రం లో ఏరియా ఆసుపత్రి లో ఎలాంటి సమస్యలున్నాయన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370